
# బాలవిజ్ఞాన సర్వస్వం





భారత్ భాషాభూషణ్
నిట్టల గోపాలకృష్ణ (లక్ష్మణరేఖ)



'బాల సంజీవని వంటిఈ పుస్తకాన్ని రచించిన గోపాలకృష్ణ గారిని
అభినందిస్తూ
సోదరుడు నిట్టల భాస్కరరామం - శ్రీమతి కృష్ణకుమారి

# బాలవిజ్ఞాన సర్వస్వం

రచన :
భారత్ భాషాభూషణ్
నిట్టల గోపాలకృష్ణ (లక్ష్మణరేఖ)

**సాధన నరసింహాచార్య**
**అధ్యక్షులు, సాధన సాహితీ స్రవంతి**
203, మారుతీ టవర్స్,
కూకట్‌పల్లి, హైదరాబాద్-72.

## ఆబాల'గోపాల' విజ్ఞాన సర్వస్వం

పాశ్చాత్యానుసరణ వెల్లువలో కొట్టుకొనిపోతున్న నేటి సమాజంలో, ఆ విష సంస్కృతీ వాయువులకు వాడిపోతున్న సుమబాలలైన భావితరాలకి నైతిక విలువల అమృతధారలతో నిజమైన జీవన విలువలను తెల్పే ప్రయత్నం చేశారు 'లక్ష్మణరేఖ' ఎన్. గోపాలకృష్ణగారు ఈ చిన్ని పొత్తంలో.

అమ్మ పొత్తిళ్ళలో నుండి సమాజపు ఒత్తిళ్ళలోనికి అడిగిడి వాణిజ్య విశ్వ కంటకాలమధ్య, పాశ్చాత్య ధోరణులతో కొనసాగుతున్న టి.వి. మాధ్యమ కార్యక్రమాల ఆటుపోట్లకు గురి అవుతున్న నేటి బాలలకు, అర్థమయ్యేరీతిలో అలతి అలతి పదాలతో, అందంగా, ఆత్మీయంగా, ఎన్నో విషయాలను చర్చించారు రచయిత.

ఆచారాలు, దేవాలయాల గురించి విశదీకరించి నైతికంగా, ధార్మికంగా, ఆదర్శవంతమైన జీవన సరళిని బాలలకు అందించే ప్రయత్నంలో శ్రీ గోపాలకృష్ణగారు కృతకృత్యులయ్యారు ఈ పుస్తకంలో. మొదటి శీర్షిక "తల్లి-తండ్రి, గురువు-దైవం"లో పెద్దవాళ్ళను ఎలా గౌరవించాలి? ఎందుకు గౌరవించాలి? కుటుంబ అనుబంధాలతోబాటు గురువుపట్ల శిష్యులకు ఉండవలసిన గౌరవ ప్రపత్తులను చక్కటి సంభాషణ రూపంలో సాగుతూ, సహజంగా దర్శకులు కావడం వల్ల అందమైన నాటికగా మలిచారు రచయిత.

తెలుగువారికి అత్యంత ప్రీతిపాత్రమైన సూక్తులు, జాతీయాలు, నుడికారాలు, లోకోక్తులను, వాటి వివరణను అత్యంత సులభశైలిలో సూక్తులపేరుతో అందించి, హరిశ్చంద్రుణ్ణి, గాంధీ మహాత్ముడిని ఉటంకిస్తూ గాంధీజీ సత్యవ్రతాన్ని 'నిజం నిప్పులాంటిది' అన్న సామెతకు అన్వయించడం రచయిత ప్రతిభకు తార్కాణం. ఈ సందర్భంలోనే వేమన, సుమతి శతకాలను పోతనగారి పద్యాలను చదివితే తప్పక వ్యక్తిత్వ వికాసం కల్గుతుందని మార్గదర్శనం చేయడం ముదావహం.

దినచర్య (డైరీ వ్రాయడం) దాని ప్రాధాన్యత, ప్రార్థన – దాని ఆవశ్యకత స్వాతంత్ర్యం – దాని పరమార్థం, గాంధీజీ జీవన చయనికలను సందర్భానుసారంగా వివరించడం, గాంధీజీ వంద సూత్రాలను అందించి, యువత గాంధీజీపట్ల ఆచరించ వలసిన గౌరవ ప్రపత్తులను విశిష్టరీతిలో వివరించారు. స్వర్గంలో మన జాతిరత్నాలు, ఆంధ్రప్రదేశ్ అవతరణ, పొట్టి శ్రీరాములుగారి త్యాగనిరతిని నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలను చారిత్రక చిత్రంగా మలిచారు.

'సత్యమేవ జయతే' అన్న ఆర్యోక్తిని ఆవు–పులి సంభాషణగా మలచి సత్యనిష్టను వివరిస్తుంది 'గోమాత'. పంచగవ్యముల ప్రాశస్త్యాలను తెలిపి, పర్యావరణ పరిరక్షణ అంశాన్ని సునిశితంగా స్పృశించారు.

గోపాలకృష్ణగార్కి దర్శకత్వ పటిమ ఉండడంవల్ల అంశం బాలల హృదయ సెల్యులాయిడ్‌పై అందమైన చిత్రంగా మలిచారు. కథాకథన పటిమ తెలియడంవల్ల ఇది ఆబాలగోపాలాన్ని అలరిస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

బాలలే కాకుండా, పెద్దలు ఈ పుస్తకాన్ని చదివి, పిల్లలచేత తమ తమ పాఠశాలల ఉత్సవ సమయంలో చిన్ని చిన్న నాటికలుగా ప్రదర్శించగల్గితే రచయిత యొక్క ఆశయం నెరవేరినట్టే.

సినిమా పాటలతో పాఠశాల వార్షికోత్సవాలు జరుగుతున్న నేటి సమాజంలో, ఇలాంటి ఇతివృత్తాలతో నాటికలుగా ప్రదర్శిస్తే, పసి హృదయాలలో, పసిడి మొలకల వంటి సదాచారపు ప్రవృత్తి పెంపొందుతుందని ఆశిస్తూ....

గోపాలకృష్ణగారికి, వారి అభ్యుదయ మార్గదర్శనానికి అక్షరాభివందనములను అర్పిస్తూ....

**– 'సాధన' నరసింహాచార్య**

# కావాలి నేటి బాలలకు

'వేదవిజ్ఞాన సర్వస్వం' ఒక పెద్ద బాలశిక్ష లాంటిది. ముఖ్యంగా పిల్లల కోసం రచించిన వీరి రచనలు పిల్లలపై ప్రభావాన్ని చూపిస్తాయి. వారి వ్యక్తిగత నడివడిని నిర్దేశిస్తాయి. ఇందులో లేని విషయాలు లేవు. సదాచారాలు, సూక్తులు, దేవాలయాలు, తల్లిదండ్రులు వంటి ఎన్నో విషయాలను పొందుపరిచి; బాలలను తీర్చిదిద్దే విద్యను బోధించేవిగా రచన చేసిన గోపాలకృష్ణగారు అభినందనీయులు.

బాలల హక్కులకు, అధిక ప్రాధాన్యతనిచ్చి వాటిని కూలకషంగా చర్చించి, పరిశీలించిన అనేక విషయాలు ఈ రచనలో ప్రస్తావించారు. బాలలహక్కులే కాదు, పెద్దల బాధ్యతలనూ గుర్తుచేశారు.

మీకు తెలుసా ! అంటూ ఎన్నో విషయాలను తెలియ చెప్పారు. గాంధీతో ముఖాముఖి, స్వర్గంలో మనజాతిరత్నాలు, అహింసా పరమోధర్మ వంటి ఎన్నో నీతులను కూడా పిల్లలకు హితబోధ చేసే విధానంలో అందించారు. గోమాత మీద ఆయనకున్న విజ్ఞాన సర్వస్వాన్ని, బాలలకు చేరే విధంగా అందించారు.

సినీ దర్శకులుగా, సినిమా చూపించినట్లు అందరికీ అందుబాటులో వుండేలా రచన సాగించారు, బాలలకు వికాశం, విజ్ఞానం కల్గించడమే వారి ధ్యేయం.

**జయసూర్య**
సీనియర్ జర్నలిస్ట్

# విషయసూచిక


| | | పే.నెం |
|---|---|---|
| 1. | ఆచారం | 6 |
| 2. | దేవాలయం | 20 |
| 3. | పండగలు | 24 |
| 4. | మీకు తెలుసా | 34 |
| 5. | సూక్తులు | 41 |
| 6. | బాలల హక్కులు | 44 |
| 7. | తల్లి, తండ్రి, గురువు దైవం | 68 |
| 8. | గాంధీ సూక్తులు | 79 |
| 9. | గాంధీతో ముఖా ముఖి - 1940 | 85 |
| 10. | స్వర్గంలో మనజాతి రత్నాలు | 92 |
| 11. | ఆంధ్రప్రదేశ్ అవతరణ | 98 |
| 12. | కామధేనువు | 102 |
| 13. | అహింసా - పరమోధర్మః | 108 |

**ఆచారం : –** ఆచారమంటే అదేదో చాదస్తం అని తీసిపారేయకండి. మనం ఎలా నడచుకోవాలో చెప్పేది ఆచారం. పెద్దల నుండి మనకు లభించిన ఆస్తి ఆచారం.

ఈ ఆచార సాంప్రదాయాలు ఇహంలోనూ, పరంలోను మనల్ని కాపాడగలవు. ఆచారం నుండే ధర్మం అలవడుతుంది. వీటిని పాటించడమే క్రమశిక్షణ అంటాం. చిన్నతనంనుండి, విద్యార్థిదశనుండి ఈ క్రమశిక్షణ పాటించడం వల్లనే మానవుని పురోభివృద్ధి ఉంటుంది. ఆచార, సంప్రదాయాల అంతరార్థం తెలుసుకుంటే వాటిని పాటించగలం.

భారతీయ సంప్రదాయంలోని నోములు, పండుగలు, వ్రతాలు అన్నింటికీ వెనుక ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అవి ఆచరిస్తే ఎన్నో ఉపయోగాలు కలుగుతాయి.

మనువు ధర్మశాస్త్రంలో చెప్పినట్లు జీవితంలో మనం కొన్ని మంచి అలవాట్లు చేసుకుంటే అవి మనకు మంచి ఫలితాలనిస్తాయి. అయుష్షు, మంచి సంతానం, ధన ధాన్యాలు ఇస్తాయి. చెడును పోగొడతాయి. 'శరీరమధ్యం ఖలు ధర్మ సాధనం' అంటారు మన ఋషులు. మన భౌతిక శరీరం ఒక పనిముట్టుగా, ఒక సాధనంగా భావించి కొన్ని ధర్మాలను పాటిస్తే కొన్ని మంచి ఫలితాలను సాధించవచ్చు. **'ధర్మ అర్థ కామ మోక్షం మూలముక్త కళేబరం'** అంటే ఈ భౌతిక శరీరం వల్ల మనం జీవితంలో కొన్ని విలువలను సాధించవచ్చు. ధర్మ (మంచితనం) అర్థ (సంపద), కామ (కోరికలు తీర్చుకోవడం), మోక్షం (ఉత్తర గతులు) వంటివి. ఈ శరీరాన్ని ఎలా రక్షించుకోవాలి? సదాచారం వల్ల ఆరోగ్యకరమైన శరీరాన్ని, మంచి ఆలోచనలను పొందవచ్చు. భారతదేశంలో, చిరకాలంగా కొన్ని నియమాలు మనకు మార్గదర్శకంగా ఉన్నాయి. ఆ ఋషులు చెప్పినవి ఏమిటి?

**చతుర్విధ పురుషార్థాలు : –**

1. ధరతి విశ్వం ఇతి ధర్మః – విశ్వాన్ని ధరించేది, సంరక్షించేది ధర్మం.
2. యతోఽభ్యుదయనిః శ్రేయసిద్ధిః ధర్మః ఇహంలో అభ్యుదయం, పరంలో శ్రేయస్సు కలిగించేది ధర్మం.
3. వేద విరుద్ధం కానిది, దేశంలోని ఏ ప్రాంతంలోనైనా అనుసరించబడేది అయిన సదాచారాన్ని ధర్మం అంటారు.
4. ధరించేదాన్నీ, సంరక్షించేదాన్నీ "ధర్మం" అంటారు. రక్షణయుతమైన దాన్నే "ధర్మం" అంటారు.

ధర్మం, అర్థం, కామం, మోక్షం ఈ నాలుగింటిని పురుషార్థాలు అంటారు. ఇవి మనషులు కోరుకునేవే. మనుషులచే కోరబడేవే. ఇవి ప్రవృత్తి ధర్మం అంటారు. మొదటి మూడు మనిషి అభివృద్ధికి సంబంధించినవి. నాల్గోది మోక్షం. అన్నింటికన్న గొప్పది. దీనినే ప్రవృత్తిధర్మం అంటారు.

**ధర్మం : –** మనిషిని సన్మార్గంలో పెట్టడానికి వేదాల్లో అనేక కర్మల్ని చెప్పింది. ఈ కర్మల్ని చెప్పకుంటే మనిషి తనఇష్టంవచ్చిన పనులు చేసేఅవకాశం ఉంది. అందుచేత నియమంగా చేయాల్సిన పనులుకొన్ని, సందర్భంగా చేసే పనులు, కోరిక కోరునప్పుడున్న పనులు కొన్ని, ఎప్పుడూచేయకూడని పనులు కూడా సూచించారు. అంతా ధర్మానికి కట్టుబడే ఉండాలి.

హిందు అనేది ఒక మతం కాదు. అదొక ధర్మమని మతాచార్యులందరూ అంగీకరించారు. ధర్మ శబ్దానికి ఆచారం, నీతి, న్యాయం, పుణ్యం, యజ్ఞం, వేదోక్త విధి, సత్కార్యం, స్వభావం అని అనేక అర్థాలున్నాయి.

సనాతన ధర్మాలు విడిచి, పరాయిదానికి పోవడం క్షమింపరానిది. ప్రలోభాలకు లొంగిపోయి, పరాయి మతాలను తలొగ్గడం నేరం. **స్వధర్మేని ధనం శ్రేయం.**

**పరధర్మో భయావహ –** ఆశపడి పరధర్మాన్ని ఆశ్రయించడం కంటే, వ్యక్తి తనధర్మంలో మరణించడమైనా మంచిది.

హిందువుల యొక్క విజ్ఞానం అపారమైనది. హిందూ మహాసముద్రమంత పెద్దది.

ఏ ఉద్యోగంలో ఉన్నా సరియైన మార్గంలో నడిచే నియమాలుంటాయి. ఈ నియమాలు వ్యక్తిధర్మమని, కుటుంబధర్మమని, సమాజధర్మమని, జాతిధర్మం, దేశధర్మం, ప్రకృతి ధర్మం ఇలా ఎక్కడున్నా ఎలాఉన్నా ధర్మం తప్పకూడదు. వ్యాసుల వారు ధర్మానికి చతుర్విథ పురుషార్థాలలో ప్రథమ స్థానం ఇచ్చారు. అందుచేత సక్రమమైన పురుషార్థ సాధకమైన జీవితం మన భారతీయులు గడపాలి. **దుర్లభం భారతే జన్మ** (స్కాంద పురాణం) భారతదేశంలో జన్మించడం దుర్లభం అన్నది అక్షర సత్యం.

ధర్మం తెలియని వాడు పశువుతో సమానం. **ధర్మో ధారయితి ప్రజాః** ధర్మమే సమాజాన్ని నిలబెడుతుంది.

**అర్థం : –** ధర్మం తర్వాత అర్థం. ధర్మం ద్వారానే అర్థం (సంపద) పొందాలనే నియమంలో అర్థాన్ని ధర్మంతర్వాతచెప్పారు. మనిషి సుఖంగా బ్రతకడానికి

మంచిపనులు చేయడానికి సంపద అవసరం. అర్థం పరమార్థానికి ఉపయోగపడాలి. విద్య నేర్పడానికి ఆకలి తీర్చడానికి, దానం చేయడానికి, ఉపయోగించాలి. అర్థం అంటే డబ్బులు మాత్రమే కాదు. ఆస్తులు, భూములు అన్నీ అర్థం అనే అంటారు. ఏ సంపాదనైనా ధర్మబద్ధంగా ఉండాలి.

సంపాదన తన కూడు, గుడ్డ, నీడ వరకే పరిమితం కావాలి. అంతేకాని తరతరాలకు వారసత్వ సంపదగా ఉండకూడదు. ఎంత సంపాదిస్తే అంత గొప్ప అని అడ్డదారులు తొక్కి సంపాదిస్తే అది దొంగతనంతో సమానం. డబ్బు సంపాదించాలి. దానిని సద్వినియోగం చేయాలి.

**కామం : –** కామం అంటే కేవలం స్త్రీ పురుష సంబంధమైన వాంఛ కాదు. కామం అంటే కోరిక. సంపదగలవారికి  చాలా కోరికలు ఉంటాయి. కామం అంతరంగంలో ఉంటుంది.

ఆస్తిమీద కోరిక, నగలు, ధనం, అధికారం అనేకానేక కోరికలు (కామం) మనలో ఉంటాయి. స్త్రీ పురుష సంబంధమై కామం కూడా ధర్మబద్ధంగా ఉండాలి. అది భార్యాభర్తలకే పరిమితం. ధర్మానికి విరుద్ధంకాని కామమే, ఈ పురుషార్థంగా పరిగణించాలి. ప్రతి వ్యక్తి తన కోరికలను కూడా ధర్మం పరిధిలోనే సంపాదించాలని నీతిశాస్త్రం చెబుతోంది. అలాంటి కామం స్వయానా భగవత్ స్వరూపమే అని కృష్ణుడు (గీత–7–11)లో చెబుతాడు.

ధర్మం అంటే ఏమిటి?

ధర్మానికి మూలం సత్యం, అహింస, శౌచం, అస్తేయం. ప్రాణహిత. సత్యాన్ని చెప్పడమే సత్యం.

**సత్యం : –** సత్యంవద, ధర్మంచర అన్నారు. సత్యం పలకాలి, ధర్మం చేయాలి. సత్యవ్రతంతోనే మోక్షం పొందిన సత్యహరిశ్చంద్రుని కథ తెలియనివారు లేరు. సత్యం కోసం ఆలుబిడ్డలను అమ్ముకున్నాడు. అష్టకష్టాలను అనుభవించాడు. ధర్మం విడువలేదు. అబద్ధమాడలేదు. సత్య వ్రతానికి కట్టుబడ్డాడు. ధర్మ గుణాలను కలిగి ఉండాలి. దయ, ఓరిమి, అసూయ, శుచి, అనాయాసం, మాంగల్యం, అకార్పణ్యం, అస్పృహ.

**అహింస : –** అహింస అంటే మనుష్యులను, జంతువులను చంపకపోవడమే కాదు. మాటలతో గాని, మనస్సుతో గాని, క్రియతో గాని ఒకరిని నొప్పించకుండా ఉండడమే అహింస. అహింస కంటే మించిన ధర్మం లేదు. అహింస అనే ఆయుధంతోనే మనకు స్వాతంత్ర్యం సంపాదించారు గాంధీజీ.

**అస్తేయం : –** అంటే దొంగతనం. అక్రమంగా సంపాదించడం కూడా దొంగతనమే. అవినీతి, లంచగొండితనం కూడా దొంగతనమే. వినియోగంలో కూడా అక్రమం కూడదు. అవసరానికి మించిన ఆడంబరాలకు, విలాసాలకు పోవడం భూమిని ఆక్రమించుకోవడం, నగలు, బంగారం కూడబెట్టడం పనికిరావు. అదే ధర్మం. సంపాదన, ఖర్చు చేయడం కూడా సక్రమంగా ఉండాలని అంటుంది అస్తేయం.

**శౌచం : –** శుచి, శుభ్రం అంటారు. స్నానం, మంచి ఆహారం తీసుకోవడం వంటివి ఉత్తమ భావాలు, ఆలోచన, ఆచరణ, దైవభక్తి వాటితో మనస్సు నిర్మలంగా ఉండేలా చేసుకోవాలి. అప్పుడే పవిత్రులవుతాము. అప్పుడే భగవంతుడు మనతో ఉంటాడు.

**ముగ్గులు / రంగోళి : –** ముగ్గులు మన సంప్రదాయం. స్త్రీల సంస్కారాన్ని సంస్కృతిని తెలియజేస్తాయి. అలంకారంగా ఉంటాయి. పూర్వం మట్టి ఇళ్ళు గమయంతో అలికి ముగ్గులు వేసేవారు. వాటివల్ల సూక్ష్మజీవులు, చీమలు రావని ఉద్దేశ్యం. ముగ్గు క్రిమి సంహారిణి కాబట్టి ముగ్గుతో వేసేవారు. ఇప్పుడు రంగులను ఉ పయోగిస్తున్నారు. రంగవల్లి దేవతా ప్రతిమల క్రింద, వ్రతాలు చేసే చోట ముగ్గులు వేయాలి. ముగ్గులు శక్తి స్వరూపమైన లక్ష్మి, పార్వతిలకు ప్రతీకలుగా భావిస్తారు.

**శిఖ : –** శిఖ మెదడు అనే బ్యాటరీకి ఏరియల్ వంటిది. చిన్న మెదడు, పెద్ద మెదడు కలిసే చోట శిఖ ధరించాలి. అన్ని కులాలకు, అన్ని మతాలకు సమానమే. ఈ మధ్య కాలంలో నాగరికత పెరిగి సంప్రదాయాన్ని మరచి శిఖ ధరించడం లేదు. శిఖ గోష్పాదమంత ఉండాలి. అందుకే శిఖను గోష్పాదమని కూడా అంటారు. స్నానం చేసే సమయంలో తప్ప శిఖను ముడి వేసిఉంచాలి.

**సుప్రభాతం : – "బ్రాహ్మీముహూర్తే, ఉదయ చింతయే దత్మాన హితమ్"** బ్రాహ్మీ ముహూర్తంలో నిద్ర లేవాలి. (సూర్యోదయానికి ఒకటిన్నర గంటల ముందు) – ధర్మాన్ని, ఆరోగ్యాన్ని రక్షించుకోవడం కోసం ఇది అవసరం. బ్రాహ్మీ ముహూర్తం నుండి మధ్యాహ్న సమయం వరకూ వుండే కాలాన్ని **'ఆదన'** అంటారు. ఆ సమయంలో మన శరీరంలోని అవయవాలు చురుకుగా పనిచేసి, పనిని బాగా చేయగలుగుతారు. బ్రాహ్మీ అంటే సరస్వతీదేవత. ఆమె మన తెలివితేటల్ని అభివృద్ధి పరుస్తుంది. మంచిపుస్తకాలు చదవడం, ఈ సమయంలో యోగాసనాలు వేయడం వల్ల మంచిఫలితాలు లభిస్తాయి. బ్రాహ్మీ ముహూర్తాన్ని లేవగానే, కళ్ళను చన్నీళ్ళతో కడుగుకోవాలి. ఎందుకంటే చాలాసేపు నిద్రపోయి లేవగానే, కళ్ళు వెలుగుని ఒక్కసారి చూడలేవు కనుక మంచి వస్తువులను చూడాలి. అంటే దేవుని ఫొటో ,

ఆవు, తులసిచెట్టు వంటివి. చేతులు, ముఖం, కాళ్ళు కడుక్కుని, నోటిలో నీళ్ళు పుక్కిలించి, నీళ్ళు తాగితే మంచిది. రాగి చెంబులో నీళ్ళు రాత్రి పోసి పెట్టుకుని అవి తాగితే గుండె, ఊపిరితిత్తులు, తల, ముక్కు, చెవి, కళ్ళు, లివర్ అన్నింటికి మంచిది. తర్వాత కొంచెంసేపు నడవాలి. దాంతో సుఖ విరేచనం అవుతుంది.

శ్లో॥ **కరాగ్రే వసతే లక్ష్మీః కరమధ్యే సరస్వతీ**
**కరమూలే స్థితాగౌరీ ప్రభాతే కర దర్శనమ్॥**

**శౌచవిధి : –** భౌతికశరీరంలోని చెడునుతొలగించడమే శౌచం. అది నిర్ణీత సమయాల్లోచేయడం మంచిది. మన శరీరంలోని కొన్ని పనులు చురుకుగా చేస్తూ ఉంటాయి. వాటిని మనం ఆపడానికి ప్రయత్నించకూడదు. ముక్కు చీమిడి, మూత్రం, దాహం, ఆకలి, వాంతి, అపానవాయువు, నిద్ర, దగ్గు, కన్నీళ్ళు వంటివి. వాటిని ఆపుచేయడం వల్ల కొన్ని వ్యాధులు సంక్రమిస్తాయి. మలమూత్ర విసర్జన సమయంలో యజ్ఞోపవీతం గలవారు వారి కుడిచెవికి మెలేసి పెట్టుకోవాలి. అదిలేనివారు గుడ్డను తలకు చుట్టుకోవాలి. ఎందుకంటే, అలా చేయడంవల్ల చెవికి సంబంధించిన నరాలు చురుకుగా పనిచేసి సుఖవిరేచనానికి ఉపయోగపడ తాయి. ఈ విషయంలో స్త్రీ, పురుషులు చెవి కుట్టించుకోవడం ఉపయోగపడు తుందని మనసంప్రదాయం చెబుతుంది. దీనినే ఆక్యుపంచర్ అని కూడా అంటారు. మలమూత్ర విసర్జన నదీతీరాన్ని, దేవతాస్థలాలలో, సత్పురుషులు ఉండే స్థలాలలో, గోశాలల్లో, పంటపొలాల్లో నీళ్ళున్న చోట పనికిరాదు.

మలమూత్ర విసర్జన తర్వాత, ఆ అవయవాలను బాగా శుభ్రపరచుకోవాలి. నోటిలో నీళ్ళు పోసుకొని పుక్కిలించి ఉమ్మివేయాలి. మూత్ర విసర్జన తర్వాత నాలుగుఓ సార్లు, మల విసర్జన తర్వాత 8సార్లు,అన్నం తిన్నతర్వాత 12సార్లు, సంభోగం తర్వాత 14 సార్లు పుక్కిలించి ఉమ్మివేయాలి. అలా చేయడంవల్ల చాలారోగాలను దూరం చేసుకోవచ్చు.

**దంతధావనం : –** ప్రతిరోజు మనం పళ్ళు తోముకోవాలి. ఇదీ సూర్యోదయానికి పూర్వమే. తూర్పుగా గాని, ఉత్తరంగా గాని నిలబడి పళ్ళు తోముకోవాలి. అదీ నిశ్శబ్దంగానే. సూర్యోదయం అయిన తర్వాత పళ్ళు తోముకుంటే, సూర్యుడి మీద ఉమ్మేసినట్లే అంటారు మనపెద్దలు. బిల్వ, వేప, మామిడి, ఉత్తరేణి పుల్లలతోపళ్ళ తోముకోవాలి. వీటిలో (మూలికలలో) దంతాలజబ్బులను పోగొట్టే ఔషధగుణాలున్నాయి. చూపుడువేలు ఉపయోగించకూడదు. బ్రష్ వాడితే పళ్ళపొడే ఉపయోగించాలి. పేస్ట్ వాడవద్దు. నాలికబద్దలను రాగి, వెండి, బంగారంతో చేసినవి

వాడాలి.

**వ్యాయామం : –** శరీరానికి వ్యాయామం లేకపోతే చాలా రోగాలు బయిటపడతాయి. చురుకుగా పనిచేయాలంటే వ్యాయామం అవసరం. **సరస్వతి 'మన్యు-మంతం జాగమ'** (అధర్వణ వేదం) అంటే, చురుకుగా ఉన్న వారికే చదువు, తెలివితేటలు అబ్బుతాయని – ఈ రోజుల్లో అన్నింటికి పనివాళ్ళపై ఆధారపడతారనీ అందుచేతనే ఊబశరీరం, అజీర్ణ వ్యాధులు వస్తున్నాయని అంటారు. శరీరవ్యాయామం వల్ల ఊబశరీరం, పొట్టపెరగడం, నీరుచేరడం, బరువుపెరగడం, ఆకలిలేకపోవడం, మలబద్ధకం వంటివి ఎన్నోజబ్బులు రాకుండాచేసుకోవచ్చు. ఆరోగ్యం 'భాస్కరడిచ్ఛట్' ఆరోగ్యానిచ్చేవాడు సూర్యుడు. సూర్యనమస్కారాలు, ఈత, కుస్తీ, కబాడీ, యోగాసనాలు వంటి అన్ని వ్యాయామాలు ఖర్చులేకుండా చేసుకోవచ్చు. సూర్యనమస్కారాలు చేస్తే సూర్యశక్తిపొందుతాము. ఉదయాన్నే లేచి నడిస్తే చాలా మంచిది. దానివల్ల శారీరిక, మానసిక ఆరోగ్యం కలుగుతుంది. మంచిగాలి, వెలుగు వుంటే (అంటే ఉదయాన్నే నడక వల్ల) మానసికంగా అభివృద్ధి చెందడం, రక్తం పరిశుభ్రం జరుగుతుంది. పలుచని దుస్తులతో, తలకు తొడుగు లేకుండా వుండడం మంచిది. ఎందుకంటే గాలి బాగా మనకు తగులుతుంది. వ్యాయామం అయినతర్వాత, చెమటఆరిన తర్వాత స్నానంచేయ్యాలి.

**స్నానం : –** మనబాహ్య శరీరాన్ని శుభ్రపరచాలంటే స్నానం చేయవలసి ఉంది. అలాగే ఆధ్యాత్మిక సేవకోసం కూడా స్నానంఅవసరం. స్నానం చేయడం వల్ల మంచి ఆకలి కలుగుతుంది. బలం వస్తుంది. ఆయుర్ధాయం పెరుగుతుంది. చర్మ రోగాలు రావు. శరీరంపైఉన్న దుమ్ము పోతుంది. దురదలుండవు. బద్ధకం పోతుంది. అలసట పోతుంది. దాహం తీరుతుంది. ఆధ్యాత్మికంగా ఆలోచిస్తే మత సంబంధమైన పూజలకు స్నానం ఆత్యంతఅవసరం. ప్రతి నిత్యం స్నానంచేయాలి. నీటిలో అమృతం ఉంటుంది. నీటిలో ఔషధాలుంటాయి. కొన్ని రోగాల నివారణకు నీటిని వాడతారు. స్నానం పూర్వీకుల నుండి మనకు వచ్చిన అలవాటు కూడా. అందుకే ఇళ్ళల్లో స్నానాల గది ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు. పెద్దలు చెప్పే మాట మనకు తెలుసు. స్నానం లేనిదే పూజ, జపం, హెూమం, పితృ దేవతలకు సంబంధించిన కార్యాలు చేయరాదని, రోజూ నీటితో స్నానం చేస్తే దాన్ని వరుణం అని, విబూధితో పూసుకొని చేస్తే అగ్నేయం అని, గోధూళితో స్నానం చేస్తే వాయువ్యం అని, పవిత్రశ్లోకాలు వర్లిస్తూ చేస్తే బ్రహ్మం అని, శరీరంలోని మొల వరకు నీటితో స్నానం చేసి, ఆపై భాగాన్ని తువ్వాలుతోతుడుచుకుంటే కపిలమని, ఎండగాఉండి, వానలోస్నానం చేస్తే

దివ్యమని, లోలోపల భగవంతుని ధ్యానం చేస్తూ స్నానం చేస్తే మానసం అని అంటారు. పవిత్ర నదుల్లో స్నానం చేస్తే మంచిదని పెద్దలు చెబుతారు. ఎందుచేతనంటే వాన నీరు పర్వతాలపై నుండి జారి, అడవులపై నుండి పారి చెట్ల మూలికలలోని మినరల్స్, ఔషధ విలువలు కలసిన నీళ్ళు ఎన్నో సత్ఫలితాలు మనకు ఇస్తాయి. ప్రత్యేకించి కొన్ని సంవత్సరాలలో, కొన్ని నెలలలో సముద్ర స్నానం చెయ్యాలని అంటారు. ఎక్కువసేపు సముద్రంలో స్నానం చేయకూడదు. స్నానం మూడు విధాలు. ఉదయం 4 నుండి 5లోపు స్నానం చేస్తే ఋషిస్నానం అని, 5-6గం॥ మధ్యచేస్తే దైవస్నానం అని, 6నుంచి 7 లోపు స్నానం చేస్తే మనుష్యస్నానం అని, 7 గం॥ తర్వాత చేస్తే రాక్షసస్నానం అని అంటారు. అందుకే ఉషాకాలం, ప్రభాత స్నానం చేయాలి. భౌతికంగా శుభ్ర పరచడం జరిగితే, మలమర్షణ స్నానం, పాపాలను కూడా ప్రక్షాళన చేయగలిగేదైతే అగమగర్షణస్నానం అంటారు. మగవాళ్ళు ఆమ్లంతోను, ఆడవాళ్ళు పసుపుతోను స్నానం చేయాలి. పసుపుతో స్నానంవల్ల యాంటీసెప్టిక్‌గా పనిచేసి చర్మ వ్యాథులు పోతాయి. దాంతోబాటు ముఖానికి వెలుగునిస్తుంది. పురుషులు ఒంటిమీద బట్టలు లేకుండా స్నానం చేయకూడదు. పగటి స్నానం సూర్యునికి ఎదురుగా చేయాలి. రాత్రి అయితే తూర్పుగాకాని, ఉత్తరంగాకాని చేయవచ్చు. తలస్నానంగాని, తలంటిస్నానంగాని రాత్రిచేయకూడదు. వేడినీళ్ళస్నానం అయితే కొన్ని లాభాలుంటాయి. దేహం అలసట పోగొడుతుంది. చెడు కలలను రానీయదు. శారీరిక, మానసిక బలాన్నిస్తుంది.

ఉదయాన్నయితే చన్నీళ్ళ స్నానంమంచిది. మెడ వరకూ వేడి నీళ్ళు రాత్రిపూట చేయడం మంచిది. మనశరీరంలో ఎలట్రోమాగ్నటిక్ కదలికకు నీళ్ళు ఉ పయోగపడతాయి. అందుకే ఉదయంస్నానాన్ని బద్ధకం పోగొట్టడం కోసం చేస్తారు.

సూర్యగ్రహణం, చంద్రగ్రహణం ముందు, వెనుక స్నానం చేయమని పెద్దలు చెబుతారు. కారణం ఆసమయంలో బాక్టీరియాతో పర్యావరణం అంతా నిండి వుంటుంది. అలాగే జనసమూహంలో రోజంతాతిరిగి ఇంటికిచేరాక కూడా స్నానం చేయమంటారు. నువ్వులనూనె, కొబ్బరినూనెలతో గాని అభ్యంగనస్నానం చేస్తే, చర్మవ్యాథులు పోతాయి. మంచి నిద్ర వస్తుంది. కళ్ళకు విశ్రాంతి వస్తుంది. శరీరానికి కాంతిని, మెత్తదనాన్ని కలుగజేస్తుంది. తలంటు స్నానాన్ని శనివారం, సోమవారం, పండుగ రోజుల్లో చేయాలి. షష్ఠి, ఏకాదశి, ద్వాదశి, అమావాస్య, పౌర్ణమిలలో ఇది నిషిద్ధం.

**వస్త్రధారణ : -** తనశరీరాన్ని దాచుకోవడానికి, అలంకరణగాను దుస్తులు వాడతారు. ఆరోగ్యాన్ని, మంచి రూపాన్ని కాపాడడానికి దుస్తులు అవసరం. **'దేవస్యత్వసవితు'**

అనే మంత్రాన్ని దుస్తులు వదిలేటప్పుడు**'అనహంతి విత్యవన'** అనే మంత్రం దుస్తులు వేసుకొనేటప్పుడు చదవాలని పెద్దలు చెబుతారు. మన దుస్తులు వేసుకొనే కాలాన్ని బట్టి, స్థలాన్ని బట్టి ఉంటాయంటారు. దుస్తుల రంగులను బట్టి కూడా మన మనస్సు, శరీరం పరిస్థితులుంటాయి. ఎర్రని దుస్తులయితే, ఆడవాళ్ళకు శరీరం వేడిపుట్టించడానికి, బహిష్టు అయినప్పుడు సదుపాయంగా ఉంటాయి. ఈ రంగు శీతాకాలంలో వాడతారు. ఎరుపురంగు వేసవికాలంలో వాడతారు. తెలుపు, తడి త్వరగాఆరిపోతాయి. వేడిని, చలిని ఆపుతుంది. పవిత్రతను చాటుతుంది. అందుకే వర్షాకాలం ఇది మంచిది. ఏ రంగు ఎందుకు పని చేస్తుందో తెలియకపోతే తలనొప్పి, ఒళ్ళునొప్పులు వస్తాయి. వేసవికాలంలో నూలుబట్టలు మంచివి. తొందరగా చెమటను పీల్చి, చలిని తోపలకు ప్రవేశించకుండా చేస్తుంది.

కొత్తవస్త్రాలను ధరించేటప్పుడు పసుపును వాటికి పెట్టడం జరుగుతుంది. అలాచేయడంవల్ల వారికి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గనే అర్హత లభిస్తుంది. కొత్త బట్టలు తయారీలో గంజి పెట్టడం జరుగుతుంది. దానికి పసుపు రాయడం వల్ల అవి శుద్ధి అవుతాయి. కొత్త వస్త్రాలను ఇచ్చేటప్పుడు, పుచ్చుకునేటప్పుడు వారి వారి నుదుట బొట్టు (కుంకుమ) పెట్టడం జరుగుతుంది. కొత్త బట్టలు ధరించడం ఒక పవిత్రమైన కార్యంగా భావిస్తాం. ఎందుచేతనంటే వాటిని వేసుకోవడం వల్ల సంతోషం కలుగుతుంది. కొత్తదనం వస్తుంది. ఆయుర్ధాయం పెరుగుతుంది. కొత్త వస్త్రాలు ధరించిన తర్వాత 'ఆచమనం' చేయాలి. (శుభ్రత కోసం, మూడుసార్లు నీటిని, భగవంతుని పేరు చెప్పి తీసుకోవడం).

**తిలకధారణ : –** కొత్తబట్టలు వేసుకున్నతర్వాత నుదిటిపై కుంకుమబొట్టు పెట్టుకోవాలి. అది హిందువుల సంప్రదాయం. దీనివల్ల కలిగే ప్రయోజనాలు తెలియక, కొందరు అలా బొట్టుపెట్టుకోవడం సిగ్గుగా భావిస్తారు. అన్ని పండగలకు, శుభకార్యాలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు బొట్టు పెట్టుకోవడం ఆనవాయితి. దానివల్ల బాహ్యంగా ఒక మంచి ఆకర్షణే కాకుండా అంతఃకరణలో కూడా మంచి ఆకర్షణ కలుగుతుంది. అదొక విజయానికి సంకేతం, గుర్తు. తిలకం శుభప్రదం – ప్రముఖులను, బంధు మిత్రులను శుభకార్యాలకు ఆహ్వానించేటప్పుడు, కుంకుమ బొట్టును వారి నుదుట పెడతారు. ఏ కార్యక్రమం చేసినా మనం కుంకుమ బొట్టు పెట్టుకోవాలి. హృదయం పవిత్రతకు, స్వచ్ఛతకు ఇదొక చిహ్నం. అంతేకాదు హిందూ మహిళలకు, బొట్టు పెట్టుకోవడంతప్పనిసరి (బహిస్టు అయినప్పుడు, వైధవ్యం పొందినప్పుడు తప్ప). ఆచారమే కాకుండా, బొట్టు పెట్టుకోవడం ఆరోగ్యానికి మంచిది. – జ్ఞానేంద్రియాలు

చేసే పాపాలను బ్రహ్మజ్ఞానులు, సంధ్యోపాసన చేసి, ఆ చోటును కేంద్రీకరిస్తారు. అదే త్రివేణీ సంగమం. భగవంతుడెప్పుడూ ఇక్కడే ఉంటాడు. ఇదే 'గురుదర్శన' చోటు తపోలోకం. ఈ చోటునే 'జ్ఞానగ్రంథి' అంటారు. (జ్ఞానానికి సెంటర్). ఇక్కడ కుంకుమ, గంథం, పసుపుపెట్టడం వల్ల మాంసగ్రంథి చురుకుగా పనిచేసి, దైవికమైన కన్ను తెరచుకుంటుంది. తిలకం నరాలను చల్లబరుస్తుంది. మెత్తతనాన్ని కలుగజేస్తుంది. జ్వరం వచ్చినప్పుడు నుదుటిపై చన్నీళ్ళ గుడ్డను వేడడానికి కారణం ఇటువంటిదే. తిలకం పెట్టుకుంటే వచ్చే లాభాలెన్నో ... చెప్పలేం.

హిందువులయినందుకు నుదుట కుంకుమ బొట్టు పెట్టుకోవడం కనీస ధర్మం అంటారు ఋషులు. బృహస్థానం (త్రికూట స్థానం) మూడు ముఖ్యమైన నరాలు కలిసే చోటు (ఇడ, పింగళ, సుషుమ్న). ఇదే శ్రీదేవి స్థానం. బొట్టు పెట్టుకున్న వ్యక్తి నూతనోత్తేజంతో కనిపిస్తారు. 'తిలతీతి తిలకం' ముఖంలో మంచి ప్రకాశం కనిపిస్తుంది. ఏ ఆకారంలో పెట్టుకున్నా దాని గొప్పతనం చూపిస్తుంది. భస్మంతో కూడా బొట్టు పెట్టుకోవచ్చు. నుదుట మూడు అడ్డ గీతలుగా కూడా పెట్టుకోవచ్చు. మూడు నిలువుగీతలుగా (రెండుచందనంతో, మధ్య కుంకుమతో) కూడా పెట్టుకోవచ్చు. ముఖానికి ప్రకాశాన్ని, వ్యక్తిత్వానికి శక్తినిస్తుంది. ఇతరులను మనకు నమస్కరించేలా, గౌరవించేలా చేస్తుంది. ఇతరుల దిష్టి మనకు తగలకుండా చేస్తుంది.

మెస్మరిజం, హిప్నాటిజం చేసే వారిదృష్టిని, నమ్రతతో ఆపుతుంది. అటువంటి తాకాడిని ఆపుచేస్తుంది. అందుకే పిల్లలకు దృష్టిదోషం తగలకుండా బుగ్గమీద నల్లటి బొట్టును పెడతారు. ఇతరుల దృష్టి మనకు తగలకుండా చేస్తుంది.

వివాహసమయంలో పెళ్ళికుమారునికి కుడిబుగ్గమీద, పెళ్ళికూతురికి ఎడమచెంపమీద నల్లబొట్టు పెట్టడానికి కారణంకూడా అదే. పెళ్ళికి వచ్చిన వారి దృష్టి దోషం తగలకుండా వుంటుంది. పంటపొలాల్లో, కొత్త ఇళ్ళకు దృష్టిదోషం తగలకుండా, దిష్టిబొమ్మలు పెట్టడం మన సంప్రదాయం.

ప్రతి దేవాలయంలోనూ కుంకుమ, భస్మం, చందనం పెడతారు. దానిని ఉపయోగించి భక్తులందరూ ధరించాలని. మూడు అడ్డగీతలుగా భస్మాన్ని ధరిస్తే మూడు లోకాలను (భూ, భువ, సువః మూడు అక్షరాలు (ఎ, వు, మ) ఓంకారంలోని మూడు గుణాలు (సత్వ, రజ, తమో గుణాలు) వైష్ణవులు, త్రిపుండరాలు (మూడు నిలువు గీతలు) చందనంలో పెట్టుకుంటారు. రెండు గీతలు విష్ణు పాదాలను, మధ్యగీత శ్రీ లక్ష్మీదేవిని సూచిస్తాయి. చందనంగీతలు దేవుడిని, కుంకుమ ప్రకృతిని సూచిస్తాయి. కస్తూరి బొట్టు కృష్ణుని భక్తులకు, శివభక్తులకు భస్మం, తిరుమణం విష్ణుభక్తులకు,

సింధూరం హనుమంతునికి ప్రీతి.

అంతేకాదు, ఆరోగ్యానికి మంచిది. ఐదవతనానికి గుర్తు. హిందుధర్మ ప్రత్యేకత బొట్టు. ఇదొక ఆచారం. దాంతో ఆకర్షణ వస్తుంది. కుంకుమ, వీభూది, గంధం ఏదైనా పెట్టుకోవచ్చు. పెద్దల అలవాట్లు పాటించాలి. దీనికి స్త్రీ, పురుష భేదం లేదు. మనిషికి బొట్టు ఒక చక్కని చిహ్నం.

విభూది బొట్టుగా పెట్టుకుంటే శోకాన్ని, రోగాన్ని పోగొడుతుంది. అది లక్ష్మీ స్వరూపం. చివరకు మిగిలేది బూడిదే అనే వైరాగ్యాన్ని గుర్తు చేస్తుంది.

గంధం పెట్టుకుంటే చల్లదనాన్నిస్తుంది. శరీరం, కళ్ళు కాంతిగా ఉంటాయి. శరీరంలో తాపం తొలగిపోతుంది. ఛాతీపై గంధం పెట్టుకుంటే గుండెతాపం తొలగిపోతుంది. చర్మరోగాలు పోతాయి.

బాక్టీరియాను నాశనం చేస్తుంది. పసుపుతో కలసిన కుంకుమ సూర్యశక్తిని తనలో లీనంచేసుకునే ఎర్రని కుంకుమ ఔషధగుణాలతో శుషుమ్నానాడిని రక్షిస్తుంది. దృష్టి దోషాలను త్రిప్పి కొడుతుంది. చర్మ రోగాలను పోగొట్టి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. 'భృస్థానం' (ముక్కు, కనుబొమ్మలు కలిసే చోటు) ఆజ్ఞాచక్రం, 'అవిముక్తస్థాన' బ్రహ్మజ్ఞానులు, సంధ్యోపాసనచేసి ఆచోటును కేంద్రీకరిస్తారు. ఇది త్రివేణి సంగమం. ఇదే గురుదర్శన చోటు. తపోలోకం – ఈచోటునే 'జ్ఞానగ్రంథి' అంటారు.

సదాచారంలో భాగంగా భగవంతుణ్ణి కొలవడం మంచిది. దేవుణ్ణి లేక దేవతని సంప్రదాయంప్రకారం ప్రతీఇంటిలోనూ కొలవడం చేస్తూఉంటారు.

**పూజ : –** పూజ వల్ల మానసిక ప్రశాంతి, క్రమశిక్షణ ఏర్పడతాయి. పూజా వివరాలను పెద్దలు పిల్లలకు విశ్వాసం కలిగేలా బోధించాలి. అన్ని మతాలను గౌరవించడంవల్ల దేశ సమైక్యతకు దోహదపడుతుంది. చిన్నతనం నుంచి దైవభక్తి ఏర్పడితే ఓర్పు కలిగి గొప్ప వాళ్ళవుతారు.

**చదువు : –** పూజ తర్వాత చదువు. సమయ నియమాలు పాటిస్తూ చదువుకోవాలి. గురువు శిక్షణ చాలా అవసరం. చదువు పుస్తకంలో నుంచి వచ్చిన దానికన్నా, గురువు చెప్పడం వల్ల, తోటివారివల్లా బాగా అబ్బుతుంది. విద్యాభ్యాసానికి మనస్సు ముఖ్యం. తల్లి, తండ్రి, గురువులను సేవిస్తే చదువుబాగాఫలిస్తుంది. జ్ఞానం సంపాదించాలని చదవాలిగాని ఉద్యోగం కోసమే చదువరాదు. అలాగే మిగిలిన కళలు సంగీతం, సాహిత్యం, నృత్యం, చిత్రలేఖనం వగైరా. గురువును పూజించాలి, అనుసరించాలి. విద్యలో పోటీతత్వం ఉండాలి. ఇతరవిద్యార్థులు బాగా చదువుతున్నారని ఈర్ష్య పనికిరాదు. గురువును గౌరవించాలి.

**భోజనం (ఆహారం) : – "అన్నం పరబ్రహ్మం"** అని చెబుతారు వేదాల్లో. మనం తినేదాన్ని, మనంతినే ఆహార స్వరూపం కూడా అన్నం అంటారు. ఒక విధంగా చూస్తే అది అమృతం. మరో విధంగా అయితే అదే విషం. స్వచ్ఛమైన ఆహారం తీసుకుంటే ముక్తి కూడా పొందవచ్చు. బ్రతకడానికి తినాలి కాని, తినడానికి బ్రతకకూడదు.

ఆకలిగా ఉన్నప్పుడు మాత్రమే తినాలి. కాళ్ళు, చేతులు, ముఖం బాగా కడుక్కుని తినాలి. అజీర్ణంగా ఉన్నప్పుడు భోజనం 'విషం' అని పెద్దల సలహా. భోజనం చేసే చోటు శుభ్రంగా వుంచుకోవాలి. పడుకుని ఆహారం తీసుకోకూడదు. తడిబట్టలతో చేయకూడదు. తడిగుడ్డకట్టుకొని, కాళ్ళుచాపుకొని, బూట్లువేసుకొని భోజనం చేయకూడదు. కొందరు భోజనంచేస్తూ వుండగా, వారితోకలసి తినడానికి కూర్చోకూడదు. భోజనం చేసేటప్పుడు, ఇతరులకు నమస్కారంచేసి గౌరవించడం, ఆశీర్వదించడం చేయకూడదు.

నిలబడి, నడుస్తూ భోజనం చేయకూడదు. భోజనం పూర్తి చేసేటప్పుడు పాలుగాని, పెరుగు గాని, వెన్న కాని తినాలి. తీపి, రుచికరమైన, పదార్థాలు ఆరోగ్యాన్ని, ఆయుష్షుని ఇస్తాయి.వగరు, చేదు పదార్థాలను, పెరుగు, మజ్జిగలకు ముందుగా తీసుకోవాలి. భగవంతుణ్ణి తలచుకొని లేదా భగవదీవద్గీతలోని శ్లోకం చదువుకొని భోజనానికి ఉపక్రమించాలి. **'అహంవ్యాస్వనరో భుత్వప్రణానం దేహ మస్రితః ప్రాణాపాన, సమాయుక్తం పచంమ్యన్నం చదుర్విదం'** అని అనుకుంటే ఆహారం లోపాలు మనలో చేరవు. భోజనం చేసిన తర్వాత పుక్కిలించి ఉమ్మి వేయాలి. ఆచమనంచేసి కొన్ని నీటిబొట్లను తీసుకోవాలి. ఇది శుభ్రత కొరకు కోసమే.

ఎన్ని పనులున్నా, సమయానికి భోజనం చేయాలి. ఎడమ చేతితో వడ్డించకూడదు. వడ్డించుకోకూడదు. తన కుడిచేతి వైపున అతిథులను కూర్చోబెట్టి భోజనం చేయాలి. నలుగురితో కూర్చుని చేసేదే భోజనం. ముగ్గురితో తినేదాన్ని భోజ్యం అంటారు. ఇద్దరితోఅయితే అది భుక్తి. ఒక్కడే తినే దానికి పేరు లేదు. బయట తిరిగివచ్చిన, బట్టలు మార్చుకొని భోజనం చేయాలి. రాత్రి తినే భోజనం పగలు తినే దానికి 1/4 భాగం ఉండాలి. రాత్రి సులువుగా జీర్ణం అయ్యే పదార్థాలను తినాలి.

వారంలో కనీసం ఒకపూటయినా ఉపవాసం ఉండడం మంచిది. అది జీర్ణశక్తిని బాగుపరుస్తుంది. శరీరాన్ని యవ్వనంగా, చురుకుగా ఉంచుతుంది. శాకాహారం ఆరోగ్యకరం. వివిధకారణాలవల్ల శాకాహారాన్ని తినాలని చెబుతారు.

అదే తెలివిని పెంచుతుంది. బాగా ఆలోచించేవారు, తెలివైనవారు, పైథాగర్, షెల్లి, ప్లాటో, అరిస్టోటిల్, సోక్రటీస్, టాల్‌స్టాయ్ వంటి మేథావులు శాఖాహారులే.

భోజనం చేసిన తర్వాత ఎక్కువ శారీరిక కష్టం చేయకూడదు. అలాగని తీరిగ్గా కూర్చోకూడదు. కొంచెం సపు నిదానంగా ఇంట్లోనే నడవాలి.

**తాంబూలం : –** భోజనం అయినతర్వాత సున్నం, సుగంధద్రవ్యాలు (లవంగం, కస్తూరి, ఏలకులు) తమలపాలుకు, వక్కలు నమలడం మంచిది. తాంబూలం (పాన్) 27 రకాలవి ఉంటాయి. అన్నీ నోటిదుర్వాసన పోగొట్టడానికి, జీర్ణశక్తికి ఉప యోగిస్తాయి. భార్యతో రతిసుఖాన్ని ప్రతీ మానవుడు కోరుకుంటారు. ఇక్కడ కూడా ప్రతీ వాడూ కొంత నియమావళి పాటించాలి. పండగల్లోనూ, ఆదివారాల్లోనూ, పితృ దేవతలకు కర్మ చేసే వారు, పగటి పూట, సాయం సమయంలో రతి మానుకోవాలి.

**నిద్ర : –** మానసిక, శారీరిక ఆరోగ్యంకోసం తగినంత నిద్ర అవసరం. ఎక్కువ నిద్రపోవడం, తక్కువ నిద్రపోవడం కూడా పనికిరాదు. పగటి నిద్ర పనికి రాదు. అవసరమనుకుంటే భోజనానికి ముందు కొద్ది సేపు నిద్రపోవచ్చు. భోజనం చేసిన తర్వాత నిద్ర పోకూడదు. దక్షిణ దిశగా తలపెట్టి పడుకోవాలి. కారణం ఎలక్ట్రో మ్యాగ్నటిక్ వేవ్స్ ఉత్తరదిశ నుండి దక్షిణ దిశగా ప్రయాణిస్తాయి. మన తలపై ఉన్న జుట్టులో రాగి ఉంటుంది. దక్షిణంగా నెగటివ్ ఎఫెక్ట్ ఉంటుంది.

కొన్ని క్షణాలు ముందు మంచం మీద ఫ్లాట్‌గా పడుకోవాలి. తర్వాత కుడివైపు తిరిగి పడుకోవాలి. కొంతసేపయిన తర్వాత ఎడమ చేతివైపు తిరిగి నిద్రించాలి. అలా చేస్తే జీర్ణం అవడమే కాకుండా రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. మన పెద్దలు సదాచారంలో ఏ పనులు చెయ్యచ్చు, ఏ పనులు చేయకూడదు అనిచెప్పారు. పాశ్చాత్య ఆచారాలకులోనై మనం వీటిని వ్యతిరేకించకూడదు. ఆదివారం సెలవు దినంగా, విశ్రాంతి తీసుకోవలసిందిగా పాశ్చాత్య ఆచారం. కాని ఆదివారం మన పెద్దలు చెప్పినట్టు, మాంసాహారం తీసుకోవడం, మధ్యం సేవించడం, రతి, నూనె పదార్థాలు తినడం పనికి రాదు. మహిళలు జుట్టును కత్తిరించుకోకూడదు. ఈనాటి 'బఫే'లా నిలబడి, నడుస్తూ భోజనం చేయకూడదు.

'మహాజనో ఎనగతహ సపంతహ' (మహాభారతం) పెద్దల అడుగు జాడల్లో నడవాలి. మన ఉద్యోగాలవల్ల మనభోజనపు అలవాట్లను దూరంగా ఉంచడం జరుగుతోంది. పళ్ళు తోముకొని కాఫీ తాగడం, నీళ్ళు పోసుకొని భోజనం చేయడం వంటి పనులు సెలవు దినాల్లో దాటి వేస్తూ ఉంటాం. అలా చేయకూడదు. నిర్ణీత

సమయంలో నిర్ణీత పనులు చేయాలి. అదే శారీరిక, మానసిక పెరుగుదలకు కారణం. ఆవిధంగా చేస్తేనే, భగవత్సంబంధమైన జీవితం లభిస్తుంది. నిద్రపోబోయే ముందు ప్రశాంతంగా, దైవాన్ని స్మరిస్తూ నిద్రకు ఉపక్రమించాలి. తూర్పు, దక్షిణం వైపు తల పెట్టుకోవాలి.

అలసట తగ్గించి పుష్టి, ఉత్సాహం కలిగిస్తుంది. దక్షిణానికి అధిపతి యముడు. ఉత్తరానికి తలపెట్టి పడుకుంటే లేవగానే దక్షిణాన్నివున్న యముని ముఖం చూసినట్లవుతుంది. ఉత్తరదిక్కుగా తలపెట్టి వున్న ఏనుగుతల తెచ్చి గణేశునికి అతికించారనే కథ ఉంది. కనుక దక్షిణంగా తల పెట్టుకోవాలి. ఇతరుల మంచాలపై, విరిగిన మంచాలపై, నగ్నంగా పరుండరాదు. ఎత్తుపల్లాల మంచంపై పడుకుంటే అనారోగ్యం. రాత్రి ముఖాన్ని ఉన్న తిలకం తీసేయాలి. మామూలుగా పగటి నిద్ర, సంధ్యాకాలంనిద్ర, మంచిది కాదు అని శాస్త్రం. పడుకునే ముందే దేవతలను తలచుకోవడం, దండకాలు చదవడం చేయాలి. మంచంమీద పడుకున్నాక చదువకూడదు.

**నమస్కారం : -** నమస్కారం మనసంస్కారానికి ప్రతీక. నమస్కారం అంటే భక్తి, గౌరవించడం, కృతజ్ఞత చూపడం, పూజించడం అని కూడా చెప్పవచ్చు. గుడ్‌మార్నింగ్, థాంక్స్, సారీ వాడడం సరికాదు. పెద్దలకు, గురువులకు రెండుచేతులు జోడించి నమస్కారం చేయాలి. ఒక చేత్తో నమస్కారం చేయరాదు. తల్లి, తండ్రి, గురువు, అతిథి అందరూ దైవసమానులే. ఈ నమస్కారాలు మానవుల్లోని మాధవుడికే చెందుతాయి. ఒక చేత్తో నమస్కరించడం, "హై" అనడం సంస్కారం కాదు. అందుచేత ఎన్నోజన్మల పుణ్యం నశిస్తుందంటారు. కనుక ఆపనిమానేయాలి. ఆచార్యులకు, సన్యాసులకు సాష్టాంగనమస్కారం చేయాలి. పురుషులు సాష్టాంగ నమస్కారం, స్త్రీలు పంచాంగ నమస్కారం చేయాలి. అలాగే దేవాలయాల్లోకూడ ఆచరించాలి.

ఇంటికి వచ్చిన అతిథులకు మర్యాద చేయడం మన సంస్కృతి. కాళ్లు కడుక్కోమనడం, మంచినీళ్ళివ్వడం, పెద్దలను సేవించడం, పిల్లలుకూడానేర్చుకోవాలి.

**నమస్కారం : - నాలుగు విదాలు.**

1. సాష్టాంగ నమస్కారం : **ఉరసా, శిరసా, దృష్ట్యా, మనసా వచసాం తథా. పద్భ్యాం, కరాభ్యాం, కర్ణాభ్యాం, ప్రణమోఽష్టాంగ ఉత్యతే.** అష్టాంగాలతో నమస్కరించడం.

2. పంచాంగ నమస్కారం : శిరస్సు, రెండుచేతులు, రెండు భూజాలు, మోకాళ్ళపై వంగి నమస్కరించడం.

3. త్రయంగ నమస్కారం : రెండు చేతులు జోడించి తలపై పెట్టి పెట్టే నమస్కారం.
4. ఏకాంగన నమస్కారం : తలను మాత్రమే వంచి చేసే నమస్కారం. పళ్ళు తోముకునే వారికి, ఆవులిస్తున్న వారికి, శిరస్నానం అభ్యంగన స్నానం చేసే వారికి, చెవిటి, మూగ, గ్రుడ్డి, పిచ్చి వానికి నమస్కారం చేయరాదు.

**చెట్లకు ప్రదక్షిణ : –**

శ్లో॥ **మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే**
**అగ్రతః శివరూపాయ వృక్షరాజాయతే నమః॥**

వృక్షాలు తులసి, వేప, రావిలను దేవతా వృక్షాలంటాం. వాటి చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. తులసిని ఇంటికిముందు గుమ్మానికి ఎదురుగా పెట్టుకుంటాం. రావి చెట్లు, గుడివద్ద, ఊరి మధ్యలో రచ్చబండగా చేస్తారు. వాటిని పూజించాలి. రావిచెట్టు చుట్టూ ప్రదక్షిణ చేస్తే మనకు ఉన్న దోషాలు పోతాయి. రావిచెట్టునే అశ్వత్థ వృక్షం అంటారు.

**తులసి : –** తులసి పత్రానికి అగ్రభాగంలో బ్రహ్మ, మధ్య భాగంలో విష్ణు, కాండంలో శివుడు శాఖల్లో అష్టదిక్పాలుంటారు. లక్ష్మి, గాయత్రి, సరస్వతీ, శచీదేవి ఉంటారని శాస్త్రం.

తులసిని నాటినా, నీరు పోసినా, చూచినా, తాకినా, పోషించినా, పరిసరాలు చతుర్విధ పురుషార్థాలు లభిస్తాయి. తులసి ఉన్న మూడు ఆమడల పరిసరాలు పావనంగా ఉంటాయి.

నిద్ర లేవగానే తులసిని చూడాలి. తులసివనం, పద్మవనం, సాలగ్రామం ఇవి ఎక్కడుంటే అక్కడ విష్ణువుంటాడు.

రామతులసి, కృష్ణతులసి. లక్ష్మితులసి, కంటకీ తులసి, నిమ్మతులసి, కర్పూర తులసి అనే రకాలున్నాయి. కర్పూరతులసి తప్ప అన్నింటితోను పూజలు చేయవచ్చు. తులసిచెట్లనుండి వచ్చేగాలి ఆరోగ్యానికి మంచిది. అనేక రోగాలనుండి కాపాడుతుంది. ప్రతిహిందువు ఇంట్లో తులసిచెట్టును నాటాలి. తులసి మొక్కకు నీళ్ళు పోసి పసుపు, పువ్వులు, కుంకుమ సమర్పించాలి. తులసిచెట్టుమొదట్లో మట్టిని తిలకంగా ధరించవచ్చు.

కార్తీకమాసంలో తులసిదగ్గరదీపం వెలిగించడం అధికఫలాన్నిస్తుంది. కార్తీకశుద్ధద్వాదశినాడు ఉసిరి–తులసిను పూజిస్తారు. తులసి దగ్గర శుచి, శుభ్రం పాటించాలి.

**వేప, మునగ : –** ఇంటి ముందు మునగ, ఇంటి వెనుక వేప ఉండరాదు. వేపచెట్టు

గాలి ఇంట్లోకివస్తే మనకు ఆరోగ్యంగా ఉంటుంది. చర్మరోగాలు రావు. వేప చిగురు తింటే మంచిది. రక్తశుద్ధి అవుతుంది.

**మామిడి తోరణాలు : –** శుభానికి మామిడి తోరణాలు కడతారు. వాతావరణ కాలుష్య నివారణకు పనికొస్తుంది. పండుగలకు, వివాహం వంటి శుభ కార్యాలకు తోరణాలు శోభను సమకూరుస్తాయి.

**గోరింటాకు : –** మంచి ఔషధగుణాలు కలిగిఉంటుంది. ఆడవాళ్ళు నీళ్ళలో పనులు చేయడం వల్ల పుండ్లుపడతాయి. కాబట్టి క్రిములను పారద్రోలడానికి గోరింటాకు మంచిది. అట్లతద్ది, వివాహాది శుభ కార్యాలకు ఎక్కువ పెట్టుకుంటారు. జుట్టు పెరగడానికి, జుట్టునల్లబడడానికి గోరింటాకు వాడతారు.

## దేవాలయం

**ధ్వజస్తంభం : –** గుడి చుట్టూ ప్రాకారం ఉంటుంది. గుర్భ గుడి ముందు ప్రదేశాన్ని అంతరాళం అంటారు. అక్కడ ధ్వజస్తంభం ఉంటుంది. తర్వాత గర్భగుడి. శిల్పశాస్త్ర ప్రకారం ఆలయ నిర్మాణం జరుగుతుంది. గర్భగుడిపై గోపురం ఉంటుంది. దాన్ని ‘విమానం’ అంటారు. ధ్వజస్తంభాన్ని దర్శించుకొని లోనికివెళ్తారు. ధ్వజస్తంభం దేవాలయ ఔన్నత్యాన్ని తెలిపే ఒక భౌతిక రూపం. దేవాలయం ఉన్నట్లు, దూరంగా చూచే వారికి కూడా కనబడుతుంది. ధ్వజస్తంభందగ్గరే బలినైవేధ్యం పెడతారు.

**గర్భగుడి : –** దేవతావిగ్రహాలు కేవలం రాయిని చెక్కిన విగ్రహాలు కాదు. వాటికి ప్రాణప్రతిష్ఠ చేసి నిలుపుతారు.

**ప్రదక్షిణ : –** ధ్వజస్తంభం నుండి ప్రారంభించి మళ్ళీ అక్కడికి చేరడం ప్రదక్షిణ. మన మనస్సు, వాక్కు, శరీరం, మనం చేసే పనులన్నీ దేవుడి చుట్టూ తిరగాలనేది ప్రదక్షిణ అంతరార్థం.

**శఠ గోపం : –** 1. లోహాలకు వేడిని తగ్గించే శక్తి ఉంటుంది. కాబట్టి శఠగోపం వల్ల మన చికాకులు తగ్గి ప్రశాంతత ఏర్పడుతుంది. 2. తలపై ఉంచినప్పుడు శరీరంలోని వేడి బయిటకెళ్తుంది.

**తీర్థం, ప్రసాదం : –** దేవునికి నివేదన చేసిన పంచామృతాలు, నీళ్ళే తీర్థం. నివేదన చేసిన పదార్థాలే ప్రసాదం. ప్రసాదం అందరి కోసమే. దేవుడికి అర్పించి మనం తినడం అన్నమాట. ఇంట్లో జరిగే ప్రతి శుభకార్యానికి, కొంత ధాన్యం దేవుడికి తీసిపెట్టి గుళ్ళో ఇచ్చేవారు. తీర్థానికి వెళ్ళడం అంటారు. అలా తీసుకెళ్ళినబియ్యం దేవునికి ఇచ్చి, రెండు రోజులు సేవ చేసి వెళ్ళేవారు.

దేవునికిచ్చి ఆయన స్వీకరించగా మిగిలిన పదార్థాలు, ప్రసాదంగా మనం తింటే మనకు మంచిదని తెలుసుకోవాలి.

దేవాలయంలో దేవునికే గాని ఇతరులకు నమస్కారం చేయకూడదు. దేవాలయంలో కాళ్ళు చాపుకుని కూర్చో కూడదు. పడుకోకూడదు. చెత్త వేయకూడదు. నిశ్శబ్దంగా ఉండాలి. దేవునికబుర్లు తప్ప ఇతరవి మాట్లాడకూడదు. సెల్‌ఫోన్ నిషిద్ధం.

శుభ్రమైన బట్టలతో వెళ్ళాలి. గోత్ర నామాలు చెప్పి పూజారి గారి చేత పూజ చేయించుకోవాలి. గర్భగుడిలోకి వెళ్ళకూడదు. ప్రాణప్రతిష్ఠ చేసిన విగ్రహాలను తాకకూడదు.

**దేవాలయం ఒక గ్రంథాలయం : –** దేవాలయంలో పుస్తకాలు ఎన్నో ఉంటాయి. ముఖ్యంగా పురాణగాథలు. అందరూ చదువుకుని దేవాలయ ప్రాంగణంలో భక్తి తత్పరులై సత్కాలక్షేపం చెయ్యాలి.

**దేవాలయం ఒక ప్రసూతి కేంద్రం : –** ఒక మంత్రసాని ఎప్పుడూ ఉంటుంది. ఎవరైనా (ఇళ్ళలో) ప్రసవ సమయంలో ఉంటే, ఆనాడు డాక్టర్లు తక్కువ కాబట్టి మంత్రసానికోసం గుడికి కబురుచేసి, ఇంటికి రప్పించుకునే వారు. ఆసుపత్రి అవసరం లేక మంత్రసాని సహాయంతో సులువుగా ప్రసవం జరిగేది. ఆ విధంగా గుడిని ప్రసూతి కేంద్రం అనేవారు.

**దేవాలయం ఒక అన్నసత్రం : –** దేవాలయంలో ప్రసాదాలు ఇస్తారు. ప్రతీ దేవాలయానికీ మడులు, మాన్యాలు ఉంటాయి. దానిపై వచ్చే ఆదాయంతో నిరంతర అన్నదానాలు ప్రసాదాల రూపంలో చేస్తారు. ఆకలితో అలమటించే వారికి అన్నంపెట్టడం మనసంస్కృతి. దేవాలయాలు దీనిని నిర్వర్తిస్తాయి.

**దేవాలయం ఒక ధర్మసత్రం : –** ధర్మసత్రం అనడంలోనే ఉంది ఉచితంగా ఇస్తారని. అనాధలకు, ఆకలితోఉన్నవారికి ధర్మసత్రాలు ప్రతి ఊరిలోను ఉండేవి. ఆలయాలు ఆ పనికి పూనుకునేవి. ఇప్పుడు కూడా ఆలయాల్లో ఉచితంగాభోజనాలు పెట్టడం మనకి తెలుసు. ఆకలితో ఉన్న వారికి ఉచితంగా భోజనాలు పెట్టడం మన సంప్రదాయం. అన్నదానానికి మించిన దానం లేదు.

**దేవాలయం ఒక అనాధ నిలయం : –** మనందరికీ దేవుడే దిక్కు. అనాధలకు, అభాగ్యులకు, దిక్కు, మొక్కు లేని వారికి దేవాలయాలే దిక్కుగా ఉండేవి. ప్రేమతో అభిమానంతో ఈ పనులు జరగాలి. అన్ని దేవాలయాలు ఈ పనికి పూనుకోవాలి.

**దేవాలయం ఒక విద్యాలయం : –** పిల్లలకు విద్యాభ్యాసం చేయడం దేవాలయాల్లోనే జరిగేది. ఇప్పటికీ బాసర, అన్నవరం వంటి క్షేత్రాల్లో విద్యాభ్యాసం చేయడం

మనకుపరిపాటే. సంప్రదాయకళలు సంగీతం, సాహిత్యం, నాట్యం, శిల్పం, చిత్రలేఖనం, యోగాభ్యాసాలకు దేవాలయాలే పూనుకొని శిక్షణఇవ్వచ్చు.

**దేవాలయం ఒక వైద్య శిబిరం : -** దేవాలయాలలోని పూజారులే వైద్యులుగా ఆయుర్వేదం చదివే వారుగా ఉంటారు. గుడికివెళ్ళి తీర్థప్రసాదాలు స్వీకరిస్తే రోగాలు నయం కావడం అనేది మన నమ్మకం. శరీరానికి వచ్చేవి వ్యాధులు. వాటి నివారణ దేవాలయంలో జరుగుతాయి. అలాగే మనోవ్యాధిగ్రస్తులకు కూడా దేవాలయాలే శాంతిని కూరుస్తాయి.తులసి, బిల్వదళంతో అభిషేకం చేసిన తీర్థం తీసుకుంటే జబ్బులు తగ్గిపోతాయి. దేవాలయంలోని రావి, విసిరి, వేప, మారేడు మొదలగు చెట్లపై నుండి వీచేగాలులు రోగాలను నయంచేస్తాయి. దేవాలయాలు జ్యోతిషాలయాలు. పూజారులు ముహూర్తాలు చెప్పడంతో పాటు, జ్యోతిషం కూడా చెప్పి మనోవ్యథలను తగ్గించడం కలదు.

**దేవాలయం ఒక న్యాయ క్షేత్రం : -** దేవుని ఎదుట ప్రమాణం చేసి చెప్పడం, పూజారుల సమక్షంలో ఒప్పందాలు అనేక కేసులను పరిష్కరించేవి. అక్కడ పరిష్కారం కాకపోతే ఉత్తరంరాసి కంచికి పంపేవారు. నేటికీ ఈవిధమైన పరిష్కారాలు చిత్తూరు జిల్లా కాణిపాకంలో కూడా జరుగుతున్నాయి. ఆధ్యాత్మ విద్యను ప్రచారం చేయడం దేవాలయాలకు ప్రత్యేక స్థానం.ప్రసంగాలు, కీర్తనలు, భజనలు, హరికథ, బుర్రకథలు ఆలయాల్లోనే జరిగేవి. సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేవి సప్త సంతానాలు. 1. తటాకం, 2. దేవాలయం, 3. నిధినిక్షేపాలు, 4. అగ్రహారాలు, 5. ప్రబంధాలు, 6. వన నిర్మాణం, 7. సంతానం. సప్త సంతానాన్ని పోషించడం సమాజం శ్రేయస్సు కోసమే. ఆలయనిర్మాణం పుణ్యకార్యం. అహంకారం, మమకారాలు తొలగించేదే గుడి. గుడి ఆధ్యాత్మిక సంస్కారాన్ని నేర్పిస్తుంది. మనలోని దుర్గుణాలను పోగొట్టుకోవడానికి గుడికి వెళ్ళాలి. ఒక వ్యక్తిని సజ్జనునిగా మారుస్తాయి దేవాలయాలు. అక్కడ మానవీయతకు బోధించే ధర్మప్రబోధం జరుగుతుంది. అది మనిషి అంతరంగాన్ని బాగుచేసి మంచిప్రవర్తన, నడవడికి దారితీస్తుంది.

ఇంట్లో చేసే పూజలు మన కోసమే అయితే, గుళ్ళో చేసే పూజలు**'సర్వేజనా సుఖినోభవంతు"** అందరి కోసం. పరహితాన్ని కోరుకోవడం ఆలయాల ఆశయం.

పురాణాలు, హరికథలు, బుర్రకథలు, భజనలు, సత్సంగాలు నిర్వహిస్తారు దేవాలయం వారు. దేవాలయాలు మనకు ఇతిహాసిక, చారిత్రిక విషయాలు గుర్తు చేస్తాయి. మానవ జన్మను ప్రసాదించి, మనలనందరినీ కాపాడుతున్న భగవంతుడి నివాసం గుడి. అందుకే గుడికి వెళ్ళాలి. ఆయనకు కృతజ్ఞతలు తెలపాలి.

**దేవాలయాలలో అనుసరించవలసిన విధి విధానాలు : -**

1. అర్చకులు సూర్యదయానికి ముందే గుడి తలుపులు తెరవాలి.
2. భక్తులు విగ్రహాలను తాకరాదు - అని బోర్డు పెట్టాలి.
3. కానుకలు హుండీలో వేయవలయును - అని బోర్డు పెట్టవలెను.
4. ఆవు పెరుగు, ఆవు నెయ్యి, ఆవు పాలు మాత్రమే అభిషేకం చేయవలెను.
5. గర్భాలయంలోకి భక్తులు ప్రవేశించరాదు.
6. నియమించిన అర్చకులు మాత్రమే గర్భాలయంలోకి వెళ్ళవలెను.
7. భక్తుల గోత్రనామాలతో అర్చన, అభిషేకం చేయాలి.
8. ఆలయ ప్రాంగణంలో సెల్‌ఫోను వాడరాదు. దేవాలయానికి బయిట వాటికి కేటాయించిన స్థలంలో చెప్పులు వదలాలి.
9. ఆలయమునకు సంబంధించిన పూజాసామగ్రి దుకాణాలు ఉండరాదు.
10. అర్చకులు గోష్పాదమంత శిఖను కలిగి ఉండవలెను. క్రాఫ్‌లు నిషేధము.
11. అర్చకులు పట్టు ధోవతి, ధావళి ఉన్ని వస్త్రాలను, చెవి పోగులు ధరించవలెను.
12. భక్తులు వీబూధి, కుంకుమ ధరించాలి.
13. భక్తి తప్ప ఇతర మాటలు దేవాలయ ప్రాంగణంలో నిషిద్ధం.
14. అర్చకులు దేవాలయమునకు రాకముందే గాయత్రి, సంధ్యావందనము పూర్తి చేసుకొనవలెను.
15. భక్తులకు నియమ నిబంధనలను అర్చకులు బోధించవలెను.
16. టిక్కట్లు అమ్మిన పైకము అదే రోజున బ్యాంకులో జమ చేయవలెను.
17. అర్చకులు సమయమును పాటించవలెను. ఉ.6.00 నుండి 12.30 ని. వరకు మరల సా॥ 6.00 నుండి 8.30 ని. వరకు
18. దేవాలయ ప్రాంగణంలో ఫొటోలు తీయరాదు.
19. కాళ్ళు, చేతులు కడుగుకొని దేవాలయంలో ప్రవేశించవలెను.
20. దేవాలయ ప్రాంగణమున పరిశుభ్రత, నిశ్శబ్దము పాటించవలెను. భక్తులు క్యూలో దర్శనం చేసుకొని తీర్థ, ప్రసాదాలు తీసుకొని, వ్యర్థాలకు డస్ట్‌బిన్‌ను వాడవలెను.
21. దేవతా విగ్రహాలకు ఎదురుగా నిలబడరాదు. ప్రక్కగా నివబడాలి. ప్రదక్షిణం కూడా అంతే.
22. అర్చకులు, భక్తులు పవిత్రతను కాపాడాలి. లుంగీ ధరించి దేవాలయమునకు రాకూడదు. చొక్కా, బనీను వేసుకోరాదు.

23. ప్రతీ ఆలయంలోనూ కనీసం ఒక గోవునైనా పెంచాలి. గోరక్షణ శ్రమగా భావించరాదు. గోమాత గురించిన భక్తి జనంలో కలిగేలా చేయాలి.
24. దేవాలయాల్లో భోజనాలు చేయరాదు. నిద్రించరాదు.
25. ధ్వజ స్థంభం నుండి మొదలు పెట్టి మూడుసార్లు ప్రదక్షిణ చేయాలి.

నియమాలు పాటించకుండా గుడికి వెళ్ళి పాపాన్ని పొందకూడదు.

**పరోపకారం : –** భారతీయ ధర్మం. ఇతరులకు ఉపకారంచేస్తే పుణ్యం. "అపకారికి ఉపకారము ....." అపకారం చేసిన వారికైనా ఉపకారం చేయడం మన ధర్మం. ఎవరికైనా మనం అపకారం చేస్తే మహాపాపం.

మనం ఎవరికైనా ఉపకారంచేస్తే అది భగవంతుడు గ్రహించి, మనం ఆపదలో ఉన్నప్పుడు మనకు సహాయం చేయమని ఎవరినో పంపిస్తాడు.

**దైవభక్తి–దేశభక్తి : –** దైవభక్తి ఎంత ముఖ్యమో, దేశభక్తి అంత ముఖ్యమని పెద్దలు పిల్లలకు నేర్పించాలి. సమాజాన్ని, దేశాన్ని ప్రేమించడం పిల్లలకు అలవాటు కావాలి. జాతీయసేవా కార్యక్రమాలు ఎన్.సి.సి వంటి వాటికి పెద్దలు ప్రోత్సహించాలి.

**పండుగలు : –**

ఒక్కొక్క పండుగకు, ఒక్కొక్క దేవునికి కృతజ్ఞతలు చెప్పుకోవడం దీని పరమార్థం. అందరు కలసి మెలసి జీవించడం, అందరి బాగు కోరడం, పూర్వీకులను గుర్తుతెచ్చుకొని మసలుకోవడం జరుగుతుంది. ఇందులో సమాజశ్రేయస్సు కూడా ఉంది.

పుట్టిన రోజున దీపాలు వెలిగించి, పెద్దలకు తాంబూలాలు ఇచ్చి ఆశీర్వచనం పొందడం మన సంప్రదాయం. ఋతువులకు తగినట్లు పండుగల్లో పిండివంటలు చేసుకొని మనం ఆరోగ్యాన్ని కాపాడుకోవడం వల్ల సమాజం ఆరోగ్యంగా ఉంటుంది. పండుగను వేడుక, ఉత్సవం, పబ్బము, పర్వము అని కూడా అంటారు. చిన్న తేడా ఉంటుంది. పబ్బం అంటే పండుగ రోజున చేసే భోజనం అని, అతిథి సత్కారమనీ కూడా అంటారు. ఒక సందర్భంగా నలుగురు కలసి ఆనందంగా గడిపే రోజును పండుగ అంటారు. పండుగలు సంస్కృతి, సంప్రదాయాలను పెంచుకోవడం కోసమే. వివిధ మతాలకు, వివిధ పండుగలు సహజంగా ఉంటాయి. మంచిని ప్రోత్సహించేవి, చెడును దూరం చేసేవి పండుగలు. పండుగలు మన మానసిక, ఆధ్యాత్మిక పరుధులు దాటి మోక్ష సాధనకు కూడా ఉపయోగిస్తాయి. పండుగలు అన్నింటిలోను ఆధ్యాత్మిక దృష్టి కనబడుతుంది. పండుగలద్వారా సుఖం, ఆనందం, ఆరోగ్యం, శాంతిని పొందవచ్చు. హిందూ ధర్మాన్ని నిలుపుతాయి. అందరూ సుఖంగా ఉండాలనే మన

ఆకాంక్షే హిందూ ధర్మానికి పునాది.

**సంక్రాంతి, భోగి పండుగలు : –** పండుగల్లో పెద్ద పండుగ సంక్రాంతి. కొత్తగా ధాన్యం ఇంటికొచ్చే శుభసమయం. భోగినాడు ఉదయాన్నే గోమయంతో చేసిన పిడకలతో చలిమంటలు వేసుకొని, పాతసామగ్రిని తగులబెట్టి, కొత్త జీవితానికి శ్రీకారం చుడతారు. గోమయంతో చేసిన పిడకలతో మంటలు వేస్తే వాతావరణం శుభ్రపడుతుంది. కొత్తగావచ్చిన బియ్యంతో పొంగలివండి ఇంద్రుడికినైవేద్యం పెడతారు. పెసరపప్పు, నెయ్యి, పసుపుతో వండిన అన్నాన్ని పులగం లేదా పొంగలి అంటారు. గొబ్బిళ్ళకు పూజచేసి, భోగిపళ్ళు పోసి, పిల్లలకు దిష్టితీస్తారు. కొత్త బట్టలు కట్టుకొని పెద్దలఆశీస్సులు పొందుతారు. దక్షిణాయణం ముగిసి ఉత్తరాయణం వస్తుందీరోజున.

**కనుమ : –** అమృతాన్ని మనకు అందివ్వాలని తాను గోరూపాన్ని ధరించి, అమృత శక్తిని బ్రహ్మ గోవుపొదుగులో వుంచాడు. ఆవుపాలు మానవులకు మంచి పోషకాహారం. మనకు పాలిచ్చేతల్లి ఆవు. అందుకే గోమత అన్నారు. గోవును పూజిస్తే బ్రహ్మను, తల్లిదండ్రులను పూజించిన ఫలితం వస్తుంది. గోవు పూజ కోసం కనుమ పండుగ ఏర్పాటయింది. పొలందున్నే ఎద్దులవల్లనే ధాన్యం మనకు లబిస్తున్నాయి. అందుకే గో సంతానానికి కృతజ్ఞత తెలపాలి.

**శమీపూజ : –** 'శమి' అంటే దోషాలను పోగొట్టేదని అర్థం. జమ్మి, శివా అనే పేరు కూడా ఉంది. అజ్ఞాతవాసంలో పాండవులు అస్త్రాలను శమీవృక్షంపై ఉంచారు. అందుకే విజయంపొందారు. అందుకే శమీవృక్షానికి పూజచేసి, ప్రదక్షిణచేసి, ఆకులనుతాకేసంప్రదాయం మనం పాటిస్తున్నాం. శీతముతగ్గి, ఉష్ణశక్తి పెరుగుతుంది. మనస్సు ప్రశాంతత కోసం శరీరంలోని విషక్రిములు నశిస్తాయని శమీవృక్షం ప్రదక్షిణలు చేస్తారు.

మకర సంక్రాంతి చాలా గొప్పది. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన నాటినుండి సంక్రాంతినెల ప్రారంభమవుతుంది. మకరసంక్రమణం రోజున మకరసంక్రాంతి వ్రతం కూడా చేసుకుంటారు. ఆహారపదార్థాలను గృహస్థులు మూడు పాత్రల్లో నింపి బ్రాహ్మణులకు దానం చేస్తారు. యమ, రుద్ర, ధర్మ దేవతల ప్రీతి కోసం ఇలా చేస్తారు.

సంక్రాంతి మూడవరోజు కనుమపండుగ. ఆ రోజు మనకు ఎంతో సహాయ పడే గోవులు, ఎద్దులు, మొదలగు వాటిని కడిగి, గోశాలలను శుభ్రం చేసి పూజ చేసి పొంగలి వండి నైవేద్యం పెట్టి వ్యవసాయ పనిముట్లు నాగలి, పార, గునపం

వంటి వాటిని పూజించి నైవేద్యం పెట్టి పొంగలిని పొలాల్లో చల్లుతారు. కనుమనాడు ఊరి పొలిమేర దాటరు. పశువులకు పూజచేసి ఉరేగిస్తారు. అందరికీ ధాన్యం పంచి పెడతారు. నాలుగవ రోజు **ముక్కనుమ** అని కొందరు చేస్తారు. పంటలకు సహకరించే గోవులను, ఎద్దులను పూజించడం, నదీతీరాలకు వెళ్ళి వనభోజనాలు చేసుకొని తింటారు. గౌరీవ్రతాలుకూడా చేస్తారు.

ఉత్తరాయణ పుణ్యకాలం అని ఉత్తరాయణంలో మరణించిన వారు స్వర్గానికి వెళ్తారని అంటారు. ఉత్తరాయణం రాగానే పితృదేవతలకు పిండ ప్రదానాలు చేస్తారు. ఉత్తరాయణంలో (దేవతలకు పగలు) యజ్ఞయాగాదులు, పూజలు చేస్తే దక్షిణాయణంలో చేసినపాపాలుపోతాయనిచెబుతారు.

ఆధ్యాత్మిక చింతనతో జరుపుకోవలసిన పండుగలు, పబ్బాలు, వేడుకలు, ఉత్సవాలు, పర్వదినాలను అతిశయంగా, జరుపుకోవడంతో భక్తి భావన లోపిస్తుంది. పిల్లలకు అవే అలవాటు అవుతున్నాయి. దాని వల్లనే మనం ప్రకృతి నాశనానికి కారణం అవుతున్నాం. మనపతనానికి మనమేకారణం అవుతున్నాం. ప్రకృతిని నిందుస్తున్నాం. ధర్మాన్ని పాటించడం లేదు.

**మహాశివరాత్రి : –** మహాశివుని యొక్క రాత్రి. శివుడులింగరూపంలో అవతరించిన రాత్రి శివుడుబ్రహ్మానంద స్వరూపుడు. శివ అంటే మంగళం, శుభం, కైవల్యం అనే అర్థాలున్నాయి. ఇవన్నీభక్తులకుఇస్తాడు. అందుకే మహాశివరాత్రి గొప్పది. ప్రతీ నెలలో వచ్చే దాన్ని మాసశివరాత్రి అంటారు.

(శ్రీమన్నారాయణుడు శ్వేత వరాహరూపం ధరించిన వాడు) ఈ సన్నివేశం 18 కల్పాలలో, ఈశాన్యకల్పంలో జరిగింది. అందుకే ఈ కల్పానికి శ్వేత వరాహకల్పం అనే పేరు వచ్చింది.

మాఘ బహుళ, చతుర్దశి నాటి అర్ధరాత్రి వేళ 'మహాశివరాత్రి' అంటారు. అజ్ఞానమనేచీకటిని పోగొట్టి జ్ఞానమనేకాంతిని ప్రసరింపజేయడమే, శివుడు తేజోరూపంలో ఆవిర్భవించడంలోని విశిష్ఠత.

ఉపవాసం అంటే ఆహారం తినకుండా ఉండడం అనే అర్థం కాదు. ఆహారం అంటే మనస్సుతో, బుద్ధితో, ఇంద్రియాలతో స్వీకరించబడేది అని అర్థం. శరీరం, మనస్సు, బుద్ధి, ఇంద్రియాలు భగవంతుని సన్నిధానంలో ఉంచడం ఉపవాసంగా భావించాలి.

జాగరణ అంటే నిద్రమాని భజన, కథా శ్రవణంతో మేల్కొనడమే.

శివరాత్రి భుక్తి, ముక్తి రెండూ సమకూర్చే పరమమంత్రం – శివుడు

హాలాహలం మ్రింగి, లోకాలకు మంగళం చేకూర్చిన రాత్రి ఇది. కనుక శివరాత్రి ఎవరి అవకాశాన్ని బట్టి వారు ఇంట్లో గాని, శివాలయంలో గాని తప్పక పూజించాలి. శివరాత్రి మహాపుణ్యప్రదం కనుకనే జన్మానికో శివరాత్రి అంటారు.

మాఘమాసం బహుళ చతుర్ధశినాడు జీవాత్మ శివునికి సమీపంలోఉంటాడు. చతుర్ధశి నుండి అమావాస్య స్థితి, శివైక్యస్థితి సిద్దిస్తుంది. అర్ధరాత్రి లింగోద్భవ కాలం అంటే అదే. ఇదే మహా శివరాత్రి.

**ఉగాది : –** యుగానికి ఆది. సంవత్సరానికి మొదలు. ఇది ప్రకృతిరుచులను రుచిచూస్తూ కాలాన్నిగౌరవిస్తూ జరుపుకునే పండుగ. (వసంత) ఋతువుల్లో మొదటిది. చైత్రమాసం మాసాల్లో మొదటిది. శుక్లపక్షం పక్షాల్లో మొదటిది. పాడ్యమి తిథుల్లోమొదటిది. ఐదు ఆదులు కలిసినది ఉగాది.

తలంటు (తైలాభ్యంగనం) నిత్యం పోసుకోవాలని శాస్త్రం. దీనివల్ల శరీరం శుభ్రపడుతుంది. ఉగాదినాడు తప్పక తలంటు పోసుకోవాలి. తర్వాత పూజా కార్యక్రమాలు అవ్వగానే, ఉగాది పచ్చడిచేసి దేవునికి నివేదనచేసి మనం తినాలి. తీపి, పులుపు, వగరు, చేదు, ఉప్పు, కారం, ఆరురుచులు కలిపితినాలి. కొత్త బెల్లం, కొత్త చింతపండు, మామిడిపిందె, వేపపువ్వు, ఉప్పు, (కారం) పచ్చి మిరపకాయలతో చేస్తారు. ఇవన్నీ అన్ని భావాలకు ప్రతీకగా చెప్పుకుంటాం. ఆయుర్వేదశాస్త్రం ప్రకారం కూడా ఇవి శరీరానికి మంచి చేస్తాయి.

తర్వాత పంచాంగ శ్రవణం. తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు పంచాంగంలోని భాగాలు. వీటి గురించి ఉగాదిరోజున తప్పక తెలుసుకోవాలి. ఆసంవత్సరంలో స్థితిగతులు తెలుసుకోవాలి. ఆసంవత్సరంలో మనం చూడవలసిన జయాపజయాలు, ఆదాయ, వ్యయాలుముందుగా తెలుసుకుంటే జాగ్రత్త పడవచ్చుననే అభిప్రాయం. ఇంట్లోనే కాకుండాసమాజంలో మనం సాంస్కృతిక కార్యక్రమాలు, కవిసమ్మేళనాలు నిర్వహిస్తూ ఉంటాం.

**శ్రీరామ నవమి : –** చైత్రశుద్ధనవమిరోజున జన్మించాడు శ్రీమహావిష్ణువు. దశరథునికి రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నునిగా జన్మించారు. మానవ ధర్మాలను ఆచరించి మార్గదర్శకులయ్యారు. సీత పాతివ్రత్యానికి, రాముడు ధర్మానికి, సత్య సంధతకూ, ఏకపత్నీవ్రత దీక్షకు కట్టుబడి నిర్వర్తించారు. శ్రీరాముడి చరిత్ర ధర్మబద్ధమై ఎల్లకాలం ఉంటుంది. రాముడు మానవ జాతికే ఆదర్శమూర్తి.

భారతీయులందరూ శ్రీరామనవమినాడు, సీతారామకల్యాణం చేయడం ఆచరణలో ఉంది. భద్రాచలంలో బ్రహ్మాండంగా ప్రభుత్వ నిర్వహణలో కళ్యాణం

వైభవంగా జరుగుతుంది. బెల్లంపానకం, వడపప్పు నివేదన చేసి ప్రసాదంగా స్వీకరిస్తారు. నవమినాడు శ్రీమహావిష్ణువు రామావతారంలో మానవుడిగా జన్మించాడు. ఆరోజున అన్నసంతర్పణ చేస్తారు. వసంతనవరాత్రులను నిర్వహిస్తారు. శ్రీ రామాయణపారాయణం, భజనలు, పూజలుచేసి సీతాకళ్యాణం చేస్తారు. ఈరోజున రామకోటి రాయడం ప్రారంభించి మళ్ళీ ఈ రోజుకు పూర్తి చేయాలని వ్రతం ప్రారంభిస్తారు. శ్రీరామజయంతి ఆచరణకు పునర్వసుతో కూడిన నవమి శ్రేష్ఠం. అభిజిత్ లగ్నంలో (మధ్యాహ్నం 12 గం॥లకు) వివాహం చేస్తారు.

శ్రీరాముణ్ణి పురుషోత్తముడిగా, పరమాత్మగా భావిస్తారు. అలాంటి వాళ్ళను రక్షిస్తాడు. రామశబ్దం పలికినా, 'మర' శబ్దం పలికినా కూడా రాముడు మన సకల పాపాలను హరించి వేస్తాడు. శ్రీరాముడు ఇచ్చిన దివ్య సందేశాన్ని మన ప్రవర్తనలో ఉపయోగించుకోవాలి. శివుడు కూడా రామనామాన్ని జపిస్తాడు. శివ కేశవులకు భేదం లేదని ఋజువు చేశారు. రామ మంత్రం తారకమంత్రంగా పేరు పొందింది.

**వినాయకచవితి : -** గణపతి నవరాత్రులు ఆచరిస్తాం. పూజల్లో దేశభక్తి కలగాలని దీనిని ఉద్దేశించి ప్రవేశపెట్టారు. విద్యకు ఆటంకాలు కలుగకుండా, మట్టి వినాయకుణ్ణి / గోమయంతో చేసిన వినాయకుణ్ణి పూజిస్తాం. వినాయకునికి ఉండ్రాళ్ళు, కుడుములు, పాయసం వంటి పిండివంటలనుచేసి నివేదనచేసి మనం తింటాం.

ఏ పత్రి అయినా ఆయనకు ఇష్టమే. అందుకే పత్రి తెచ్చి పూలతో కలిపి ఆయనకు పూజ చేస్తాం. పాలవెల్లికట్టి, గొడుగుపెట్టి, వినాయకుణ్ణి ప్రతిష్ఠించి వేడుక చేస్తాం. ఆ రోజున తొమ్మిది వినాయక విగ్రహాలను (పూజించిన) దర్శనం చేసుకోవాలని ఆచారం. ఆ మట్టి బొమ్మలు 9 రోజులు పూజ అయిన తర్వాత నిమజ్జనం చేయడం ఆనవాయతి. లేదా పంట పొలాల్లో, గాదె (ధాన్యం దాచుకునే) ఆ మట్టిని వేసి బాగా పంటలుపండాలనీ, దేశం బాగుండాలని సంకల్పం. ఆ రోజు రాత్రి చంద్రుణ్ణి చూడకూడదనే కథ కూడా ఉంది. నీలాపనిందలు కలుగుతాయని శాస్త్రం. వినాయక పూజచేసి కథవిని, అక్షింతలు తలపైవేసుకుంటే అటువంటి అనర్థాలు కలగవని విశ్వాసం. ఇంట్లో చేసుకునే ఈ పూజను ఇప్పుడు ప్రతీ వీధిలోనూ, అపార్ట్‌మెంట్స్‌లోనూ సామూహికంగా చేసుకుని నవరాత్రులు జరిపి, నిమజ్జనం చేయడం పరిపాటి అయింది.

**వినాయకుడు : -**

**శ్లో॥ అగజానన పద్మార్కం గజానన మహర్నిశమ్**
**అనేకదంతం భక్తానామ్ ఏకదంత ముపాస్మహే॥**

ఒకసారి పరశురామునితో యుద్ధం చేసినప్పుడు ఒకదంతంపోయింది. దాంతో వినాయకుడు ఏకదంతుడయ్యాడు.

వ్యాసుడు చెప్పగా వినాయకుడు రాసిన గ్రంథమే మహాభారతం. వినాయకునికి 32 రకాల గణపతిమూర్తులు ఉన్నాయి. కర్నాటకలోని నంజంగూడులో శివాలయ ప్రాకారంపై గుర్తులున్నాయి.

శివపురాణంలో వినాయకునికి సిద్ధి, బుద్ధి అనే భార్యలు ఉన్నారని చెప్పబడింది. సిద్ధి, బుద్ధి వినాయకుని శక్తులు. వాటిని భరిస్తాడుకాబట్టి భర్తఅయ్యాడు. వినాయకునికి లడ్లు, చెరకు, అరటిపండ్లు, వెలగ, నేరేడు, కొబ్బరి, గారెలుచాలాఇష్టం. గరికతో పూజచేస్తే ఆయనకు ఆనందం. 21 రకాల పత్రాలూ ఓషధీ గుణాలు కలవే. అందుకే వాతావరణంలోని కాలుష్యాన్ని నివారిస్తాయి. ఏ దేవతను పూజ చేసినా, మొదట్లో గణాధిపతిని పూజించాలి. లేకపోతే విఘ్నాలు కలుగుతాయి. కొబ్బరినూనెతో దీపారాధన శ్రేష్ఠం.

జావా, సయామ్, జపాన్, కంబోడియా, చైనా, టిబెట్‌లతో బాటు మన దేశంలోనే కాక విదేశాల్లో కూడా గణపతి ఆరాధన జరుగుతుందని తెలుస్తోంది.

**దసరా : –** దసరాఅంటే పదిజన్మలపాపాలను హరించేది అనిఅర్థం. పది పగళ్ళు జరుపుకునే పండుగ. ఆశ్వీయుజ శుద్ధపాడ్యమి మొదలు దశమివరకు జరుపుకుంటారు. దసరా పండుగ దేశమంతా వైభవంగా జరుపుకుంటారు. దుర్గాదేవి పేరున అన్ని శక్తి ఆలయాల్లోనూ నవరాత్రి ఆరాధనలు జరిపి విజయదశమితో ముగిస్తారు.

మొదటిమూడురోజులు దుర్గపూజ, తరువాతి మూడురోజులు మహాలక్ష్మిపూజ, చివరిమూడురోజులు సరస్వతి పూజ చేస్తారు. ఆశ్వీయుజ మూలనక్షత్రంసప్తమినాడు సరస్వతి జన్మించిందని ఆనాడు సరస్వతి పూజ చేస్తారు. చదువుల తల్లిగా ఆమెను ఆరాధిస్తారు. ఆశ్వీయుజఅష్టమి దుర్గాష్టమి. ఆరోజు మహిషాసురమర్ధిని రూపంలో దుర్గాదేవిని పూజిస్తారు. దుర్గుడనే రాక్షసిని సంహరించడం చేత ఆమెను స్త్రీశక్తిగా, దుర్గామాత అన్నారు. మహార్నవమి. ఆశ్వీయుజ శుద్ధనవమిని మహార్నవమి అంటారు. నవరాత్రుల్లో చివరి రోజు. భారతంలో అర్జునుడు నవమినాడు జమ్మిచెట్టు మీద ఆయుధాలను పూజించాడని ప్రతీతి. అందుకే ఆనాడు ఆయుధపూజ చేయడం జరుగుతుంది. "ఆశ్వీయుజ

శుద్ధ దశమి విజయదశమి" అంటారు.

ఉత్తర గోగ్రహణంలో కౌరవులపై అర్జనుడు ఆశ్వీయుజశుద్ధదశమినాడు విజయం సాధించాడు. అందుకే విజయదశమి అన్నారు. అన్ని పండుగల లాగానే ఉదయం లేచి తలంటుకుని,నూతన వస్త్రాలను ధరించి బంధుమిత్రులతో విందుభోజనాలు చేయడం జరుగుతుంది. బూర్లు, బొబ్బట్లుచేసి అమ్మవారికి నివేదన చేస్తారు.

**శ్లో॥ శమీశమయతే పాపం శమీ శత్రునాశనీ**
**అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శనీ॥**

శమీపూజచేసి శమీపత్రాలిచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం ఆనవాయితి. పితృ దేవతలకు పిండ ప్రదానం చేయడం మంచిది. ఆ రోజున ఏపనిప్రారంభించినా విజయం పొందుతారని ప్రతీతి.

దుర్గాదేవి, తదితర దేవతల బొమ్మలు పెట్టడం, పిల్లలు బొమ్మల కొలువు నిర్వహించి, శనగలు వాయనంగా ఇచ్చి ఇరుగుపొరుగు వారిని కలుస్తారు.

జాతీయనాయకులు, జంతులోకం వంటి బొమ్మలుపెట్టడంవల్ల పిల్లల్లో జాతీయభావం, జంతువులపై ప్రేమాభి మానాలు కలిగి సమాజంలో ఒక అవగాహన పెరుగుతుంది. దసరా వేషాలు అంటే పులివేషం, గంగిరెద్దు వేషం, పిల్లలకు వేషం వేయడం కద్దు.

**దీపావళి : -** పెద్దలు, పిన్నలు ఆనందంగా జరుపుకునే పండుగ. ఆశ్వీయుజబహుళచతుర్దశి నరకచతుర్దశిగా, అమావాస్య దీపావళిగా, పాడ్యమి బలిపాడ్యమిగా మూడు రోజుల పండుగగా నిర్వహిస్తారు.

చతుర్దశినాడు అభ్యంగనస్నానం చేయాలి. యమదీపాన్ని పెట్టడం దీపదానం చేయాలి. మినుపగుండ్లతో పదార్థాలు చేసుకోవాలి. ఇళ్ళల్లో, దేవాలయాల్లో దీపాలు వెలిగించాలి. అమావాస్య నాడు సాయంకాలం దీపాలు పెట్టి పిల్లల చేత దివిటీలు వెలిగిస్తారు. లక్ష్మీపూజ చేయాలి. గోశాలల్లో దీపాలు వెలిగించాలి. నూతన వస్త్రాలు ధరించాలి. దరిద్ర దేవతలను తప్పెట్లతో తరమాలి. అన్నదానం చేయాలి. పాడ్యమి నాడు గోవర్ధన పూజ చేయడం, ఆవుల్ని అలంకరించి పూజించాలి. విదియనాడు భాతృద్వితీయ అంటారు. చెల్లెలి ఇంట భోజనం చేయాలి. అన్నలకు చెల్లెండ్రు వస్త్రాలను, అభరణాలను కానుకగా ఇవ్వాలి. యమునాదేవి తన సోదరుడు యమునికి విందుభోజనం పెట్టిందని పెద్దలు చెబుతారు. ఒక రాక్షసుడు నరకుని మరణం రోజు, ఆనందమైన పండుగగా జరుపుకుంటాం. ఇదే నరకచతుర్ధశి విశిష్ఠత.

దీపావళిపండుగను కాశ్మీర్ నుంచి కన్యాకుమారివరకు జరుపుకుంటారు.

**శ్లో॥ దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమో-పహమ్**
**దీపేన సాధ్యతే సర్వం సంధ్యాదీప నమోస్తుతే॥**

దీపం జ్ఞానానికి, చీకటి అజ్ఞానానికి సంకేతం. దీపావళి అంటే దీపముల వరుస అని అర్థం.

మహావిష్ణువు బలిచక్రవర్తిని పాతాళానికి అణగ దొక్కిన రోజు. విక్రమార్కుడు చక్రవర్తిగా పట్టాభిషిక్తుడైన రోజు దీపావళి.

ఎంతో భారాన్ని మోసే భూమాత వేడిని భరించలేదు. కనుక ప్రమిదలో పెట్టే దీపాన్ని మరొక ప్రమిదలో ఉంచాలి. ఒంటిప్రమిద శుభప్రదం కాదు. ధనలక్ష్మీపూజ చేయడం, బాణాసంచావెలిగించడం చేయాలి. ఇది వాతావరణ కాలుష్య నివారణ కోసమే.

**అమ్మ ప్రేమ : –** అమ్మ లేకపోతే మనం లేము. తొమ్మిది నెలలు మోసి మనకు జన్మనిచ్చేది అమ్మ. మనల్ని కంటికి రెప్పలాగా కాపాడి, పాకీపని కూడా చేసి పాలిచ్చి, పెంచి పెద్ద వాళ్ళని చేస్తుంది. మన చదువు, ఆరోగ్యం, ఉద్యోగం అన్నింటి గురించి, మన అభివృద్ధి గురించి పాకులాడుతుంది. మనకు చిన్న గాయం తగిలితే అమ్మా! అంటాం. వెంటనే అమ్మ మన బాధను తన బాధగా భరించి మనకు సేవ చేస్తుంది. అమ్మ కంటే మనకు గొప్పదేదీ లేదు ఈ ప్రపంచంలో. ఈ తల్లీ పిల్లల సంబంధం విడదీయరానిది. భూమికన్నా గొప్పది అమ్మ. ప్రతీ ప్రసవం స్త్రీకి పునర్జన్మే. తను తినకపోయినా, పిల్లలకు పెడుతుంది. పిల్ల ఏడిస్తే తట్టుకోలేదు. జ్వరం వస్తే రాత్రింబవళ్ళు చాకిరీ చేస్తుంది.

ఉపవాసాలు చేసి పిల్లల కోసం మ్రొక్కుకుంటుంది. బిడ్డలోని లోపాలు తల్లికి కనిపించవు. 'ఊ' కొడితే ఉగ్గు గిన్నెలు, అడుగులు వేస్తే అరిసెలు, గడప దాటితే గారెలు, పలకరిస్తే చిలుకలు పంచి, పండుగగా చేస్తుంది అమ్మ. గురువుగా ఉండి తండ్రిని పరిచయం చేస్తుంది. అక్షరాలు నేర్పుతుంది. అడుగడుగునా మనకు అండగా ఉంటుంది. అందుకే **మాతృదేవోభవ** అంటారు.

తల్లి ఋణం ఎవ్వరూ తీర్చుకోలేరు, తీరేది కాదు. సాధ్యం కానిది. ఏ తల్లీ తన పిల్లలు భారంగా అనుకోదు. ఓర్పు, ప్రేమ, దయ, కరుణ అమ్మకు లక్షణాలు. గోవును గోమాత అంటాం. అమ్మ లేకపోతే తల్లి పాలకు ప్రత్యమ్నాయంగా ఆవు పాలు వాడతారు. వేదాల లాగ ప్రవర్తన, క్రమశిక్షణ నేర్పుతుంది అమ్మ. పుట్టింది మొదలు తల్లి మనల్ని ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమిస్తూ, మన అబివృద్ధి కోసం,

తమ పిల్లల క్షేమం కోసం పాటు పడుతూనే ప్రాణాలు వదులుతుంది. ఆడ,మగ తేడా లేక మనల్ని పోషించి పెద్ద వాళ్ళను చేస్తుంది. అందుకే మనం తల్లిని ఆదరించాలి, పోషించాలి. ప్రేమగా చూస్తూ ఆమె సంతోషంగా ఉండేలా చూసుకోవాలి. తల్లిదండ్రుల్ని గౌరవించడం మన కర్తవ్యం.

**తండ్రి : –** మొదటి గురువు తల్లి. రెండో గురువు తండ్రి. పెంచి పెద్ద చేసి విద్య నేర్పి, గురువులచే నేర్పించి సమాజంలో ఒక గుర్తింపు వచ్చే పౌరుడిగా తీర్చిదిద్దేది తండ్రి. పిల్లలకు మార్గదర్శి తండ్రి. తండ్రి ఇచ్చే ప్రోత్సాహం పిల్లలు జీవితంలో అభివృద్ధి తెచ్చి పెడుతుంది. పిల్లలు వివేకవంతులు కావాలని తండ్రి పాటుపడతాడు. తమ పిల్లలకు మంచి సంబంధాలుచూచి వివాహంచేసి తమకుటుంబానికి కీర్తి ప్రతిష్ఠలు తేవాలని పాటుపడతాడు. వృత్తి విద్యలైతే, తండ్రులే పిల్లలకు గురువులు. తన పుత్రులు తనకంటే గొప్ప వారిగానే ఉండాలని తండ్రి కోరుకుంటాడు.

తండ్రినిగౌరవించి, పెద్ద వయసులోని తండ్రిని పోషించి సంతోషపెట్టడం పిల్లల బాధ్యత. **పితృదేవోభవ** అంటారు.

**శ్లో॥ గురుఃబ్రహ్మ గురుఃవిష్ణుః గురుఃదేవో మహేశ్వరా**
**గురుఃసాక్షాత్ పరబ్రహ్మ తస్మైఃశ్రీ గురవే నమః॥**

**గురువు : –** విద్యార్థుల అర్హతలను బట్టి, యోగ్యతను బట్టి, ప్రవృత్తిని బట్టి, విద్యార్థులకు గురువులు విద్య నేర్పేవారు. వారి ఉద్యోగాలను నిర్ణయించేవారు. విద్యాభ్యాసం పూర్తి అయిన తర్వాత శిష్యులు గురువు గారికి దక్షిణ సమర్పించి సమాజంలోకి ప్రవేశించే వారు. జీవితంలో ముందుకెళ్ళే వారు, మార్గదర్శక సూత్రాలను బోధించేవారు, గురువులు.

గురువు మాటకు కట్టుబడి, గురువుకు సేవచేస్తూ విద్య నేర్చుకొని, అఖండ విజయాన్ని సాధించాలి శిష్యులు. గురువుకు మించిన శిష్యులని అనిపించుకోవాలి. రామకృష్ణ పరమహంస వంటి గురువులు తమ శిష్యుల ద్వారా ధర్మ, భక్తి, వైరాగ్యాలను ప్రచారం చేసి ధన్యులయ్యారు. సంగీతంలో త్యాగయ్య, అన్నమాచార్య వంటి వారు గురువులు. హరికథకు ఆదిభట్లునారాయణదాసు గురువు.

ఆంజనేయుడు సూర్యుని వెంట పరిగెడుతాడు. వేదాలను అభ్యసించాడు. **గురుభ్యోనమః**. విద్య అనే విత్తనాన్ని నాటేవాడు గురువు. జీవితాంతం శిష్యుని బాగు కోరువాడు గురువు.

ఏ సమాజంలో తల్లి, తండ్రి, గురువు, అతిథి గౌరవింపబడతారో ఆ సమాజంలోని 'నాగరికత' వ్యాపిస్తుంది. అభివృద్ధి చెంది అందరినీ కాపాడుతుంది.

గురువులను పోషించాలి. ఎక్కడచూచినా నమస్కరించాలి, గౌరవించాలి, సత్కరించాలి. వారి అడుగుజాడల్లో నడచి మంచి పేరు తెచ్చుకొని, గురువుల పరువు నిలబెట్టాలి.
**గురుభక్తి : –** గురువు తండ్రితో సమానం. విద్య నేర్పడానికి గురువు మార్గదర్శకుడు. గురువు లేని విద్య ఉపయోగపడదు. శిష్యులు గురువుకి పుత్రులు వంటివారు. గురువును సేవించాలి. సలహా పొందాలి. గురువు ఆజ్ఞ ప్రకారం చేయాలి. గురువుకు దక్షిణ ఇవ్వాలి.
**గురుశిష్యులు : –** శ్రీకృష్ణునికి గురువు సాందీపుడు. నిజంగా కృష్ణునికి గురువెందుకు? అయినా గురుముఖత నేర్చుకోవాలని ఆయన దగ్గర చేరాడు. శ్రీరామునికి బాల్యంలోనే బ్రహ్మభావన కలిగించినవాడు వశిష్ఠుడు. ఆయన శిష్యరికంలోనే రాముడు 'రామరాజ్యం' స్థాపించాడు. శ్రీరామునికి మరొక గురువు విశ్వామిత్రుడు. ఎన్నో అస్త్ర, బలాతిబల విద్యలు, వేదాలను నేర్పించిన వాడు, అష్టాదశ పురాణాలను రచించినవాడు. పాండవులకు గురువై, వారి విజయానికి కారకుడయ్యాడు.
**గురుకుల విద్య : –** గురువే సర్వస్వంగా భావించాలి. విద్యార్ధుల యోగ్యతను బట్టి వారికి ఎలాంటి విద్య నేర్పాలని ఆలోచించి చేసే వారు. విద్యాభ్యాసం పూర్తి అయ్యాక విద్యార్థులు గురుదక్షిణ సమర్పించి, సమాజంలో ప్రవేశించి, సేవ చేసేవారు. సత్యంవద, ధర్మంచర అని బోధించేవారు. ఎన్నో మార్గదర్శకాలు బోధించేవారు. గురువు శాసనానికి కట్టుబడి ఉండేవారు శిష్యులు.

గురువుదగ్గర 64 విద్యలు నేర్చుకున్నాడు శ్రీకృష్ణుడు. గురువుగారి మరణించిన కుమారుని, యమునిమెప్పించి బ్రతికించాడు. సాందీపునకు గురుదక్షిణగా ఇచ్చాడు.

ద్వైత, విశిష్ఠాద్వైత, అద్వైత, మతాలకు శంకర, రామానుజ, మధ్వాచార్యులు గురువులు. హిందూ ధర్మానికై వ్యవస్థను నెలకొల్పి 'గురు' స్థానం పొందారు. అర్థశాస్త్రం, కౌటిల్యుడు, ఖగోళ సిద్ధాంతనిధి ఆర్యభట్టు, వైద్యసిద్ధాంతి చరకుడు అందరూ గురు పీఠాలే. త్యాగయ్య, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రి సంగీత గురువులు. అలాగే అన్నమాచార్య. సంధ్యావందనం నేర్పినగురువు తండ్రే. గాయత్రీ మంత్రం ఉ పదేశించాడు.
**వినయం–విధేయత : –** పాండవులు వినయ విధేయతలతో విజయం సాధించారు. కౌరవులు వినయంలేక పరాజయం పొందారు. విధేయత అంటే ధర్మాన్ని పాటించడం. వినయం అంటే అణుకువ. అందరూ ధర్మానికి లొంగి ఉండాలి. క్రమశిక్షణ, సమయభావం వినయవిధేయతల వల్ల లభిస్తాయి. ఈ లక్షణాలు చిన్న వయస్సు

నుండే నియంత్రణతో ఉంటే పెద్దవాళ్ళయ్యాక ఉపయోగిస్తుంది.

**అతిథిదేవో భవ : –** అతిథులను సత్కరించడం మన సంస్కారాన్ని తెలియజేస్తుంది. అతిథిరాగానే,స్వాగతించి కాళ్ళు కడుక్కునేందుకు నీళ్ళిచ్చి, త్రాగడానికి చల్లనినీళ్ళు లేదా మజ్జిగఇచ్చి కూర్చోబెట్టి, ఫ్యాన్‌వేసి మర్యాద చేయాలి. భోజన సమయమయితే భోజనం వడ్డించాలి. దేవతలు, రాజులు, మునులు అతిథి మర్యాదలు చేసేవారు. ఇంద్రుడు అర్జనుని స్వర్గానికి ఆహ్వానించి గౌరవించాడు. కుచేలుడు వస్తే, శ్రీకృష్ణుడు రుక్మిణితోకలసి కుచేలునికి అన్నీ అనుగ్రహించాడు. అతిథిదేవోభవ అంటే వెంటనే గుర్తుకొచ్చేది గోదావరి తీరవాసి సీతమ్మగారు. కాశీఅన్నపూర్ణ తర్వాత అపర అన్నపూర్ణగా పేర్కొనవచ్చు. అన్నదానమే కాదు, ఎవరుఅడిగినా విరాళాలు ఇచ్చి ఆదుకునే వారు.

**అతిథి సత్కారం : –** ఎవరైనా ఇంటికి వస్తే చిరునవ్వుతో స్వాగతం పలకాలి. కూర్చోమని చెప్పాలి. తర్వాత యోగక్షేమాలు అడగాలి. మంచినీళ్ళో, మజ్జిగో మరేదైనా పానీయమో ఇవ్వాలి. అన్నం తినే సమయానికి వస్తే వారికి నచ్చిన ఆహారాన్ని ఇవ్వాలి. వెళ్ళేటప్పుడు వారికి నమస్కరించి, పిల్లలచేత నమస్కరింపజేసి వారి ఆశీర్వచనాలు తీసుకోవడం నేర్చుకోవాలి. అతిథుల్ని సత్కరిస్తే మనస్సులోని కోరికలు నెరవేరుతాయి.

**దానం–ధర్మం : –** మనకున్న దానిలో కొంత ఇతరుల అవసరాలకు మనం ఇవ్వాలి. ఈ సంగతి చిన్నతనం నుండి పిల్లలు అలవరచుకునేలా పెద్దలు చేయాలి. ఈ గుణం పిల్లలకు చిన్నతనంలో అలవాటు చేయకపోతే, పెద్దవాళ్ళయ్యాక వాళ్ళతో వివాదాలు వస్తాయి. మహాత్ముల దగ్గర నుంచి మనం నేర్చుకోవలసిన విషయాలివి. మనకు అపకారం జరిగిందని ఇతరులకు అపకారం చేస్తే, అది దుర్బుద్ధి అవుతుంది. దాన్ని చిన్నతనం నుండే త్రుంచివేయాలి. మనకు ప్రియమైనవే. ఇతరులకూ ప్రియమని మనకుఅప్రియమైనవే ఇతరులకు అప్రియమైనవని తెలుసుకొని, వాటికి దూరంగా ఉండాలి.

## మీకు తెలుసా!

**సప్త చిరంజీవులే :** అశ్వత్థామ, బలి చక్రవర్తి, వ్యాసుడు, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశురాముడు. (మార్కండేయుడు శివుని అనుగ్రహంవల్ల చిరంజీవి అయ్యాడు).

**గీతలుగా ప్రసిద్ధి చెందినవి : –** అష్టావక్ర గీత, వశిష్ఠ గీత, అవధూత గీత, బ్రహ్మ గీత, శివ గీత, గణేశ గీత, పరాశర గీత, హరిత గీత, హంస గీత, భిక్షు గీత, కపిల గీత, దేవీ గీత, హనుమద్గీత, వృషభ గీత. భగవద్గీత.

**సంప్రదాయ కళలు :** చిత్రలేఖనం ముగ్గులు, శిల్పకళ, సంగీతం, నృత్యం, జానపద నృత్యం, హరికథ ప్రాచీన గ్రంథాలలో 64 కళలు చెప్పబడ్డాయి.

**అష్టకష్టాలు :** దాస్యం, దారిద్ర్యం, భార్య లేకుండుట, స్వయంకృషి, యాచనం, యాచకులకు లేదనుట, అప్పుడుగుట, ప్రయాణం చేయుట.

**దశదానాలు :** గోదానం, భూదానం, తిలదానం, సువర్ణదానం, నెయ్యిదానం, వస్త్రదానం, ధాన్యదానం, గుడదానం, వెండిదానం, లవణదానం.

**పంచప్రాణాలు :** ప్రాణం, అపానం, వ్యానం, ఉదానం, సమానం.

**పంచభక్ష్యాలు :** భక్ష్యం, భోజ్యం, లేహ్యం, చోష్యం, పానీయం.

**సప్త ద్వీపాలు :** జంబూ, ప్లక్ష్య, శాల్మల, కుశ, క్రౌంచ, శాక, పుష్కరాలు

**త్రిగుణాలు :** సత్వం, రజస్సు, తమస్సు

**త్రిలింగాలు :** శ్రీశైలం, ద్రాక్షారామం, శ్రీకాళహస్తి

**నవరత్నాలు :** వజ్రం, వైఢూర్యం, గోమేధికం, పుష్యరాగం, మరకతం, మాణిక్యం, నీలం, ముత్యం, ప్రవాళం

**పంచాంగాలు :** తిధి, వారం, నక్షత్రం, యోగం, కరణం

**ఐదవతనం :** పసుపు, కుంకుమ, గాజులు, కమ్మలు, మంగళసూత్రం

**షడ్రుచులు :** తీపి, పులుపు, ఉప్పు, కారం, వగరు, చేదు.

**ఏడుకొండలు :** శ్రీశైలం, శేషశైలం, గరుడాచలం, వేంకటాద్రి, నారాయణాద్రి, వృషభాద్రి, వృషాద్రి.

**పెద్దల విధులు : –** ధర్మార్థకామమోక్షాలను నిర్వర్తించడం. అంటే ధర్మాన్ని ఆచరించడం, కోరికలను అదుపులో పెట్టుకోవడం, ధనాన్ని ధర్మబద్ధంగా సంపాదించి సత్కార్యాలకు ఉపయోగించుకోవడం, మోక్ష మార్గానికి దారిచేసుకోవడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వర్తించడం చేయాలి. వృత్తి ధర్మాన్ని ఆచరించడం, తద్వారా లోక కళ్యాణానికి పాటుపడాలి. తోటివారితో సమభావం, సమైక్యత కలిగిఉండడం, కుల,మత భేదాలు లేక అందరూ గౌరవ భావంతో మెలగడం, భిన్నత్వంలో ఏకత్వం పాటించడం. పెద్దలు చూపిన మార్గంలో నడిచి ధర్మాన్ని పాటించాలి.

బ్రహ్మచర్యం పాటించడం, శుభ్రమైన ఆహారాన్ని తీసుకోవడం, నిత్య కర్మలను ఆచరించి, అతిథులను గౌరవించడం, సత్యవ్రతం, ఇంద్రియ నిగ్రహం అవసరం.

సప్త వ్యసనాలు స్త్రీ వ్యసనం, జూదం, మధ్యం తీసుకోవడం, వేటాడడం, చెడుసంభాషణలు, ఇతరులనుదండించడం, వృధాఖర్చులు చేయడం మనిషి పతనానికి దారి తీస్తాయి. సమాజం పాడవుతుంది.

**పిల్లల విధులు : –** పెద్దల పట్లగౌరవం, శ్రద్ధతో విద్యనేర్చుకోవడం, ఉదయాన్నేలేవడం, స్నానంచేసి తిలకం పెట్టుకొని, ధ్యానంచేసుకొని తల్లి, తండ్రి, గురువుల ఎడల భక్తి కలిగి  నడచుకోవడంచేయాలి.

**నాలుగు వేదాలు : –** ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదం.

**పంచ మహాపాతకాలు : –** మద్యంసేవించుట, గురుద్రోహం, దొంగతనం, సాధుహత్య, ఈ నాలుగువిధాల వారిసాంగత్యం.

**త్రికర్మలు : –** నిత్య కర్మలు, నైమిత్తిక కర్మలు, కామ్య కర్మలు.

**నవవిధ భక్తిమార్గాలు : –**శ్రవణం, కీర్తనం, పాద సేవనం, ఆత్మ నివేదనం, దాస్యం, వందనం, సఖ్యం, స్మరణం, అర్చన.

**నవ గోప్యాలు : –** ఆయువు, డబ్బు, ఇంటిరహస్యం, మంత్రం, ఔషధం, సంగమం, దానం, మానం, అవమానం వీటిని ఎవ్వరికీ చెప్పకూడదు.

**చతురాశ్రమాలు : –** బ్రహ్మచర్యం, గార్హాస్థ్యం వానప్రస్థం, సన్యాసం.

**సప్త వ్యసనాలు : –** స్త్రీ, జూదం, త్రాగడం, వేట, వాక్పారుష్యం, దండ పారుష్యం, డబ్బు వృధాచేయడం,

**దశావతారాలు : –** మత్స్య, కూర్మ, వరాహ, నరసింహ, వామన, పరశురామ, బలరామ, శ్రీకృష్ణ, కల్కి

**పంచోపచార పూజలు : –** స్నానం, పూజనం, నైవైద్యం, ప్రదక్షిణ, నమస్కారం.

**శ్రీకృష్ణుని అష్ట భార్యలు : –** రుక్మిణి, సత్యభామ, జాంబవతి, మిత్రవింద,కాళింది, నాగ్నజితి, భద్ర, లక్షణ

**నవగ్రహాలు : –** రవి, సోమ, కుజ, బుధ, గురు, శుక్ర, శని, రాహు, కేతు

**పంచ పర్వములు : –** బహుళ అష్టమి, చతుర్దశి, అమావాస్య, పూర్ణిమ, సంక్రమణ ప్రవేశకాల తిథి.

**మాసములు 12 : –** చైత్రము, వైశాఖము, జ్యేష్ఠము,ఆషాఢము, శ్రావణము, భాద్రపదము, ఆశ్వీయుజము, కార్తీకము, మార్గశిరము, పుష్యము, మాఘము, ఫాల్గుణము.

**ఋతువులు 6 : –** వసంత, గ్రీష్మ, వర్ష, శరత్, హేమంత, శిశిరము.

**సూర్యుని సప్త కిరణములు : –** సుషుమ్నం, హరికేశం, విశ్వకర్మ, విశ్వవ్యచ, సంపద్వసు, ఆర్వాగ్వం, స్వరాడ్వసు

**త్రిమూర్తులు : –** బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరులు

**పంచపాండవులు : –** ధర్మరాజు, అర్జునుడు, భీముడు, నకులుడు, సహదేవుడు

**సూర్యుని ద్వాదశ నామాలు : –**మిత్ర, రవి, సూర్య, భాను, ఖగ, పూష, హిరణ్యాగర్భ, మరీచి, ఆదిత్య, సవితృ, ఆర్క, భాస్కర

**అష్ట దిక్పాలకులు : –** తూర్పు–కుబేరుడు, ఆగ్నేయం–అగ్ని, దక్షిణం–యముడు, నైఋతి–నిదృుతి, పశ్చిమం–వరుణుడు, వాయువ్యం–వాయువు, ఈశాన్యం–ఈశానుడు, ఉత్తరం–ఇంద్రుడు.

**ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు : –** అబ్రహం లింకన్, ఛత్రపతి శివాజి, రవీంద్రనాథ్ ఠాకూర్, సుభాష్‌చంద్ర బోస్, మహాత్మా గాంధి, ఝాన్సీ లక్ష్మీబాయ్, టిప్పు సుల్తాన్

**ప్రముఖ ఆలోచనాశక్తి కలవారు : –** ఛార్లెస్ డార్విన్, జె.కృష్ణమూర్తి, స్వామి వివేకానంద, హేలెన్ కిల్లర్, కారల్‌మార్క్స్, ఆర్.కె.నారాయణ, విలియం షేక్స్పియర్, జోషో రజనీష్

**వినోదం అందించే ప్రపంచ ప్రముఖులు : –** అమితాబచన్, జాకీచాన్, మైకేల్ జాక్సన్, మైకేల్‌ఘుమాభర్, బ్రెయిన్‌లారా, మడోన్నా, మైఖేల్ ఓర్డాన్, సచిన్ టెండూల్కర్

**ప్రపంచ ప్రఖ్యాతి పొందిన నాయకుడు : –** అక్బర్ ది గ్రేట్, అశోకా ది గ్రేట్, జూలియస్ సీజర్, క్వీన్ విక్టోరియా, అలగ్జాండర్ ది గ్రేట్, జంఘిస్ ఖాన్, నెపోలియన్, బొనాపార్టీ సలాదీప్

**ప్రపంచంలోని గొప్ప పరిశోధకులు : –** అలెగ్జాండర్ గ్రహంబెల్, ఆలెఫ్రెడ్ నోబెల్ గలీలియోగలిలై, థామస్ ఆల్వా ఎడిసన్, సర్ ఇజాక్ న్యూటన్, జేమ్స్‌వాట్, బ్రైట్ బ్రదర్స్, ఛార్లెస్ బబ్బాజే.

**ప్రపంచంలో వ్యక్తిత్వం గల ప్రముఖులు (పరసనాలిటి) : –** ఎడోల్ఫ్ హిట్లర్, చార్లీ చాప్లిన్, జాన్ ఎఫ్. కెన్నడీ, సద్దాం హుస్సేన్, ఎ.పి.జె.అబ్దుల్ కలామ్, జవహర్‌లాల్ నెహ్రూ, మాతోత్సీటంగ్, విన్స్‌టన్ చర్చిల్

**నోబెల్ బహుమతి గ్రహీతలు : –**ఆల్‌బర్డ్ ఐన్‌స్టీన్, మార్టెన్ లూథర్ కింగ్ (జూనియర్) , మైఖేల్ ఎస్. గార్ఫోఛేవ్, మ్యారీక్యూరీ, ఆంగ్‌సన్ సూక్వీ, మదర్ థెరిస్సా, నెల్సన్ మండేలా, సర్ సి.వి.రామన్

**భారతదేశంలో గొప్ప వ్యాపారవేత్తలు : –** అజీంప్రేమ్‌జీ, కుమార మంగళం బిర్లా, ఎన్.ఆర్.నారాయణమూర్తి, సునీల్ భారతీ మిట్టల్, ధీరూభాయ్ అంబానీ, జె.ఆర్.డి.టాటా, విజయ్‌మాల్యా, రతన్ నావల్ టాటా

**ప్రముఖ వ్యాపారవేత్తలు : –** బిల్‌గేట్స్, మైఖేల్ డెల్, హెన్రీఫోర్డ్, సామ్ వాల్డన్, ఇంగ్వర్‌కంప్రాడ్, వాల్ట్‌డిస్నీ, లక్ష్మీ మిట్టల్, వారెన్ బఫ్ఫేట్

**ప్రపంచంలో ప్రముఖ మహిళలు : –** ఏంజిలా మెర్కల్, ఇందిరాగాంధీ, కిరణ్‌బేడీ, నైనాలాల్‌కిద్వాయ్, బేనజీర్ భుట్టో, ఇంద్రా నూయీ, కిరణ్ ముజుందార్ షా, ప్రిన్స్ డయానా, ఎన్‌రిడిర్ బ్లైటన్, జాన్ అఫ్ ఆర్క్, లతామంగేష్కర్, సోనియాగాంధీ, హిల్లరీ క్లింటన్, కల్పనా భేలా, మార్గరెట్‌థాచర్, స్వాతి పిరామిల్

**నవవిధ ధర్మాలు : –** ధ్యానధర్మం, అహింసధర్మం, మిత్రధర్మం, కరుణధర్మం, శాంత ధర్మం, ఆరోగ్యధర్మం, స్వాధ్యాయనధర్మం, వినయధర్మం, దానధర్మం.

**జ్ఞాన నవరత్నాలు : –** ఆత్మే పరబ్రహ్మం, జీవుడే దేవుడు, శ్వాసే గురువు, దేహమే దేవాలయం, సమయమే సాధన, సహనమే ప్రగతి, అనుభవమే జ్ఞానం, దానమేధర్మం, ధర్మమే పుణ్యం

**సప్త స్వరాలు : –** స రి గ మ ప ద ని

**సప్త సముద్రాలు : –** లవణ, ఇక్షు, సురా, ఘృత, దధి, క్షీర, జల

**సప్త గంగలు : –** గంగ, యమున, సరస్వతి, రథస్థ, సరయు, గోమతి, గండ

**పంచ మహాపాతకాలు : –** స్త్రీ హత్య, శిశు హత్య, బ్రహ్మహత్య, గురు హత్య.

**అష్ట దిగ్గజాలు : –** అల్లసాని పెద్దన, అయ్యల రాజరామభద్రుడు, తెనాలి రామకృష్ణ, నంది తిమ్మన, ధూర్జటి, పింగళి సూరన, భట్టుమూర్తి, మాదయ గారి మల్లన,

**నవవిధ భక్తులు : –** పరీక్షితుడు, నారదుడు, ప్రహ్లాదుడు, ధృవుడు, భార్గవి, అక్రూరుడు, గరుత్మంతుడు, ధనుంజయుడు, బలిచక్రవర్తి

**సప్త సంతానాలు : –** తటాకం, దేవాలయం, నిధినిక్షేపాలు, అగ్రహారాలు, ప్రబంధాలు, నవనిర్మాణం, సంతానం.

**అష్టమంగళకరము : –** గోవు, ఆగ్ని, బంగారం, నెయ్యి, సూర్యుడు, మహారాజు, నీరు, బ్రాహ్మణుడు.

**సప్త గోదావరులు : –** తుల్య, ఆత్రేయ, భరద్వాజ, గౌతమి, వృద్ధ గౌతమి, కౌశిక, వశిష్ట

**సప్తఋషులు : –** కశ్యపుడు, అత్రి, భరద్యాజుడు, గౌతముడు, విశ్వామిత్రుడు, వశిష్ఠుడు, జమదగ్ని

**అష్ట ఐశ్వర్యాలు : –** తల్లిదండ్రుల దర్శనం, అనుకూలవతి అయిన భార్య / భర్త, ఋణాలు లేకపోవడం, చెప్పిన మాటవినే సంతానం, అవసరానికి తగ్గ ధనం, తింటే అరిగే శక్తి, మనకోసం ఏడ్చే మిత్రులు, పదిమందిలో గౌరవింపబడడం.

**అష్ట తీర్థాలు : –** నారద తీర్థం, చక్రతీర్థం, కౌటిల్యతీర్థం, నరసింహతీర్థం, సుధాకుండం, మాధవ తీర్థం, వక్రతీర్థం, మహాదధితీర్థం.

**దశవిధ హారతులు : –**
ఏకహారతి : – ఒక్క వత్తి / కుంభ హారతి
నేత్ర హారతి  : – రెండు వత్తులు
బిల్వ హారతి : – మూడు వత్తులు
నాగ హారతి : – నాలుగు వత్తులు
పంచ హారతి : – ఐదు వత్తులు
సద్యోజాతాది పంచ హారతులు : – ఐదు వత్తులు
నక్షత్ర హారతి : – 27 వత్తులు
రథసారథి : – 7/9 వత్తులు
**పంచ మాతృకలు : –** గాయత్రి, తులసి, కామధేనువు, గంగ, అరుంధతి
**త్రిగుణాలు : –** సత్వ, రజ, తమో గుణాలు
**షడ్ వికారములు : –** ఉత్పత్తి, అస్తిత్వం, వృద్ధి, విపరిణామం, అపక్షయము, వినాశము.
**పంచ ప్రాణాలు : –** ప్రాణాపానవ్యానోదానసమానములు
**సప్త సముద్రాలు : –** లవణ, ఇక్షు, సుర, సర్పిట్, దధి, క్షీర, జల
**పర్వతాలు : –** సమేరు, కైలాస, మలయ, హిమాలయ, ఉదయగిరి, అస్టాచల, సువిలాచల, గంధమాదన
**ద్వీపాలు : –** భూర్‌లోక, భువర్లోక, సవర్లోక, జనోలోక, తపోలోక, సత్యలోక, బ్రహ్మలోక
**పాతాళాలు : –** అతల, వితల, సుతల, తలాతల, మహాతల, పాతాళ, రసాతల
**ఏకాదశ రుద్రులు : –** మహాన్, మహాత్మ, మాతిమాన్, భీష్మ, భయంకర, రితుధ్వజ, ఊర్ధ్వకేళ, పింగళాక్ష, రుచి, శుచి, కాలాగ్ని
**ధర్మలోక : –** జాతిధర్మం, దేశధర్మం, కులధర్మం, గుణధర్మం, ఆపద్ధర్మం
**ధర్మ లక్షణాలు : –**సేవనం, ధైర్యం, క్షమం, దమం, చౌర్య రహితం, శౌచం, ఇంద్రియనిగ్రహం, బుద్ధినైశిత్యం, సత్యం, అక్రోథం
**పంచ భూతములు : –** పంచోపనిషత్తులు, భూమి, నీరు, తేజస్సు, వాయువు, ఆకాశము
**పక్షములు : –**  శుక్ల పక్షం, కృష్ణ పక్షం
**ఇతిహాసాలు : –**  రామాయణం, మహాభారతం,

**ఆయనాలు : –** ఉత్తరాయణం, దక్షిణాయణం

**ఋతువులు : –** వసంత, గ్రీష్మ, వర్ష, శరద్, హేమంత, శిశిర

**తిధులు : –** పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమి, షష్ఠి, సప్తమి,అష్టమి, నవమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి, పౌర్ణమి/అమావాస్య

**తెలుగు అంకెలు : –** ౧౨౩౪౫౬౭౮౯౦

**రాశులు : –** మేషం, కర్కాటకం, తుల, మకరం, వృషభం, సింహ, వృశ్చికం, కుంభం, మిధునం, కన్య, ధనస్సు, మీనం

**పంచ పునీతాలు : –**

**వాక్శుద్ధి : –** పగ, కసి, ద్వేషంతో ఇతరులను నిందించకూడదు. ఆదరణతో పలకరించాలి.

**దేహశుద్ధి : –** శరీరం ఒక దేవాలయం. రెండు పూటలా స్నానంచేసి, మంచి వస్త్రాలను ధరించి శుభ్రంగా ఉండాలి.

**భాండశుద్ధి : –** శరీరానికి కావలసిన శక్తినిచ్చేది ఆహారం. పాత్రలు శుభ్రంగా ఉంటేనే ఆహారం అమృత తుల్యం అవుతుంది.

**కర్మశుద్ధి : –** తలపెట్టిన పనిని ధర్మశుద్ధితో పూర్తిచేయడం ఉత్తమ లక్షణం.

**మనశ్శుద్ధి : –** మనస్సును దాన ధర్మాల వైపు మళ్ళించి ఎవ్వరికీ హాని తలపెట్టని మనస్తత్వం కలిగి ఉండడమే మనశ్శుద్ధి.

**దశమంత్ర సంస్కారాలు : –** జననం, దీపనము, బోధనము, తాడనము, అభిషేకము, మిమిలీ కరణము, జీవనము, తర్పణము, గోపనము, అప్యాయనము.

**పంచ కళలు : –** నివృత్తి కళ, ప్రతిష్ఠాకళ, విద్యాకళ, శాంతికళ, శాంత్యతీత కళ,

**పరమేశ్వరుని పంచ కృత్యములు : –** సృష్టి, స్థితి, సంహార, తిరోభావ,

అనుగ్రహములు
**ఏడు తత్వములు : –** కళ, కాలము, నియతి, విద్య, రాగము, ప్రకృతి, గుణములు
**ఐదు మూర్తులు : –** ఈశానుడు, తత్పురుషుడు, అఘోరుడు, వామదేవుడు, సద్యోజాతుడు
**త్రిలింగదేశం : –** శ్రీశైలం, కాళేశ్వరం, ద్రాక్షారామము
**పంచారామాలు : –** ద్రాక్షారామం, క్షీరారామం (పాలకొల్లు), అమరారామం (అమరావతి), కుమారరామం( సోమర్లకోట), సామారామం (భీమవరం) ఆంధ్రప్రదేశ్‌లో
**పంచ భూత లింగాలు : –** క్షితిలింగం, ఆకాశలింగం, జలలింగం, తేజోలింగం, వాయులింగం.
**పంచ కేదారములు : –** కేధార్‌నాథ్, మధ్‌మహేశ్వర్, తుంగనాధ్, రుద్రనాద్, కల్పేశ్వర్
**పంచ గయలు : –** గయ, రాజ్‌పూర్, పిఠాపురం, సిద్ధపూర్, బదరీగయ.
**పంచ కాశీలు : –** వారణాశి, గుప్తకాశి, ఉత్తరకాశి, దక్షిణకాశి, శివకాశి.
**శివుని ఆత్మలింగాలు : –** గోకర్ణనాధ్, దేవేశ్వర్, గదేశ్వర్, బటేశ్వర్, స్వర్లేశ్వర్
**దశోపనిషత్తులు : –** ఈశావాస్యోపనిషత్తు, కేనోపనిషత్తు, కఠోపనిషత్తు, మాండకోపనిషత్తు, మాండ్యుకోపనిషత్తు, తైత్తిరీయోపనిషత్తు, ఐతరేయోపనిషత్తు. ఛాందగ్యోపనిషత్తు, బృహదారేణ్యకోపనిషత్తు
**అష్టభైరవులు : –**
అసితాంగ భైరవుడు, రురు భైరవుడు, చండ భైరవుడు, క్రోధ భైరవుడు, భీషణ భైరవుడు, సమ్మోహన భైరవుడు.

## సూక్తులు

కోపం నిప్పులాంటిది. కోపం జయిస్తే కోర్కెలు నెరవరతాయి.
శతృవుల్ని మంచితనంతోనే జయించాలి.
అంతరంగ సౌందర్యమే అసలైన సౌదర్యం.
ఇతరులను మనస్సు నొప్పించకుండా ఉండడమే నిజమైన సంస్కారం.
ధర్మాన్ని, సత్యాన్ని రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి.
చెట్లను అన్నిటికీ ఆదర్శంగా గ్రహించాలి.

తల్లితండ్రులను ప్రేమించు.
అసందర్భంగా నవ్వి, ఆపదలను తెచ్చుకోవద్దు.
పరోపకారం మనకు ఉపయోగమే.
శరీరబలం కంటే బుద్ధిబలం గొప్పది.
అతిథిని దేవుడిగా భావించు.
వ్యసనాలకు దూరంగా ఉండాలి.
ఎన్ని కష్టాలొచ్చినా సత్యం పలుకు.
లంచం ఇచ్చినా, పుచ్చుకున్నా నేరమే.
దొంగతనం నేరం. అక్రమ సంపాదనా నేరమే.
నోరు మంచిదైతే ఊరు మంచిది అవుతుంది.
మంచి మాటలే మనిషికి అలంకారం.
ధనం ఉన్నప్పుడే దానం చేయాలి.
అన్నీ తెలుసునని గర్వించకూడదు.
మూర్ఖుని కంటే మృగం మేలు.
నిండుకుండ తొణకదు.
దుర్మార్గులకు దూరంగా ఉండాలి.
పై పై మెరుగులు చూసి మోసపోకూడదు.
కష్టపడితే ఫలితం ఉంటుంది.
అరువు సొమ్ము బరువు చేటు.
అప్పు చేసి పప్పుకూడు తినకూడదు.
కష్టసుఖాలు కావడి కుండలు.
సత్యం వధ, ధర్మం చర.
గోవును కాపాడు, అది నిన్ను కాపాడుతుంది.
ధర్మో రక్షతి రక్షితః.
వృక్షోరక్షతి రక్షితః
తల్లి, తండ్రి, గురువు తర్వాతే దైవాన్ని పూజించు.
సత్యం, శుభ్రత, నియమం, ధర్మాన్ని పాటించడం తర్వాతే దైవం.
అబద్దమాడకు, ఇతరులకు అన్యాయం చేయకు.

## రాజ్యాంగంలో పిల్లలు

రాజ్యాంగంలోని 15(3) అధికరణ పిల్లల రక్షణ కోసం, వారి సంక్షేమం కోసం ప్రత్యేకమైన చట్టాలు చేయవలసిన భాధ్యత. పథకాలు రూపొందించవలసిన భాధ్యత ప్రభుత్వంపై ఉంచింది.

రాజ్యాంగంలోని ఆర్టికిల్ 39(ఎఫ్) సంతోషకరమైనదిగా ఉండవలసిన బాల్యాన్ని బాధామయం కాకుండా చూసి, పెరుగుతున్న వయసులో అన్ని రకాల దోపిడీల నుంచి రక్షణ అవసరమైన సౌకర్యాలు కల్పించి వరి స్వేచ్ఛకు వ్యక్తిగత గౌరవానికి భంగం వాటిల్లకుండా చూడవలసిన భాధ్యతను ప్రభుత్వ విధాన నిర్ణయంగా అమలు పరచాలని ఆదేశించింది.

ఐక్యరాజ్యసమితి 1992లో పిల్లల హక్కులపై జరిపిన సమావేశంలో అనేక అంశాల గురించి తీర్మానాలు చేయడం జరిగింది. పిల్లల ప్రయోజనాల కోసం, వారి పరిరక్షణ కోసం చేసిన తీర్మానాల్ని భారతదేశం ఆమోదించింది. పిల్లలను చట్టవిరుద్ధమైన లైంగిక చర్యలకు వినియోగించుకోవడం, వారిని వృత్తిలోనికి దించి, దోపిడీ చేయడం, వారిని కామపరంగా, నగ్నంగా ఉపయోగించడం, ఆ చిత్రాలు తీయడం, అలాంటివన్నీ నిరోదించేందుకు అందుకు సంబంధించిన వివిధ రకాల చర్యలకు సభ్య రాజ్యాలు చేపట్టాలని తీర్మానించడం జరిగింది.

బాలల చేత వయస్సును దుర్వినియోగపరచకూడదని, వారి వయస్సుకు, శక్తికి సరిపడని వృత్తులలో వారిని బలవంతంగా దించకూడదని 33(ఇ) అధికారం ద్వారా రాజ్యాంగం ఆదేశించింది. ఆర్థిక దోపిడీ నైతిక పరిత్యాగాల నుండి పిల్లలను రక్షించాలని ఆదేశించింది.

బాలల జాతీయ చార్టర్ 2003 ప్రకారం బాలలందరూ నిర్లక్ష్యం గాయాలు, వ్యభిచారం, దుష్ప్రవర్తన ఇంకా అన్ని రకాల లైంగిక, భౌతిక దుర్వినియోగం నుండి రక్షణ పొందే హక్కును కలిగి ఉన్నారు.

బాలలందరూ కుటుంబాన్ని కలిగి ఉండే హక్కును సాధించుకున్నారు. ఒకవేళ పిల్లలు కుటుంబం నుండి వేరుపడినట్లయితే వారిని కలిపేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.

# బాలల హక్కులు - పెద్దల బాధ్యతలు

## పాట

పల్లవి : వినండి జనులారా! తెలుసుకోండి పామరులారా!
మాతృదేవోభవ - పితృదోవోభవ గురుదేవో భవ
బాలల హక్కుల్ని గౌరవించి వారిని తీర్చిదిద్దాలి మనం
కన్నవారే మిన్నకుంటే? బాలలకు దిక్కెవరు?

చరణం1 : పిల్లలను అమ్ముకుంటామా - అద్దెకిచ్చుకుంటామా?
వెట్టిచాకిరి పనిలోపెట్టి - మన అప్పులను తీర్చుకుంటామా
వారి జీవితాలను వాడుకునే హక్కుమనకుందా?
వాళ్ళ హక్కులను మనం కాపాడాలి - లేకపోతే వారికి దారేది?

చరణం 2 : మనకు చదువులేకనే మనం కష్టాల పాలవుతున్నాం
వారిని చదివించి వారి జీవితాలకి పూలబాలవేయాలి
కన్నవారిప్రేమ - శ్రమలతోబాటు బాలలను పెంచాలి
నేటి బాలలే - రేపటి పౌరులని తెలియాలి

చరణం 3 : బాలలు ఆటపాటలతో పెరిగే హక్కు వారికుంది
బాలల భావాలను, అభిప్రాయాలను ప్రోత్సహించాలి
బడిమానకుండా చూడాలి - భారతపౌరులను చెయ్యాలి
ఇది గురువులు - సంరక్షకులు తప్పించుకోలేని బాధ్యత.

!! వినండి !!

## బాలల హక్కులు

ఐక్యరాజ్య సమితి అంటే – ప్రపంచంలోని దేశాలన్నీ ఒక్క కూటమిగా ఏర్పడి వాటి కుటుంబం, వైద్యం మొదలగు ప్రాథమిక అవసరాలు పొందడం.

2. రక్షణ హక్కు : కుల, మత, లింగ వివక్షలు, నిర్లక్ష్యం, దౌర్జన్యం, హింసాత్మక చర్యల నుండి కాపాడడం, అంటువ్యాధులు, కరువు, వరదలు మొ. ప్రకృతి వైపరిత్యాల నుండి సంరక్షించబడడం. ఇది పొందడం ఎలా? పిల్లలు హానికరమైన, చదువుకు ఆటంకమైన, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీసే పనుల నుండి కాపాడాలి. పిల్లలు, ముఖ్యంగా ఆడపిల్లలు అన్ని రకాల శారీరక, మానసిక వేధింపులకు గురికాకుండా శ్రద్ధ వహించాలి. బాలలు కార్మికులుగా, ఇంటి పనిమనుషులుగా, పాలేర్లుగా మారకుండా చూడాలి. ప్రమాదాలు జరుగుతున్నప్పుడు ముందుగా బాలల్ని రక్షించే ప్రయత్నం చేయాలి.

3. అభివృద్ధి చెందే హక్కు : భవిష్యత్ ప్రపంచంలో బాలల స్వయం సంవృద్ధి కలిగి శాంతి సామరస్యాలతో, గౌరవంగా బ్రతికేటట్టు తీర్చుదిద్దడమే – అభివృద్ధిని సాధించడానికి రక్షణ ఎప్పుడూ తోడుగా వుండాలి. దీన్ని సాధించడం ఎలా? తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలు వాళ్ళ బాధ్యతనెరిగి బాలలు హక్కులను పొందెలా చూడాలి.

4. పాల్గొనే హక్కు : బాలలు వారికి సంబంధిత అన్ని నిర్ణయాల్లో, కార్యక్రమాల్లో, సమావేశాల్లో భాగస్వాములు కావాలి.

ఈ హక్కులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యతనెరిగి బాలలు వాటిని పొందేలా చూడాలి. ఆర్టికల్ 24 ఇండియన్ కాన్సిట్యూషన్ : 14 సం. లోపు పిల్లల్ని పనికి పంపకూడదు. షాపులు, ఇళ్ళు, ఫ్యాక్టరీలు, ఇటుక బడ్డీలు వలస వచ్చిన కుటుంబాల్లోని పిల్లలను పనికి పంపడం కూడదు. ఆర్టికల్ 45 ఇండియన్ కాన్సిట్యూషన్ : ఉచిత, నిర్బంధ విద్యను 14 ఏళ్ళలోపు బాల బాలికలకు అందివ్వాలి.

బాల కార్మిక వ్యవస్థ 1976 వెట్టిచాకిరి నుంచి విముక్తి చేస్తూ చేసిన చట్టం. అట్టివారిపై వుండే అప్పులను కూడా రద్దుచేసింది.

చైల్డ్ లేబర్ యాక్ట్ 1986 : 14 సం. లోపు పిల్లల్ని పనిలో పెట్టకూడదని శాసించింది.

## బాలల హక్కులు

**ఆర్టికల్ 1 : వయస్సు – పద్దెనిమిది సంవత్సరాలలోపు వయసు వారంతా బాలలే.**

**ఆర్టికల్ 2 : అందరికి సమానత్వం**

కులం, మతం, భాష, ఆడ, మగ, పుట్టుక ప్రదేశం వంటి ఏ విధమైన వివక్షను ఎవరిపట్ల

చూపరాదు.

## మధ్య తరగతి కుటుంబం

తల్లి, తండ్రి, వారి చిన్నారి

బాలిక వయస్సు 12 సం.

తల్లి : ఏమండీ! అమ్మాయిని మంచి స్కూల్‌లో చేర్పిద్దాం – ఇప్పుడు చదివే స్కూల్ మంచిది కాదు – మంచి ర్యాంక్ రావాలి – దానిని ఇంజనీరింగ్‌లో చేర్చాలి. మంచి ఉద్యోగం రావాలి.

తండ్రి : చాల్లే – ఆడపిల్లలకు చదువు ఆమాత్రం చాలు – పెద్ద స్కూళ్ళని మనం ఖర్చుపెంచుకొని, అప్పులపాలవుతామా? తగిన వరుణ్ణి చూడాలంటే మళ్ళీ అదోవ్యయం, ప్రయాస – అబ్బాయిని చదివిస్తున్నాం, పెద్ద కాలేజీలో – చాలు. (అబ్బాయికి, అమ్మాయికి మధ్య తేడాలను చూపడం చట్టరీత్యా నేరం)

తల్లి : కాదండి – అబ్బాయేమన్నా ఉద్ధరిస్తాడా? అమ్మాయయినా, అబ్బాయయినా ఒక్కటే. ఇద్దర్నీ సమానంగానే చూడాలి. మీరు పాత పద్ధతలు మానుకోవాలి.

**ఆర్టికల్ 3 : బాలల ప్రయోజనాలు**

బాలల హక్కుల కార్యాచరణను చేపట్టినపుడు వారి సంపూర్ణ అభివృద్ధిని మాత్రమే దృష్టిలో ఉంచుకోవాలి.

**ఆర్టికల్ 4 : హక్కుల అమలుకై**

తీర్మానంలో గుర్తించిన హక్కుల అమలుకై శాసనపరమైన పాలనాపరమైన కార్యక్రమాలను చేపట్టాలి. అవసరమైతే అంతర్జాతీయ సహకారాన్ని తీసుకోవాలి.

**ఆర్టికల్ 5 : కుటుంబం**

బాలలకు సరియైన దృక్పథాన్ని అలవరచి వారిని ప్రగతి మార్గంలో నడిపే బాధ్యత తల్లిదండ్రులపై వుంది. తల్లిదండ్రులకు, కుటుంబంలోని ఇతర సభ్యులకు, బాలల హక్కులపై శ్రద్ధ వహిస్తున్న ఇతర చట్టబద్ధమైన సంరక్షకులకు, తగినంత అవగాహన కలిగించవలసిన బాధ్యత ప్రభుత్వంపై కూడా ఉన్నది.

**ఆర్టికల్ 6 : జీవించే హక్కు**

బాలలకు వ్యక్తిగతంగా జీవించే హక్కును భంగం కలిగించినట్లయితే ప్రభుత్వం వారిపై

కఠిన చర్యలు చేపడుతుంది. బాలల వికాసానికి కుటుంబం, ప్రభుత్వం, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

**ఆర్టికల్ 7 : పేరు, జాతీయత**

బిడ్డ పుట్టగానే పేరు జాతీయత కలిగి వుండటం శిశువు ప్రాథమిక హక్కు – నేటి బాలలే రేపటి పౌరులు అని గ్రహించాలి.

**ఆర్టికల్ 8 : గుర్తింపు**

జాతీయత గుర్తింపు బాలల హక్కు. బాలలు వారు పుట్టిన దేశాన్ని బట్టి జాతీయత వస్తుంది.

**ఆర్టికల్ 9 : తల్లిదండ్రులతో కలిసి జీవించే హక్కు :**

తల్లిదండ్రులతో కలిసి జీవించడం బాలల హక్కు

**ఆర్టికల్ 10 : తల్లిదండ్రులను కలిపే హక్కు**

కుటుంబంలో తల్లిదండ్రులు విడిపోయి మళ్ళీ కలిసి వుండేందుకు పూనుకుంటే ప్రభుత్వం సత్వరం స్పందించి వారు కలిసేందుకు సాయం అందించాలి.

**ఆర్టికల్ 11 : కిడ్నాప్**

బాలలను అక్రమంగా రావాణా చేయడం, సెక్స్ వర్కర్లుగా మార్చడం చేస్తే వారి జీవించే హక్కును భంగపర్చినట్లే.

**ఆర్టికల్ 12 : స్వేచ్ఛ**

స్వంత అభిప్రాయాలను ఏర్పరుచుకోగల సామర్థ్యం వున్న బాలలు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని, వేరే వారి ద్వారా గానీ, వారికి జరిగిన అన్యాయాన్ని కోర్టులో వినిపించుకోవచ్చు.

**ఆర్టికల్ 13 : భావ ప్రకటనా స్వాతంత్ర్యం**

బాలలు వారి అభిప్రాయాలను బొమ్మల ద్వారా, పాటల ద్వారా, ఆటల ద్వారా రచనల ద్వారా ఏవిధంగానైనా వ్యక్తం చేయవచ్చు.

**ఆర్టికల్ 14 : మత హక్కు**

బాలలు తమ నమ్మకాల ప్రకారం మతాన్ని కలిగివుండవచ్చు. భావ ప్రకటనా స్వేచ్ఛ

మాదిరే బాలలకు మతాన్ని ఎన్నుకునే హక్కు కూడా వున్నది.

**ఆర్టికల్ 15 : సంఘం**

బాలలు సంఘం పెట్టుకోవచ్చు. ప్రశాంతంగా సభలు సమావేశాలు జరుపుకోవచ్చు. సమాజాన్ని గురించి చర్చించవచ్చు. విజ్ఞానాన్ని పొందవచ్చు.

## బాలల సంఘం / క్లబ్

1 బాలుడు : మనం బాలలు హక్కుల్ని పొందే ప్రయత్నం చెయ్యాలి.

2 బాలుడు : బాలల హక్కుల్ని పరిరక్షించడం మన బాధ్యత.

3వ బాలుడు : బాలల హక్కుల్ని అవగాహన చేసుకొని, బాలల పట్ల జరుగుతున్న హింస, దోపిడి, దౌర్జన్యాల్ని ప్రజల దృష్టికి తీసుకెళ్ళాలి.

1వ. : బాధిత బాలలను అనగా వీధి బాలలు, బాలకార్మికులు, లైంగికంగా వేధింపులకు గురి అయిన బాలలు, అనాథలను ఆదుకోవాలి. చైల్డ్‌లైన్ 1098 ఉచిత టెలిఫోన్‌కి ఫోన్ చెయ్యాలి.

2వ. : చదువుకోని, చదువుతూ మానేసిన బాలలు చదువుకునేలా చూడాలి.

3వ. : బాలల హోంలను సందర్శించి వారితో స్నేహ సంబంధాలు పెంచుకోవాలి.

1వ. : శారీరక, మానసిక వికలాంగులను చేరదీసి, సహాయం చెయ్యాలి.

2వ. : ఉపాధ్యాయుల సహకారంతో మీ పాఠశాలల్లో బాలల హక్కుల క్లబ్‌లను ఏర్పాటు చేసుకోవాలి.

3వ. : నవంబరు 20, అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రోగ్రామ్స్‌ని ఏర్పాటుచేసుకోవాలి.

1వ. : ఆపద సమయంలో బాలలను ఆదుకోవడానికి మీరే వాలంటీర్లుగా వ్యవహరించి, సేవలు చెయ్యాలి.

2వ. : బాలలు వారికి సంబంధించిన అన్ని నిర్ణయాల్లో, కార్యక్రమాల్లో సమావేశాల్లో భాగస్వాములు కావాలి.

**ఆర్టికల్ 16 : ఏకాంతం**

కుటుంబ వాతావరణంలో బాలల వ్యక్తి విలువలు గౌరవించాలి.

**ఆర్టికల్ 17 : సమాచారం**

బాలలకు విజ్ఞానాన్ని అందించడంలో ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకోవాలి. రేడియో,

టి.వి. పత్రికలు, పుస్తకాలు, బొమ్మలు, సాహిత్యం మొదలగు వివిధ రకాల సాధనాల ద్వారా బాలల జ్ఞానాన్ని వికసింపచేయాలి.

**ఆర్టికల్ 18 : తల్లిదండ్రుల బాధ్యతలు**

ప్రభుత్వాలు బాలల రక్షణకై శిశు సంరక్షణాలయాలు పెట్టాలి. తల్లిదండ్రులు ఇద్దరూ పనుల్లోకి వెళ్ళినట్లయితే ఆ బాలల బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి.

**ఆర్టికల్ 19 : హింస**

తల్లిదండ్రులు గాని, చట్ట బద్ద సంరక్షకులుగాని కొట్టినా తిట్టినా లైంగిక దూషణ చేసినా, దౌర్జన్యం చేసినా, దోపిడి చేసినా, గాయపర్చినా ఎలాంటి శారీరక హింస చేసినా బాలల్ని రక్షించేందుకు ప్రభుత్వాలు చట్టబద్ధంగా పాలనా పరంగా తగిన చర్యలు తీసుకోవాలి.

## బడి

(పిల్లవాడు బాగా చదవటల్లేదని, లేదా అల్లరిచేస్తున్నాడని, లేదా హోంవర్క్ చేయలేదని బాలుడ్ని కొట్టిన టీచర్)

టీచర్ : ఏరా! వెదవా! అల్లరి చేసి మిగిలిన పిల్లలను చదువుకోకుండా వాళ్ళను కూడా పాడుచేస్తున్నావా?

విద్యార్థి : లేదు మాష్టారు.

టీచర్ : నోర్ముయ్! దొంగముండా కొడుకా! నాకే ఎదురుచెప్తున్నావా? (అంటూ మళ్ళీ కొడ్తాడు)

(వాలంటీర్ వచ్చి ఆయన దగ్గర బెత్తం తీసుకుని విరగకొట్టి అవతల పారేస్తూ!)

వాలంటీర్ : సార్! బాలల్ని తిట్టడం, కొట్టడం ఇకపై చెల్లదుసార్! ఆ కాలం మారిపోయింది. అది నేరం – శిక్షార్హం – తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంరక్షకులు ఎవరైనా బాలలను తిట్టడం, కొట్టడం చేస్తే వాళ్ళ హక్కులను అవహరించడమే అవుతుంది. చేత్తో, బెత్తంతో కొట్టడానికి స్వస్తిచెప్పాలి. స్వేచ్ఛగా పెరిగే హక్కు పిల్లలకుంది. చిన్నారులను కొట్టడం చైనా, న్యూజిలాండ్‌లో నేరంగా భావించి చట్టం చేశారు కూడా. మీ పద్ధతులను మార్చుకొని వాళ్ళకు విద్యా బుద్ధులు నేర్పాలి – ఇకపై జాగ్రత్త వహించండి – మీ బాధ్యతలు మీరే తెల్సుకోవాలి.

**ఆర్టికల్ 20 : అనాథలు**

**ఆర్టికల్ 21 : దత్తత**

దత్తత బాలల ఇష్టానుసారమే జరగాలి. దత్తత దేశంలోపలనే కాకుండా దేశం వెలుపల కూడా ఇవ్వవచ్చును.

**ఆర్టికల్ 22 : శరణార్థులు**

శరణార్థులుగా మారిన బాలలకు మానవతా దృక్పథంతో సాయం చేయ్యాలి. బాలలు వారి తల్లిదండ్రులను ఇతర కుటుంబ సభ్యులను కనుగొనేందుకు ప్రభుత్వాలు ప్రయత్నించాలి.

**ఆర్టికల్ 23 : ప్రోత్సాహం**

మానసికంగా, శారీరకంగా వికలాంగులైన బాలలు సంపూర్ణమైన సగౌరవమైన జీవితాన్ని గడిపేలా తోడ్పడాలి. వారి ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలి.

## గూడెం

మధ్యవర్తి : మీ పిల్లల్ని మేం తీసుకెళ్తాం – ఉదయం నుంచి రాత్రిదాకా మీకు అద్దె ఇస్తాం – తీసుకెళ్ళి మళ్ళీ జాగ్రత్తగా తీసుకొస్తాం సరేనా. ఇదిగో రూ. 100/– అద్దె మాములుగా రూ. 50/– అంగహీనులు కనుక మీకు వంద ఇస్తున్నాం సరేనా!

తల్లి : సరే జాగ్రత్త బాబూ!
(అని పైసలు తీసుకొని పిల్లవాడిని అప్పజెబుతారు) ఆ పిల్లవాడ్ని తీసుకెళ్లి బస్‌స్టాండ్‌లోనూ, రైలు పెట్టెల్లోనూ, బజార్లలోనూ తిప్పి బిచ్చమెత్తి రోజూ 500 సంపాదించి తిరిగి తీసుకొచ్చి గూడెంలో అప్పచెబుతారు.

సంత : అమ్మాయిలను (బాలికలను) ఎక్కడినుంచో తీసుకొచ్చి దళారీలకు అమ్మడం, వారిదగ్గర పది, పదిహేను వేలు వీలయినంత సొమ్ము తీసుకొని అమ్మేయడం – వాళ్ళను వ్యభిచారిణిలుగా వేశ్యగృహాలకు అమ్మి సొమ్ము చేసుకోవడం.

**ఆర్టికల్ 24 : ఆరోగ్యం**

ప్రతిబాలుడు ఆరోగ్యంగా జీవించే హక్కు వుంది.

**ఆర్టికల్ 25 : సమీక్షలు**

బాలల ఆరోగ్య పరిరక్షణకు చేసే చికిత్సక్రమంలో వైద్యులు వారి నియమిత కాల పరిధులను పాటిస్తూ సమీక్ష చేయ్యాలి. అలా ప్రభుత్వం నుంచి జాగ్రత్తలు తీసుకొనబడడం బాలల హక్కు.

**ఆర్టికల్ 26 : భద్రత**

బాలలు సమాజిక భద్రత పొందే హక్కు వుంది. బాలల సమగ్రాభివృద్ధిని పొందేందుకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా ప్రోత్సహించాలి.

**ఆర్టికల్ 27 : జీవన ప్రమాణం**

ప్రతి బాలుడు తన శారీరక, మానసిక, నైతిక, సాంఘిక అభివృద్ధికి అనువుగా తల్లిదండ్రులు / సంరక్షకులు వారి ఆర్థిక పరిస్థితుల్తో, స్తోమతల్తో బాలల జీవన ప్రమాణాన్ని పెంపొందించేందుకు శ్రద్ధ తీసుకోవాలి.

**ఆర్టికల్ 28 : చదువు**

ఉచిత నిర్బంధ విద్యను పొందడం బాలల హక్కు.

## గూడెం

(ఆడపిల్లల తండ్రి, బడికి చేర్చే వాలంటీరు)

వాలంటీరు : మీ పాపను స్కూల్‌కి పంపండి – వారికి ఉచిత విద్య అందిస్తుంది ప్రభుత్వం. తిండి వాళ్ళే పెడతారు – మీ పిల్లల భవిష్యత్ బాగుంటుంది. దాంతో మీరూ బాగుపడతారు.

తల్లి : వద్దుబాబు వద్దు – నాలుగిళ్ళలో పనిచేసుకుంటే మాకు లోటులేదు – ఇద్దరు పిల్లలూ సంపాదిస్తే మేము పనిలోకి వెళ్ళక్కర్లేదు.

వాలంటీరు : వయస్సులోవున్న పిల్లల్ని అలా పంపకూడదు – అలాచేయడం వల్ల మీకు అన్యాయం జరుగుతుంది. వాళ్లు ఆ పిల్లల చేత ఏం పనులు చేయిస్తారో, మీకు తెలుసా? పిల్లలు డబ్బుకు ఆశపడి అవినీతికి పాల్పడతారు – మేం చెప్పినట్లు చదివించండి – మీ కోసమే మేం చెప్పేది.

తండ్రి : చదివి ఏమి ఉద్ధరిస్తారు? చదువుకి అంతెక్కడ? చెప్పింది చాలు – మీరు వెళ్ళండి – మా పిల్లలు – మా ఇష్టం.

వాలంటీర్ : పిల్లల్ని చదివించడం తల్లిదండ్రుల, సంరక్షకుల బాధ్యత – వారిని తీర్చిదిద్దకపోతే మీకే కాదు – ప్రభుత్వానికి కూడా నష్టమే – పిల్లల భవిష్యత్తు అధోగతిపాలవుతుంది. మీకు చదువులేకపోవడం వల్లే మీరిలా తెలియక మాట్లాడుతున్నారు. వాళ్ళనైనా చదివించి మీరు బాగుపడండి – మాకోసం కాదు, మీ కోసమే చెబుతున్నాం – చదువు కోవడం మీ పిల్లల హక్కు. ఆ హక్కును మీరు కాదనలేరు – వారి హక్కులను కాపాడే బాధ్యత పెద్దలదే –

తెలుసుకొని పిల్లల్ని బడికి పంపండి – పంపకపోతే అది చట్టరీత్యా నేరం.

**ఆర్టికల్ 29 : విద్యా లక్ష్యం**

విద్య బాలల పరిపూర్ణ వ్యక్తిగత వికాసానికి, వారి సహజ శక్తుల అభివృద్ధికి తోడ్పడాలి. బాలలు విద్య ద్వారా పొందిన వికాసం వివిధ భాషల సంస్కృతులను గౌరవించేలా వుండాలి.

**ఆర్టికల్ 30 : మైనార్టీలుమ**

భాష, తెగ, మతపరంగా దేశంలో మైనారిటీలు వుంటే వారు ఆ వర్గానికి కల్పించిన ప్రయోజనాలను అనుభవించే హక్కు వారికుంది. అంటే వారికి తమ సంస్కృతిని, మత సంప్రదాయాన్ని పాటించేందుకు, భాషని వ్యవహరించేందుకు హక్కు వుంది.

**ఆర్టికల్ 31 : సాంస్కృతిక కార్యక్రమాలు**

బాలలకు విశ్రాంతిగా వుండే హక్కు వుంది. ఆటలు వినోద కార్యక్రమాల్లో సాంస్కృతిక కళా రంగాల్లో కార్యక్రమాల్లో పాల్గొనే హక్కు వారికుంది.

## తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సంఘం

## (P&T Association & School Management Committee)

టీచర్ : బాలల వ్యక్తిత్వంతో, తమ భావాలతో, సొంత అభిప్రాయాలతో ఎదుగుతున్న వ్యక్తులుగా బాలలను గుర్తించాలి.

ఒక తల్లి : బాలలు వారి జీవితానికి సంబంధించిన సమస్యలపై వారి తమ అభిప్రాయాల్ని తెలియజేసే స్వేచ్ఛను వారికివ్వాలి.

తండ్రి : బాలల సంఘాలు, క్లబ్బులు ఏర్పాటుచేసుకొనే బాలలను ప్రోత్సహించాలి.

టీచర్ : 1) మన ప్రభుత్వం, పాలకులు, అధికారులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బాలలహక్కులను గురించి తెలుసుకొని, వాటిని పిల్లలకు అందించేలా మనం కృషి చేయాలి. అప్పుడే మనం బాలల హక్కులను కాపాడి, పెద్దల బాధ్యతలను నెరవేర్చిన వాళ్ళమవుతాం.

2) బాల్యదశ నుండి బాలబాలికలు చదువుకొనడానికి సమాన అవకాశాలు కల్పించాలి.

3) సాంకేతిక, వృత్తి పరమైన విద్యలను అందుబాటులోనికి తేవడం మన బాధ్యత.

4) బాలలకు సంబంధించిన అన్ని విషయాల సమాచారం వారికి అందుబాటులోకి తేవాలి.

5) బాలలు మధ్యలో బడి మానేయకుండా చూడాలి.

6) ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పిల్లలు పాల్గొనడానికి ప్రోత్సహించాలి.

**ఆర్టికల్ 32 : పని నుంచి విముక్తి**

ప్రమాదకరమై పనులు గనుల్లో, పేలుడు పదార్థాల తయారీలో తివాచీల తయారీ పరిశ్రమల్లో, హోటళ్ళలో బాలల్ని పనికి పంపరాదు.

## పూరి గుడిసె

(తల్లి, తండ్రి, పిల్లలు గంజితాగుతూ వుంటారు. ఇంతలో ఒక హోటల్ యజమాని వస్తాడు)

యజమాని : ఓరేయ్! రంగయ్యా!

పిల్ల తండ్రి : అయ్యా!

యజమాని : ఏదిరా నాకివ్వవల్సిన బాకీ, 10 వేలు

తండ్రి : ఇస్తానయ్యా! వచ్చే నెలలో ఇచ్చేస్తాను.

యజమాని : నీతలకాయ్, నువ్వెప్పుడివ్వాలి – నాకు తెలుసు – నీ సంగతి? అంతవరకు మీ కుటుంబం అందరూ వచ్చి నా పొలంలో పని చెయ్యండి. మీ అప్పు తీరే వరకూ.

తండ్రి : లేదయ్యా! మాకు తిండి లేక బాధపడుతున్నాం – అలా అనకండి.

యజమాని : నేను తిండిపెడతా – రండి.

తండ్రి : వద్దు బాబు!
(అని కాళ్ళావేళ్ళా పడతారు – అతను ఒప్పుకోడు)

తండ్రి : అయ్యా! మా అబ్బాయిని తీసుకెళ్ళండి – మీ అప్పు తీరే వరకు మీ దగ్గర పని చేయించుకోండి – మమ్మల్ని వదిలిపెట్టండి.

యజమాని : సరే – పదరా! బాబూ! అని 10 ఏళ్ళ బాలుడ్ని తీసుకుపోతాడు (వెట్టిచాకిరికోసం)

వాలంటీరు : మీ అబ్బాయిని తాకట్టుపెట్టే హక్కు మీకు లేదు – వెట్టి చాకిరికి కుదర్చడం – ఇది చట్టరీత్యా నేరం.

**ఆర్టికల్ 33 : మత్తుమందులు**

మాదకద్రవ్యాల వాడకం నుంచి రక్షించబడటం బాలల హక్కు. మాదకద్రవ్యాల ఉత్పత్తిలోను, వాటిని వినియోగించడంలోనూ బాలలను ఉపయోగించడం బాలల హక్కుల ఉల్లంఘన

అవుతుంది. తండ్రి / సంరక్షకులు తమ బాలల్ని మత్తు పదార్థాల (విస్కి, సారాయి) వంటి వాటిని తెచ్చేందుకు ఉపయోగించరాదు.

## గూడెం

(తల్లిదండ్రులు, పిల్లలు ఆకలిబాధతో వుంటారు)

ఉపాధ్యాయుడు : మీ అబ్బాయిని స్కూల్‌లో చేర్చండి. మీ కుటుంబానికి మేలు కలుగుతుంది.

తండ్రి : స్కూల్‌కి పంపలేము – పైసల్లేవ్ – తిండిలేదు.

ఉపాధ్యాయుడు : పైసలక్కర్లేదు – ఉచిత విద్య నేర్పుతారు. వాళ్ళే అన్నం పెడ్తారు.

తండ్రి : అదిసరే – వాడి సంపాదన మాకు వుండదుగా – నెలకి రూ. 300 సంపాదిస్తాడు – వాడిని వదలలేము.

ఉపాధ్యాయుడు : మీరు పనిచేసి సంపాదించుకోండి – వాడిని స్కూల్‌కి పంపించండి – మీకు భవిష్యత్‌లో ఉపయోగపడతాడు.

తండ్రి : చాలు చాల్లేవయ్యా చెప్పావ్! బడి వద్దు బండావద్దు, షాపుల్లో, హోటల్లో, ఇటుకల బడ్డీల్లో, యంత్రాల్లో, మిల్లుల్లో, గృహనిర్మాణాల్లో పనికి పంపమని ఎగబడి తీసుకెళ్తున్నారు. బాణాసంచా తయారీకి, మాదకద్రవ్యాల వ్యాపారానికి పంపితే ఇంకా లాభసాటిగా వుంటుంది – తెలుసా? అంతకంటే సంపాదన ఏముంది. ఈ వయస్సు నుంచి సంపాదిస్తే మమ్మల్ని ఆదుకుంటాడు.

ఉపాధ్యాయుడు : నువ్వు చేసే పని చట్టరీత్యా వ్యతిరేకం – తల్లిదండ్రుల్ని దండిస్తారు తెలుసా? పిల్లల్ని చదివించాలి. అది మీ బాధ్యత.

## మధ్య తరగతి కుటుంబం

(పిల్లలు చదువుకుంటున్నారు. బయటినుండి వచ్చిన తండ్రి)

తండ్రి : ఓరేయ్ సీను! 10రూ. తీసుకెళ్ళి ఒక సిగరెట్ ప్యాకెట్ తీసుకురారా!

కొడుకు : నేను చదువుకోవాలి?

తల్లి : వాడ్ని పంపుతావేమిటి? వాడు చదువుకుంటున్నాడు – మీరెళ్ళి తెచ్చుకోండి.

తండ్రి : ఆ చదివి ఉద్ధరించాడు. తర్వాత చదువుతాడులే – ముందు వెళ్ళిరమ్మను.

కొడుకు : నేను వెళ్ళను.

**ఆర్టికల్ 34 : నిర్బంధం**

దూషణ, దోపిడీలకు గురికాకుండబడే హక్కు బాలలకుంది.

**ఆర్టికల్ 35 : అమ్మకం**

బాలల అపహరణ, అమ్మకం, వర్తకాలను తీర్మానం వ్యతిరేకిస్తుంది. తల్లిదండ్రులు / సంరక్షకులు వారి అప్పులు తీర్చేందుకు బాలల్ని జీతాలకి పెట్టడం, అమ్మడం, వారి హక్కుల ఉల్లంఘన అవుతుంది.

## గూడెం

(గూడెంలో తల్లి పిల్లలు వుంటారు)

దళారీ : ఇదిగో! రూ. 50 పాపను తీసుకెళ్తున్నా – సాయంకాలం 6 గం. తీసుకొస్తా! సరేనా

తల్లి : జాగ్రత్తయ్యా! పాలు పట్టించు

(ఆ పిల్లని తీసుకెళ్ళి ఫుట్‌పాత్ మీద తువ్వాలు వేసి పడుకోబెట్టి అడక్కుంటాడు – ఆ పిల్లని ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర చూపి అడుక్కుంటాడు. ఇంటింటికి వెళ్ళి తల్లిలేని పిల్లని చెప్పి అడుక్కుని సంపాదిస్తాడు. తిరిగ గూడెంలో తల్లిదండ్రులకు అప్పచెప్పుతాడు.)

**ఆర్టికల్ 36 : దోపిడి**

బాల సంక్షేమానికి దోపిడి ఏ రూపంలో వున్నా ప్రభుత్వాలు అంతర్జాతీయ సహకారంతో నిషేదించాలి.

**ఆర్టికల్ 37 : శిక్షలు**

18 సంవత్సరాల లోపు వయస్సు బాలల్ని విడుదల చేయడానికి వీలులేని నేరాల్లో ఉరిశిక్షగాని, యావజ్జీవ శిక్షగాని విధించరాదు.

**ఆర్టికల్ 38 : యుద్ధసమయాల్లో**

పదిహేనేళ్ళ లోపు బాలల్ని యుద్ధంలో చేర్చుకోకూడదు. అందుకు గాను భాగస్వామ్య దేశాలు తగు చర్యలు తీసుకోవాలి.

**ఆర్టికల్ 39 : నిందితుడు**

శాసనాన్ని ఉల్లంఘించినట్టి ప్రతి బాలునికి, గౌరవం విలువల గురించిన వివేకం అతనిలో

కలిగేలా చేయాలి. తద్వారా బాలునికి మానవ హక్కుల పట్ల ఇతర ప్రాథమిక హక్కుల పట్ల గౌరవాన్ని పెంచాలి. అందుకు అవసరమైన సభ్యదేశాల సహకారాన్ని తీసుకోవాలి.

**ఆర్టికల్ 40 : ఆటంకరాహిత్యం**

ఆయా దేశాల చట్టాలు, అంతర్జాతీయ చట్టాలు, బాలల హక్కులకు మద్దతుగా వుంటే తీర్మాణం అమలు చేయడం సాధ్యం అవుతుంది.

స్త్రీ ఒక సృష్టికర్త – సృష్టి భర్త – ఆమె కార్యశీల. ఒక వటవృక్షం – సహనశీల – దయామయి – ఆమె అబల కాదు – పురుషసమాజంతో పోటీపడి వారితో సమాన హోదాలో నిలబడుతుంది – వర్తమానంలో ఆమె చేయలేని పనిలేదు – మొదటిగా చెప్పాలంటే ఆమె అమ్మ – తర్వాత వైద్యురాలు, ఉపాధ్యాయురాలు, రైతు, లాయరు, సంఘసేవకురాలు, ఇంజనీర్, శాస్త్రవేత్త, క్రీడాకారిణి, న్యాయమూర్తి కళాకారిణి, పైలట్, పాలనాధ్యక్షురాలు, సర్వం సమకూర్చే దేవత. శృంగారాన్ని రంగరించి, భర్తకు సహకరించి, మెప్పించి, సంతానాభివృద్ధిచేసి కాలధర్మాన్ని, యుగధర్మాన్ని పాటిస్తూ 'అమ్మ'గా అమ్మమ్మగా తాతమ్మగా అవతారాలు ఎత్తుతుంది – నిరంతర త్యాగశీలి – నిర్విరామ కృషే ఆమె జీవితం.

శిశువుని కని తల్లిగా మారుతుంది. గర్భంలో జీవంపోసి, తన రక్తాన్ని పాలుగామార్చి తన శిశువులకిచ్చి ప్రాణాన్ని నిలబెడుతుంది. తల్లి పాలకు మించిన ఔషధం లేదు పిల్లలకి – మొట్టమొదటి పిల్లలు రుచిని చూసేది తల్లిపాలే – ఆ పాలే పిల్లలకు జీవనాధారం – వారిని పెంచి పెద్ద చేసేవి ఆపాలే – తల్లిపాలు పొందలేనివారు దురదృష్టవంతులు – తల్లిపాలు తాగిన వారే సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారు – కలకాలం జీవిస్తారు – తర్వాతే ఆవుపాలు – మిగిలినవన్నీ కడుపునింపేవేగాని, నిరుపయోగమైనవే – అవి జీవితంలో రోగాలకు కారణం – మనోవేదనకు కారణం. అంగవైకల్యానికి ప్రేరణం. దేవుడు అన్నిచోట్ల వుండలేక ప్రతిమనిషికీ పుట్టుకనీ, ప్రేమనివ్వమని అమ్మల్ని సృష్టించాడు, కాని అమ్మలే పిల్లల్ని కాటువేస్తే? కంచే చేనుమేసినట్లు. – క్షణికావేశంలో పెళ్ళి కాకుండా తల్లులయి, పిల్లల్ని కని వాళ్ళను అనాథలు చేస్తున్నారు – రైలు పెట్టెలో వదిలివేయడం, కుప్పతొట్టిపాలు చేయడం, పిల్లల్ని తల్లిప్రేమకు అనర్హుల్ని చేయడం దారుణం – అక్రమ సంతానాన్ని తయారుచేసి భూమికి భారాన్ని పెంచి దేశానికి పాపాన్ని పంచుతున్నారు. తమ పిల్లల పట్ల జంతువులకుండే బాధ్యత, మమకారం మానవులకు లేకుంటే, కనికరం లేకుండా బంధాన్ని తెంచుకొనిపోతుంటే ఆ భారాన్ని ఎవరు మోస్తారు? తల్లులూ! ఆలోచించండి – మీ పాపాల్ని ప్రక్షాళన చేసుకొని తల్లిగా, మాతగా జీవించడం నేర్చుకొండి – అలాగే ఆడపిల్ల పుడుతోందని భ్రూణహత్యలకు

పాల్పడకండి. మీరు, మీలాగే మీ అమ్మాయిలను పెరగనివ్వండి – స్త్రీమహిళాశక్తి – ఆశక్తిని ఆపడానికి ప్రయత్నించకండి. పువ్వులా నవ్వుతూ గడపవల్సిన బాల్యం, ఓదార్చి లాలించే వాళ్ళు లేక, ప్రేమించే వాళ్ళు లేక అడుగడుగునా అవమానాలు భరిస్తూ తనవాళ్ళెవరో తెలియక బాధపడే పసిమొగ్గలు బాలలే – పడిలేస్తూ పరుగిడే మహాప్రజ, దానిని పట్టించుకోవడం లేదని ఆవేదనతో చిన్నారులు విలపిస్తున్నారు.

బాలకార్మికులుగా వారి అవస్థలను చూసి పట్టించుకోనివారిని ఎవరేమంటారు? అదివాళ్ళ ఖర్మ అని ఊరుకుంటే ఎలా?

ఆలోచించండి! ఆదరించండి! ఆదుకోండి!

## భారత ప్రభుత్వ కార్మిక మరియు ఉపాధి కల్పన మంత్రిత్వశాఖ

ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం 12 జూన్. బాల కార్మిక వ్యవస్థ సాంఘిక దురాచారం. బాలల విద్య, ఆరోగ్యం, మానవహక్కులు, భవిష్యత్తును హరింపజేస్తాయి. బాలకార్మిక ప్రొహిబిషన్ మరియు రెగ్యులేషన్స్ చట్టం క్రింద 14 సం॥ వరకు వయస్సు గల బాలల ఉపాధికోసం 16 వృత్తులు 65 ప్రక్రియలు నిరోధించబడ్డాయి. వీటిలో దాభాలు / టీషాపులు, రోజ్‌సైడ్ తినుబండరాలలో డొమెస్టిక్ సర్వెంట్లుగా పనిచేయడం, నిర్మాణ కార్యకలాపాలు, కార్పెట్ వీవింగ్, డైవింగ్, స్టోన్ గ్రైండింగ్, మెకనైజెడ్‌ఫిషింగ్, స్లేట్ స్టోన్ మైనింగ్, స్టోన్ క్వారీలు, పశువధపరిశ్రమ, సిండర్‌విక్కింగ్, బీడీ తయారీ రంగాలు.

నేషనల్ చైల్డ్ లేబర్ ప్రోజక్ట్ పథకం క్రింద ప్రమాదకరమైన పని నుండి విముక్తి కల్పించబడిన బాలలను ప్రత్యేక పాఠశాలలకు పంపడం జరుగుతుంది. అక్కడ వారికి బ్రిడ్జింగ్ ఎడ్యుకేషన్, ప్రీ – ఒకేషనల్ స్కిల్స్, స్టైఫండ్, మధ్యాహ్న భోజనం, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు కల్పించబడతాయి.

## కమీషనర్ : ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ – 2005

భారత రాజ్యాంగ చట్టంలో బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక కోర్టులను నెలకొల్పి అనతికాలంలో నేరాలను విచారించి తీర్పు చేప్పే విధానాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమీషన్ ఇండియాలో అన్ని రాష్ట్రాలలోను (జమ్మూ, కాశ్మీర్ మినహా) అమలులో వుంటుంది.

అనాథ బాలలు, జైలుశిక్ష అనుభవిస్తున్న బాలలు, టెర్రరిజం, మత కల్లోలాలు, వరదభీభత్సాలు, హెచ్ఐవి, ఎయిడ్స్, వ్యభిచారాలు మొదలగు వాటి గురించి అధ్యయనం

చేసి, వీటికి తరుణోపాయాన్ని సూచించవలసిన బాధ్యత వారికప్పగించారు. బాలల హక్కులను గురించి అందరికీ తెలియజేయడానికి పబ్లికేషన్స్, మీడియా, సెమినార్లు, మొదలగు వాటిపై దృష్టి సారించి కృషి చెయ్యాలి. బాలల హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత వారికప్పగించారు.

## క్రిస్ట్ ఛైల్డ్ రైట్స్ ఇనీషియేటివ్ ఫర్ షేర్డ్ పేరెంటింగ్

పిల్లల పెంపకం విషయంలో న్యాయస్థానాలు తల్లిదండ్రులిద్దరికీ సమాన అవకాశాలు కల్పించాలని పోరాడే ఏకైక సంస్థ క్రిస్ట్. భార్యా భర్తలకు విడాకులిస్తున్న నాయస్థానాలు చిన్నారుల బాధ్యత విషయంలో తల్లికి ఎక్కువ అవకాశాలు కల్పిస్తూ తండ్రికి తక్కువ అవకాశాలు కల్పిస్తున్నాయని వారి అభిప్రాయం. కొన్ని సందర్భాలలో చిన్నారులకు ప్రేమను అస్వాదించాలన్న తండ్రులు ఒంటరులవుతున్నారని, మానసికంగా కృంగిపోతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు – సమాన హక్కులను కల్పించేలా న్యాయస్థానాలు చట్టాలను రూపొందించాలని అన్నారు. ఈ కేసులకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయ్యాలని సూచించారు. గృహహింస చట్టం **(IPC)** 498 ప్రకారం భార్యాభర్తలలో ఎవరిది తప్పు వుందో వారికి శిక్షపడేలా చూడాలన్నారు. మహిళలకు అన్యాయం జరిగినప్పుడు స్పందించే న్యాయస్థానాలు పురుషులకి అన్యాయం జరిగితే స్పందించకపోవడం సరికాదని సుప్రీంకోర్టు ఈ విషయంలో జోక్యం చేసుకొని తల్లిదండ్రులకు పిల్లల బాధ్యత సమానంగా అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## MV ఫౌండేషన్

ప్రజాప్రభుత్వంలో తల్లుల, బాల బాలికల చావులకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఇంటెగ్రేటెడ్ ఛైల్డ్ డవలప్‌మెంట్ సర్వీసు **(ICDS)** సెంటర్స్, బాల్వాడీస్, డేకేర్‌సెంటర్స్, ప్రైమరీస్కూల్స్ 1974లోని జాతీయ పిల్లల పాలసీని అమలు చెయ్యాలని చెప్పబడింది. పిల్లలు పుట్టకముందు, పుట్టిన తరువాత వారికి అవసరమైనంత సహాయాన్ని అందజెయ్యాలని నిర్దేశించారు. భారతప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ డవలప్‌మెంట్ – **నేషనల్ పాలసీ ఆన్ చిల్డ్రన్ ఎడ్యుకేషన్ 1986 ప్రోగ్రామ్ ఆఫ్ ఏక్షన్ అమలు చెయ్యాలి.**

భారతదేశంలో బాలల మృతి 67 **Per** 1000. తల్లుల మృతుల సంఖ్య 540 **Per** 1,00,000/– వుంది. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించి మృతుల సంఖ్య తగ్గేలా చూసే బాధ్యత తీసుకోవాలి. ఇండియాలో ఈరోజు 296 మిలియన్ల ప్రజలు చదవడం, వ్రాయడం రానివాళ్ళు వున్నారు. ప్రపంచంలోని ఏదేశంలోను ఇంతటి దారుణ పరిస్థితి లేదు. అందరి

బాలలకు చదువు రావాలంటే, బాలకార్మికులు లేకుండా చెయ్యాలి. బాలలందరు బడిలో చేరాలంటే ప్రతి ఒక్క బాల కార్మికుడిని పని మాన్పించడం వల్లే జరుగుతుంది. సమాజంలో అందరూ కలిసికట్టుగా అందరి పిల్లల్ని చదివించాలనీ, పిల్లల్ని పనిలోకి పంపకూడదనీ ప్రతినపూనాలి. పనిలోకి పంపే బదులు బడికి పంపాలని శపథం చేయ్యాలి. బీదరికం వల్లే పిల్లలను పనికి పంపుతున్నారనీ, చదువుకు దూరం అవుతున్నారని ఒక వాదన వుంది.

బాలల హక్కులను గురించి ర్యాలీలు నిర్వహించి, పల్లె పల్లెకు, ఇంటింటా, వీధి వీధిన ప్రజల కోసం మీటింగ్‌లు నిర్వహించి అదందరికీ తెలిసేలా చెయ్యాలని **MV** ఫౌండేషన్ అభిప్రాయపడింది. పబ్లిక్ బస్‌స్టాప్స్‌లోను, కమ్యూనిటీ హాల్స్‌లోను, త్రాగేనీటిని పంచే స్థలాల్లోను ఈ విషయాల్ని సంభాషించడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది.

పెద్ద కులాల వారు తమ పొల్లాల్లో, ఫ్యాక్టరీలలో బీదల బాల బాలికలను ఉపయోగించుకుని పనిలో పెట్టుకుని లాభాలు పొందడం వల్ల పిల్లలు బడికి వెళ్ళే అవకాశాలు తగ్గిపోతున్నాయని **MV** ఫౌండేషన్ అభిప్రాయపడింది.

పల్లెలోని పంచాయితీరాజ్‌లు, సర్పంచ్‌లు ఈ విషయాలను లోకల్ బాడీస్ / సంస్థలతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుని, పిల్లల్ని బడికి పంపే విధానాన్ని అమలు చేసేలా చూడవలసిన బాధ్యత వున్నట్లు సూచించారు.

## బాలనేరస్తులకు శిక్ష - శిక్షణ

## కోర్టు

(బోనులో పదేళ్ళ అబ్బాయి నిలబడి వుంటాడు. జడ్జి, పి.పి. లాయరు. కోర్టు వాతావరణం)

పి.పి. : మిలార్డ్! ఈ అబ్బాయి స్కూల్లో, తోటి విద్యార్థి దగ్గర డబ్బు దొంగిలించాడు – పరుగెత్తుతుంటే పట్టుకోబోయిన ఆ విద్యార్థి మీద తిరగబడి కొట్టి తోసివేయడంతో తలపగిలి ఆ విద్యార్థి చనిపోయాడు. ఈ విధంగా దొంగతనం, అమానుషమైన హత్య చేసిన ఈ అబ్బాయిని తగిన విధంగా శిక్షించవలసినదిగా కోర్టువారిని కోరుతున్నాను.

జడ్జి : బాబూ! ఈ కేసులో నువ్వు చెప్పుకోవలసినది ఏమైనా వుందా?

అబ్బాయి : (ఏడుస్తూ, కళ్ళు తుడుచుకుంటూ) సార్! నేను ఈ హత్య చెయ్యలేదు. అతని దగ్గర 200 రూపాయలు వున్నాయని చూసి, నా దగ్గర స్కూల్‌ఫీజు కట్టడానికి డబ్బుల్లేక అతని బాక్సులో నుంచి దొంగిలించాను. మా నాన్న తాగుబోతు.

అమ్మను, చెల్లెల్ని, నన్నూ ఎప్పుడూ కొడుతాడు, తిడతాడు. ఇంట్లో అన్ని ఎత్తుకుపోయి అమ్ముకుని తాగేస్తాడు. మా అమ్మ జబ్బు మనిషి – ఏదో కూలినాలి చేసి సంపాదించిన సొమ్ముతో మమ్మల్ని పోషిస్తుంది. అందరిలాగా చదువుకోవాలని, మంచి ఉద్యోగం చేసి అమ్మను, చెల్లిని సుఖపెట్టాలని నా కోరిక – నాకు ఎక్కడా డబ్బు పుట్టలేదు – ఆ అబ్బాయి చూడకుండా దొంగిలించి పారిపోతుంటే ఆ అబ్బాయి వెంట పడ్డాడు. నేను చంపాలని చంపలేదు సార్! నన్ను కపాడండి.

## క్లాస్ రూం

టీచర్ : అలాంటి వాళ్లను బాలనేరస్తులంటారు. తెలిసీ తెలియని వయస్సులో నేరాలు చేసేవాళ్ళే బాల నేరస్తులు – సమాజంలో సహజంగా ఉండే అనేక ఎగుడు దిగుడు పరిస్థితులవల్ల బాలనేరస్తులుగా తయారవుతారు.

విద్యార్థి : ఎలా సార్!

టీచర్ : అసలే చదువులేకపోవడం, చదువుకుందామన్నా చదువుకునే పరిస్థితులు లేకపోవడం, తినడానికి సరైన తిండి, గుడ్డలు కట్టుకొవడానికి తగినంత డబ్బు లేకపోవడం – ఇలా ఎన్నో కారణాలు బాలనేరస్తుల్ని తయారు చేస్తున్నాయి. చిల్లర దొంగతనాలతో ప్రారంభించి, పెద్ద దొంగతనాలకు, దోపిడీలకు, హత్యలకు దారి తీస్తున్నాయి, చేయడానికి ఏపనీ దొరక్కపోతే బాలకార్మికులవుతారు. ఏపనీ దొరకని పిల్లలు ఈ కోవలోకి వస్తారు.

విద్యార్థి : ఇంకా ఏం కారణాలుంటాయి సార్!

టీచర్ : చిన్నతనంలో తల్లిదండ్రుల పోషణ, ఆదరణ, ఆప్యాయత సరిగ్గా లేని పిల్లలు కొందరు బాలకార్మికులుగా, కొందరు బాల నేరస్తులుగా, అసాంఘిక శక్తులుగా మారిపోతారు – ఎందుకో ఏర్పడిన చికాకుతో, ఎవరి మీద తీర్చుకోవాలో తెలియని కసితో, ఇంట్లోని వస్తువులు పగులగొట్టడం, కర్టెన్లను చించివేయడం, పూలకుండీలు నాశనం చెయ్యడం, అకారణంగా తోటి పిల్లలను కొట్టడం వంటి చిన్న చిన్న పిచ్చి పనులతో ప్రారంభించి, బీడీ, సిగరెట్ దురలవాట్లకులోనై క్రమక్రమంగా వీధిరౌడీల్లా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇది అంతగా చిన్న కుటుంబాల పరిస్థితి అయితే చేతినిండా డబ్బుండి, పసితనంలో తల్లిదండ్రుల ఆప్యాయతకూ, క్రమశిక్షణకు నోచుకోని పిల్లలు ఏం చేయాలో

తోచని పరిస్థితికి లోనై మత్తుమందులు, డ్రగ్స్‌కు అలవాటుపడి చదువు అబ్బక జీవితాలు పాడుచేసుకుంటున్నారు. "మొక్కై వంగనిది మానై వంగునా" అన్న విధంగా చెడిపోతారు. సంఘ విద్రోహులవుతారు. వారితో బాటు కొందరిని పాడుచేస్తారు.

విద్యార్థి : దారుణం సార్!

టీచర్ : విద్యాబుద్ధులతో, క్రమశిక్షణతో పెరిగి, భావి భారత పౌరులుగా మారవలసిన పిల్లలు బాలకార్మికులుగా, బాల నేరస్తులుగా మారి దేశానికి దురదృష్టకరంగా తయారుకావడం ఘోరం కాకమరేమిటి? సంఘంలోని మోసగాళ్ళు, నేరస్తులు చిన్నతనంలోనే పిల్లల్ని ఎత్తుకొనిపోయి వాళ్ళని బాల కార్మికులుగా, బాలనేరస్తులుగా మార్చే సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఎత్తుకుపోయిన పిల్లల్ని తిట్టి, కొట్టి, నిర్బంధించి, తిండి పెట్టక బాధించి వాళ్ళ చేత దొంగతనం వంటి నేరాలు నేర్పి, దురలవాట్లకు లోనుచేసి, అదే ఆడపిల్లలనయితే వారిని వ్యభిచార వృత్తిలకి దించి – నేరస్తులిగా తయారుచేస్తారు. ఇలా బాలలు కొందరు నేరస్తులయి, వాళ్ళ వాళ్ళ జీవితాలను వ్యర్థం చేసుకోవడమే కాకుండా, సమాజానికి చీడపురుగులై రాష్ట్రాన్ని నాశనం చేస్తారు. దేశానికి శాపాలుగా మిగిలిపోతారు.

విద్యార్థి : అలాకాకుండా చెయ్యడం ఎలా సార్! ఈ ఘోరాలకు అంతం లేదా?

టీచర్ : వేరిగుడ్, చక్కని ప్రశ్న. పిల్లలు బాలకార్మికులుగా, బాలనేరస్తులుగా తయారు కాకుండా, దేశసౌభాగ్యంలో పాలుపంచుకునే అవకాశం ఉంది.

విద్యార్థి : ఏమిటి సార్! అది?

టీచర్ : తల్లిదండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచడం – వారి బాధ్యతలనూ, బాలల హక్కులను తెలుసుకొని వాటిని పాటించడం. అలాగే ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరు పిల్లలను వారి హక్కులను తెలుసుకుని పాటించడం చాలా అవసరం.

విద్యార్థి : ఇంకా!

టీచర్ : బాల కార్మికులను, బాలనేరస్తులను సంస్కరించడానికి వాళ్ళ జీవితాలు బాగుచేయడానికి భారతశిక్షాస్మృతిలో బాలనేరస్తుల చట్టం వుంది – దీన్నే 'జువనైల్ లా' అంటారు. తెలిసీ తెలియని వయస్సులో, అంతగా బుద్ధి వికసించని పరిస్థితిలో అనేక కారణాలవల్ల బాలనేరస్తులిగా తయారయ్యే పిల్లల మీద

సానుభూతితో, క్షమాభిక్ష పెట్టి వాళ్ళ జీవితాలను సరిదిద్దే చట్టం. ఇలాంటి వాళ్ళని జువనైల్ కోర్టులో జడ్జిగారు క్షమించి, వాళ్ళ ప్రవర్తన సరిదిద్దుకోవడానికి, చదువు నేర్చుకోవడానికి, వాళ్ళలో మార్పుతేవడానికి జువనైల్ స్కూల్‌కి పంపిస్తారు. అక్కడ మాములు నేరస్తులకు విధించే శిక్షలుండవు. స్కూలు ఆవరణ దాటకుండా నిర్బంధం మాత్రం ఉంటుంది – ఎవరికిష్టమైన రంగంలో వారికి శిక్షణ వుంటుంది.

విద్యార్థి : అయితే అది శిక్షకాదు సార్. శిక్షణే –

టీచర్ : అందుకే కదా! ఎందరో మహానుభావులు, సంఘ సంస్కర్తలు ఆలోచించి బాలనేరస్తుల, బాలకార్మికులను నిర్మూలించడానికి, జాతి మనుగడకోసం, సమాజక్షేమం కోసం ఎన్నో వ్యవస్థలు ఏర్పర్చారు – ఇలాంటి సంస్థల ద్వారా సంస్కరించబడిన బాలనేరస్తులు మారి, భావి జీవితంలో సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తయారవుతారు.

## బాల్యవివాహం (నాటిక)

(పెళ్ళిపందిరి 10 సం. పెళ్ళికూతురు, 15 సం. పెళ్ళికొడుకు, వారి వారి తల్లిదండ్రులు, వివాహానికి విచ్చేసిన పెద్దలు, బాజాభజంత్రీలు ఆనందంతో కళకళలాడుతూ వుంటుంది.)

## బడి

(బడిలో పిల్లలు (10, 15 సం.) ఒకచోట చేరి మాట్లాడుకుంటూవుంటారు.)

అమ్మాయి : మన ఫ్రెండ్ లలితకు పెళ్ళట

2వ అమ్మాయి : పెళ్ళా! 10 ఏళ్ళకే

3వ అమ్మాయి : వాళ్ళ అమ్మానాన్న తొందరపడుతున్నారు.

4వ అమ్మాయి : వాళ్ళ మామ్మకి తొంబై ఏళ్ళట. ఆమె బ్రతికుండగానే పెళ్ళిచేయ్యాలని.

1వ అమ్మాయి : పెళ్ళి చేసుకొని చదువుమానేస్తుందట.

2వ అమ్మాయి : మన స్నేహితురాలు కదా! ఆమె మనకు దూరమైపోతుందన్నమాట.

అందరూ... : అప్పుడే పెళ్ళేమిటి?

3వ అమ్మాయి : వెళ్ళి పెళ్ళి ఆపు చేయమందామా?

4వ అమ్మాయి : మనం చెబితే మనమాట వింటారా?

1వ అమ్మాయి : మనం చెప్పం.

2వ అమ్మాయి : మరి?

1వ అమ్మాయి : పోలీస్ రిపోర్ట్ ఇద్దాం -

2వ అమ్మాయి : అవును.

(అని అందరూ కదిలి వెళ్తారు.)

## పెళ్ళిమండపం

(పెళ్ళికి వచ్చిన పెద్దలు)

ఒకాయన : 10 సం. పెళ్ళికూతురు, 15 సం. పెళ్ళికొడుకు ఈడుజోడు ఇలా ఉండాలి.

మరొకాయన : చిన్నతనంలో పెళ్ళి చేస్తే ముద్దుగా ఉంటుంది.

మూడోవ్యక్తి : తరువాత అయితే మనం చెప్పినమాట వినరు.

4వ వ్యక్తి : ఈ వయస్సులో అయితే కట్నాలు-కానుకలు అంతగా ఉండవు. చదువులు పెద్దవైతే - కోరికలు పెద్దవవుతాయి.

(అని అనుకుంటూ వుంటారు. ఇంతలో ఆడపోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్స్ అక్కడికి వస్తారు.)

ఇన్‌స్పెక్టర్ : ఆగండి!

(పురోహితుడు పెళ్ళికొడుకు చేత పెళ్ళికూతురి మెడలో తాళికట్టించబోతూ ఆగిపోతాడు.)

యస్.ఐ. : ఏమిటది?

తల్లిదండ్రులు : పెళ్ళి

యస్.ఐ. : ఎవరికి

తల్లిదండ్రులు : మా అబ్బాయికి - వాళ్ళ అమ్మాయికి

యస్.ఐ. : కానిస్టేబుల్స్! వాళ్ళని అరెస్ట్ చెయ్యండి.

పెళ్ళికూతురు తల్లిదండ్రులు : ఏమిటీ అన్యాయం?

పెళ్ళికొడుకు తల్లిదండ్రులు : ఏమిటీ అక్రమం?

యస్.ఐ. : ఈ పెళ్ళే అన్యాయం - అక్రమం. ఇదేమైనా బొమ్మల పెళ్ళి అనుకున్నారా?

తల్లిదండ్రులు : మేమూ, మేమూ ఇష్టపడే చేస్తున్నాం - మీకేమిటి?

యస్.ఐ. : అదేం కుదరదు - పిల్లల్ని అడిగేరా?

(అడగలేదని తల్లిదండ్రులు తలవంచుకుంటారు.)

యస్.ఐ. : ఏం పిల్లలూ! మీకిష్టమేనా?

(పిల్లలు ఏమి తెలియక మాట్లాడరు.)

యస్.ఐ. : చూశారా! వాళ్ళకి పెళ్ళంటే ఏమిటో తెలియదు. బొమ్మల పెళ్ళిలా మీరు

చేస్తున్నారు. వాళ్ళు వద్దని చెప్పలేక ఊరుకున్నారు.

తల్లిదండ్రులు : అంటే పెద్దలమాట వినకుండా, మమ్మల్ని ఎదురించమంటారా?

యస్.ఐ. : పెద్దలు... పెద్దలట... ఏమిటయ్యా మీ పెద్దరికం – అభం, శుభం తెలియని పిల్లలకు పెళ్ళిచేసి వాళ్ళ జీవితాలను నాశనం చేస్తున్నారు.

తల్లిదండ్రులు : యస్.ఐ. గారూ! ఇది మా స్వవిషయం – మీరు అనవసరంగా వచ్చేరు. ఇది పిలవని పేరంటం.

యస్.ఐ. : కాదు, అవసరంగానే వచ్చాం – ప్రభుత్వం వాళ్ళు ఈ పెళ్ళికి రమ్మని పిలిస్తేనే వచ్చాం. పైగా కట్నం కూడా తీసుకుంటున్నారట.

తల్లిదండ్రులు : కట్నాలు లేవు, కానుకలు లేవు – అంతా అబద్ధం ఈ పెళ్ళికి కట్నం లేదు. ఏమిటి మధ్యలో ప్రభుత్వం అంటున్నారు. ఈ పెళ్ళికి వాళ్ళు పిలవడం ఏమిటి?

యస్.ఐ. : అదే మరి? ఎక్కడ అన్యాయం జరుగుతుందో – అక్కడికి మేం వస్తాం – న్యాయం జరిగేలా చూస్తాం.

తల్లిదండ్రులు : యస్.ఐ. గారూ! మీరు చెప్పేది మాకు అర్థం కావడంలేదు – మీరు పొరపాటున ఇక్కడికి వచ్చుంటారు?

యస్.ఐ. : పొరపాటున కాదు – ఈ పసివాళ్ళను కాపాడడానికే వచ్చాం. చూడండి రామయ్యగారూ? బాలలకు సరైన దృక్పథాన్ని అలవరచి వారిని ప్రగతి మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులపైనే వుంది.

(వివాహ వేదికపై పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు వింటూంటారు.)

యస్.ఐ. : అభం శుభం తెలియని బాల బాలికలకు వివాహాలు జరిపి వారి జీవితాలను సమాధి చేయకండి – బాల్యం చాలా విలువైనది. బాల్యంలో నేర్చుకోదగిన విద్య నేర్చుకోవాలి, లేకపోతే వారి చదువులకు ఆటంకం కల్గివాళ్ళు అజ్ఞానులవుతారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాతే వివాహాలు చెయ్యాలి. అప్పుడే ప్రేమ, అనురాగం, అభిమానం, అప్యాయత తెలుస్తాయి.

(పెళ్ళికూతురు తల్లిదండ్రులు ఆశ్చర్యంగా వింటారు.)

యస్.ఐ. : చైల్డ్ మ్యారేజ్ రిస్ట్రైంట్ ఆక్ట్ ప్రకారం అమ్మాయికి 18 సం. అబ్బాయికి 21 సం. వయస్సు వచ్చిన తర్వాతే పెళ్ళిళ్ళు జరగాలి. వివాహంలో అర్ధేచ, కామేచ, ధర్మేచ, నాతిచరామి. సప్తపది అంటే ఏమిటో తెలుసుకోగలగాలి.

అంతేగాని అక్షరాలు పూర్తిగా నేర్చుకోని చిన్నారులకు పెళ్ళిచేసి, మూడుముళ్ళతో బంధాన్ని ఏర్పర్చాలని ప్రయత్నించకండి. పెళ్ళంటే మూడుముళ్ళుకాదు – వేయ్యేళ్ళ పంటని గ్రహించండి.

(పెళ్ళికొడుకు తల్లిదండ్రులు ఆశ్చర్యపోతారు.)

యస్.ఐ. : ఈ వయస్సులో ఆవయవ నిర్మాణం సంపూర్ణత లేక వారి భార్యభర్తల సంబంధంలో, గర్భం దాల్చిన తర్వాత, మాతాశిశువులు అనారోగ్యంతో బాధపడడం, ఇద్దరికీ ప్రాణపాయం జరగడం కూడా చూస్తూవుంటాం. బాల్యవివాహాల వల్ల వారికి సెక్స్ గురించి, ప్యామిలీ ప్లానింగ్ గురించి తెలియక వాళ్ళ ఆరోగ్యం, వాళ్ళ పిల్లల ఆరోగ్యం పాడైతే ఎవరు బాధ్యులు?

(పెళ్ళికొడుకు తల్లిదండ్రులు ఆశ్చర్యం.)

యస్.ఐ. : తల్లిగా ఆమె బాధ్యతలు నిరవర్తించే పరిపక్వత రావాలి. లేకపోతే శారీరకంగా, మానసికంగా వారు కష్టనష్టాలను చవిచూడవలసి వస్తుంది. భర్త చనిపోతే భార్య సహగమనం చెయ్యాలనే ఆచారంతో ఎందరో చిన్నారులు శిక్షననుభవించారు. దాంతో రాజారామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం, గురజాడవంటి సంఘ సంస్కర్తల కృషితో పునర్వివాహాలు మొదలయ్యాయి. కాలంతో బాటు సమాజంలో మార్పులొచ్చాయి. బాల్యవివాహాలు చట్టపరంగా శిక్షార్హులని 'శారదా ఆక్ట్' వచ్చింది.

(పెళ్ళికూతురు తల్లిదండ్రులు ఆలోచనలో పడతారు.)

యస్.ఐ. : నేడు తల్లిదండ్రులు కూడా ఆడపిల్ల విషయంలో వివక్షత చూపే రోజులివి.

(పెళ్ళికి వచ్చిన పెద్దలు, పిన్నలు అవునన్నట్లు తలూపుతారు.)

యస్.ఐ. : ఆడపిల్లల్ని, కనడం, పెంచడం, వరకట్నాలు అధికంగా వున్న రోజుల్లో, బాధ్యతల నుండి తప్పించుకోవాలని శిశు హత్యలు, శిశువులను నడివీధిలో వదిలేసివెళ్ళిపోవడం జరుగుతుంది – దీని గురించి శ్రద్ధ వహించి వారిని రక్షించాలి.

వయస్సు పెరిగితే కట్నకానుకలు పెరుగుతాయనే అభిప్రాయంతో చిన్నప్పుడే పెళ్ళిళ్ళు చేయడం జరుగుతుందనో కన్యాశుల్కాన్ని ఆశించి బాలలకు వివాహాలు చేసి పెద్దలు వారి బాధ్యతలను మరచి నేరస్తులవుతారని కూడా అనుకోవల్సివస్తుంది.

(పెళ్ళికూతురు, పెళ్ళికొడుకు ఒకరినొకరు చూసుకుంటారు.)

యస్.ఐ. : చదువుకుంటామని, పెళ్ళిళ్ళు చేసుకోమని పిల్లలు అన్నాకూడా తల్లిదండ్రులు పట్టించకోకపోవడం వల్లనే, చేసేది లేక ఆత్మహత్యలకు పాలయిన సందర్భాలెన్నో వున్నాయి.

(పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు ఆశ్చర్యంగా చూస్తారు.)

యస్.ఐ. : బాల్యంలో పెళ్ళిళ్ళు చేస్తే, భవిష్యత్‌లో వారి మనోభావాలు కలవక బలహీనులయితే ఆత్మహత్యలు, విడాకుల కోసం కోర్టులను ఆశ్రయించడం జరుగుతోంది.

బాలల హక్కులను రక్షించడానికి చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీలు నెలకొల్పబడ్డాయి. వాటి వల్ల బాల్యవివాహాలు, బాలకార్మికులు, బాలల చదువులు మొదలయిన సమస్యలకు పరిష్కారం లభిస్తోంది.

బాలల హక్కులను కాపాడే బాధ్యత పెద్దలదని తెలుసుకోవాలి – ఆ బాధ్యతను నిర్వర్తించకపోవడం చట్టరీత్యా నేరమే అవుతుంది. ఈ విషయాలన్ని తెలుసుకుని, మీలాంటి పెద్దలు మారాలి.

రామయ్య : క్షమించండి యస్.ఐ గారూ! మీరు చెప్పినదంతా విన్నాక మాకు జ్ఞానోదయం అయ్యింది. మా తప్పును మీరు ఎత్తి చూపాక అర్థం చేసుకున్నాం – ఈ పెళ్ళివాయిదా వేసుకుంటాం – ఇన్ని విషయాలు తెలిపిన తర్వాత ఇంకా ఈ పెళ్ళి ఇపుడు ఎలా చేస్తాం – ప్రభుత్వం, చట్టం చెప్పినట్లే నడుచుకుంటాం – మమ్మల్ని క్షమించండి – మేం మారిపోయాం.

యస్.ఐ. : అలా మాటల్తో కుదరదు – ఈ కాగితాల మీద సంతకాలు చెయ్యండి – ఇలాంటి పెళ్ళిళ్ళు జరుపబోమనీ – ఎక్కడైనా జరిగితే అడ్డుకుంటామనీ – ఇది ముందు జాగ్రత్త.

(పెళ్ళికి వచ్చిన వాళ్ళంతా లేచి వెళ్ళబోతుంటారు.)

యస్.ఐ. : ఆగండి – మీరందరూ సాక్షి సంతకాలు చెయ్యాలి – ఇలాంటి పెళ్ళికి వెళ్ళకుండా మీకు ఇదొక గుణపాఠం కావాలి.

పెళ్ళికొడుకు : థాంక్యూ సార్!

యస్.ఐ. : థాంక్స్ చెప్పవలసినది నాక్కాదు. ఆ విద్యార్థులకి – వాళ్ళు చెప్పకపోతే మాకు తెలిసేదికాదు. మేము వచ్చేవాళ్ళం కాదు.

(అందరూ వెళ్ళబోయారు.)

యస్.ఐ. : పెళ్ళిఆగిపోయిందని వెళ్ళిపోకండి – పెళ్ళి ఆపుచేసి ఒక మంచి పని చేశారు కనుక, వివాహ భోజనం చేసి వెళ్ళండి.

–శుభం–



# తల్లి - తండ్రి, గురువు - దైవం

| | |
|---|---|
| **గురుర్ బ్రహ్మః గురుర్ విష్ణుః** | **మాతృదేవోభవ** |
| **గురుర్ దేవో మహేశ్వరః** | **పితృదేవోభవ** |
| **గురు స్సాక్షాత్ పరబ్రహ్మః** | **గురు దేవోభవ** |
| **తస్మై శ్రీ గురవే నమః** | **అతిధి దేవోభవ** |

గురువు : పిల్లలూ! మీరు స్కూల్‌కు ఎందుకెళ్తారు?

విద్యార్థి : చదువుకునేందుకు

గురువు : స్కూల్లో మీకు చదువు చెప్పేదెవరు?

విద్యార్థి : మాస్టారు

గురువు : ఆయన మీకు చదువు చెప్పి, మీ బాగోగులు కోరి, మీ భవిష్యత్‌కి పునాది వేసి, మీకు జ్ఞానాన్ని బోధించి, మీకు తెలియనివి తెలిసేలా చేసి, మీ జీవితాలకు బంగారు బాటలు వేయాలని పాటుపడేది మీ గురువే కదా!

విద్యార్థి : అవును

గురువు : అందుకే వారిని గౌరవించడం మన కర్తవ్యం – వారు లేకపోతే మనకు మార్గ దర్శకులెవరు? ఇంటి దగ్గర తల్లిదండ్రులు మన బాగు కోరితే, బడిలో గురువు మనకు విద్యాబోధన చేసి, మన బాగును కోరతారు.

విద్యార్థి : గురువు గారు మమ్మల్ని తిడితే? కొడితే?

గురువు : ఎందుకు తిడతారు? ఎందుకు కొడతారు? ఎందుకు కోప్పడతారు? మీ కోసమే. మీరు తప్పు చేస్తే, ఆ తప్పును సరిదిద్దడానికి అదొక పద్ధతి కనుక – ఆయనకు పనిలేక, తోచక మిమ్మల్ని తిట్టరు కదా! మనం ఏమి తప్పు చేసాం? గురువుగారు ఏమి చెప్పారు అని మీరు తెలుసుకొని, దానిని సరిదిద్దుకొని మళ్లీ అలాంటి తప్పు చేయకుండా వుండాలని మీరు నేర్చుకోవాలి.

విద్యార్థి : భయం మంచిదా? భక్తి మంచిదా?

గురువు : భయం ఉంటే తప్పు చేయరు. భక్తి ఉంటే మాట వింటారు. భయం, భక్తి రెండూ ఉండాలి. ఇంటిదగ్గర తల్లిదండ్రులంటే, బడిలో గురువంటే భయభక్తులుంటే, జీవితంలో మీరు పైకొస్తారు. రాణిస్తారు.

విద్యార్థి : పెద్దలంటే ఎవరు? వారిని ఎలా గౌరవించాలి?

గురువు : నీకంటే వయస్సులో పెద్దవాళ్ళు నీకు పెద్దలే. నీకంటే విద్యాధికులు నీకు పెద్దలే. ఒక్కొక్కచోట వయస్సులో నీకంటే చిన్నవాళ్ళయినా విద్యాధికులయితే, ప్రావీణ్యతను సంపాదించిన వారైతే వాళ్ళు పెద్దల క్రిందే లెక్క.

విద్యార్థి : బంధువులు, మిత్రులలో ఎవరు గొప్ప?

గురువు : అందరినీ గౌరవించాలి. మన బాగుకోరే వారిని మనం గౌరవించడం మన ధర్మం. డబ్బుంటే బంధుమిత్రులు చేరువవుతారు. వారిని జాగ్రత్తగా గమనించాలి. డబ్బు కోసమే

వారు మనదగ్గరకొస్తున్నారంటే వారిని దూరంగా ఉంచాలి. అంతేగానీ వారిని అమర్యాద చేయకూడదు.

విద్యార్థి : తల్లిదండ్రులు ముఖ్యమా? గురువు ముఖ్యమా?

గురువు : ఇంటిదగ్గర తల్లిదండ్రులు, బడిలో గురువు ముఖ్యం. తల్లీతండ్రీ నీ బాగునుకోరి నీకు తిండి, బట్ట, పుస్తకాలు కొనిచ్చి, నీ ఆరోగ్యం గురించీ, మంచిచెడ్డలు చూసి, నీకు దారిచూపుతారు. కాబట్టి వాళ్ళను నువ్వు గౌరవించాలి. వాళ్ళు లేకపోతే నిన్ను ఎవరు పట్టించుకుంటారు? నువ్వు ఎవరికి కావాలి?

విద్యార్థి : అవును సార్!

గురువు : మరి గురువు? విద్యాభివృద్ధి కోరి, నీకు అన్నివిధాలా సలహాలిచ్చి, నువ్వు ఎదిగేలా చూస్తారు. అందుకే వారిని గౌరవించాలి. తల్లిదండ్రులు, గురువు ఎవరికీ ఎవరూ తీసిపోరు. నీకందరూ ముఖ్యమే.

విద్యార్థి : గౌరవించడం అంటే...

గురువు : వాళ్ళు చెప్పినట్లు చెయ్యడమే. వాళ్ళు చేసినట్లు చెయ్యకండి. కనిపిస్తే లేచి నిలబడండి. నమస్కరించండి. తల్లిదండ్రుల్ని, గురువుల్ని, పెద్దల్ని గౌరవించడం మన సంస్కారం, సంస్కృతి. అదే మీకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుంది. మీ అమ్మా నాన్న, వాళ్ళ అమ్మా నాన్నలను, వారి పెద్దలను ఎలా గౌరవిస్తారో మీరు గమనించే ఉంటారు. అదే పాఠం మీరు నేర్చుకోవాలి.

విద్యార్థి : మా నాన్న మా తాతను గౌరవించడంలేదు సార్!

గురువు : మీ నాన్నకు మీరు పాఠం చెప్పాలంటే, మీరు మీ తాతను, తండ్రిని గౌరవించి వారిని బాగా చూసుకోండి. మీకే మంచిది. వారి ఆశీర్వచనాలుంటాయి.

విద్యార్థి : దేవుడిని పూజిస్తాం కదా! మరి తల్లిదండ్రులు?

గురువు : దేవుడిని పూజించకపోయినా, దేవుడు నువ్వు నీ తల్లి దండ్రులను, గురువులను పూజిస్తున్నావా? లేదా? అని నిన్ను గమనిస్తుంటాడు. వాళ్ళను పూజిస్తే చాలు. ఆయన్ని పూజించలేదని దేవుడు ఏమీ అనుకోడు. పైగా మంచి ఫలితాలనిస్తాడు.

విద్యార్థి : వినయం విధేయతలు గురించి చెప్పండి.

గురువు : తల్లి, తండ్రి, గురువు చెప్పిన మాటలు విని, వాటిని వినయంతో పాటించండి. వారి పాదాలకు మీరు నమస్కరించడం, వారి ఆశీర్వచనాలు తీసుకోవడం మీ విధేయతను తెలియజేస్తుంది. వారిని వ్యతిరేకించడం మంచిదికాదు.

విద్యార్థి : తల్లిదండ్రుల్ని, గురువుల్ని 'గారు' అని సంబోధించాలా?

గురువు : 'గారు' అని అనకపోయినా వారిని గౌరవించడం, పూజించడం నేర్చుకుంటే చాలు. కొందరు నాన్నగారు, అమ్మగారు అంటారు. కొందరు అమ్మ, నాన్న అంటారు చనువుగా. ఎలాగైనాసరే తప్పు కాదు. కానీ డాడీ, మమ్మీ అనకండి. అమ్మా అన్నా, నాన్న అన్నా – ఆ పదంలోనే ఉంది గౌరవం.

విద్యార్థి : తల్లే దైవం అంటారు. మరి తండ్రి?

గురువు : కని, పాలిచ్చి పెంచేది తల్లి. ఏమిచేసినా తల్లి ఋణం తీరదు. తండ్రి నీ సంరక్షణ, నీ పోషణకోసం ఎంతైనా చేస్తారు. అందుకే ఆయనా నీకు అమ్మతో సమానం. ఇద్దరూ నీకు సమానమే. అందుకే తల్లి, తండ్రి, గురువు, దైవం అంటారు. అందరూ పూజింపదగినవారే. స్త్రీలందరూ నీకు అమ్మతోనూ, చెల్లితోనూ సమానం. పురుషులందరూ నీకు తండ్రితోనూ, అన్నలతోనూ సమానం. అందుకే పెద్దలందరినీ, అతిధుల్ని గౌరవించడం నేర్చుకోవాలి. చిన్నవాళ్ళను ప్రేమతో చూడడం నేర్చుకోవాలి.

**మాతృభ్యోన్నమః పితృభ్యోన్నమః గురుభ్యోన్నమః.**

అందరినీ గౌరవించడం మీ విధి. కర్తవ్యం. ఇది ఆనాడూ, ఈనాడూ ఏనాడూ మారదు. మార్పు లేదు. మార్పు రాదు.

❖❖❖

# సూక్తులు

## క్లాసురూంలో విద్యార్థి, మాస్టారు మధ్య సంభాషణ

మాస్టారు : సూక్తి అనే శబ్దాన్ని రెండు భాగాలుగా విడగొట్టవచ్చును. సు + ఉక్తి. ఈ రెండు భాగాలకు సంధిచేస్తే 'సూక్తి' అన్న పదం ఏర్పడుతుంది. వీటిలో 'సు' అంటే మంచి, 'ఉక్తి' అంటే మాట. కాబట్టి సూక్తి అంటే 'మంచిమాట' అని అర్థం. సూక్తి అంటే ఏమిటో చెప్పానుగదా! ఇప్పుడొక సూక్తి చెప్పు గోపీ!

విద్యార్థి : ఆరోగ్యమే మహాభాగ్యం.

మాస్టారు : వేరీగుడ్. ఈ సూక్తిలో ఉన్న మహాభాగ్యం అనే పదానికి గొప్ప అదృష్టం అనికదా అర్థం.

విద్యార్థి : అవును మాస్టారు.

మాస్టారు : అదృష్టాలు అనేకరకాలు. గొప్పగా చదువుకోగలగడం ఒక అదృష్టం. బాగా పాడగలగడం ఒక అదృష్టం. గొప్పగొప్ప చిత్రాలు వెయ్యగలగడం ఒక అదృష్టం. గొప్ప పదవి సంపాదించడం ఒక అదృష్టం. బాగా డబ్బు, పొలాలు, ఆస్తులు సంపాదించుకోవడం ఒక అదృష్టం. ఇలా అదృష్టాలు అనేకం. ఇవన్నీ ఎందుకంటావు?

విద్యార్థి : ఎందుకేమిటి మాస్టారు? వీటివల్ల పేరు వస్తుంది. కీర్తి వస్తుంది. పత్రికల్లో ఫొటోలు వేస్తారు. అందరూ అతన్ని గురించి చెప్పుకుంటారు.

మాస్టారు : అంతేకాదు. వీటన్నింటినీ మించిన అదృష్టం మరొకటుంది. తెలుసా? తనకు పట్టిన అదృష్టాలన్నింటినీ మించిన అదృష్టం చాలా గొప్ప అదృష్టం. దానికి కావలసింది ఆరోగ్యం.

విద్యార్థి : అంటే...

మాస్టారు : అర్థం కాలేదా? ఉదాహరణకు బాగా డబ్బుందనుకో ఎవరైనా ఏం చేస్తారు?

విద్యార్థి : ఏంచేస్తారంటే హాయిగా కార్లో తిరుగుతారు. కమ్మటి విందులు చేస్తారు. మంచి మంచి బట్టలు వేసుకుంటారు. విలువైన నగలు పెట్టుకుంటారు.

మాస్టారు : బాగుంది. ఇప్పుడు నువ్వు చెప్పిన వాటిలో ఒక్కొక్కటీ తీసుకుందాం. ఆ డబ్బున్న వాళ్ళకి ఆరోగ్యం సరిగ్గాలేక కాళ్ళ నొప్పులూ, కీళ్ళ నొప్పులూ, నడుం నొప్పులూ ఉన్నాయనుకోండి. అప్పుడు షికార్లకెలా వెళతారు? మంచి మంచి నగలూ, ఖరీదయిన బట్టలు అలంకరించుకుని తిరగడానికి ఓపిక ఎలా ఉంటుంది?

విద్యార్థి : అవునండీ!

మాస్టారు : అలాంటివే తక్కిన అదృష్టాలు కూడా. కాబట్టి అన్ని అదృష్టాలకంటే గొప్ప అదృష్టం ఆరోగ్యంగా ఉండడం. అనారోగ్యం ఉంటే ఆసుపత్రుల చుట్టూ, వైద్యుల చుట్టూ తిరగాలి. చికాకుగా బ్రతకాలి. అప్పుడెంత డబ్బున్నా ఉపయోగమేమిటి?

విద్యార్థి : ఆరోగ్యం... ఆరోగ్యం...

మాస్టారు : ఆఁ... అందుకే అన్ని భాగ్యాలకన్నా గొప్ప భాగ్యం ఆరోగ్యం. అందుకే అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. అందుకు అందరూ ఏం చెయ్యాలి?

విద్యార్థి : మంచి అలవాట్లు నేర్చుకోవాలి. వ్యాయామం చెయ్యాలి. భోజనం, నిద్ర, చదువు సమయానికి చెయ్యాలి. అన్నింటి కంటే ముఖ్యంగా ఎటువంటి దురలవాట్లు నేర్చుకోకుండా వాటికి దూరంగా ఉండాలి.

మాస్టారు : చూశారా! ఈ సూక్తులవల్ల మనుషులు తమ జీవితాలను సరిదిద్దుకునే అవకాశం ఎంతో వుంది. సూక్తులను పాటించే మనుషులు సంఘంలో ఎంతో గొప్పవారిగా గౌరవించ బడతారు. సాటి మనుషులకు ఎంతో తోడ్పడతారు.

విద్యార్థి : ఇలాంటి సూక్తులు మరికొన్ని చెప్పండి మాస్టారు. బాగున్నాయి.

మాస్టారు : **'పోరునష్టం పొందులాభం'**

**'మానవసేవే మాధవసేవ'**

**'చెరపకురా చెడేవు'**

ఇవి కొన్ని సూక్తులు. వాటిని పాటిస్తే మనకు తప్పకుండా మంచి జరుగుతుంది. ఉదాహరణకు ఎవరైనా దెబ్బ లాడుకుంటే అందరికీ నష్టమనీ, కలసివుంటే లాభమని మొదటి సూక్తి చెబుతోంది. కలసివుంటే కలదు సుఖం అనే సూక్తి ఇందులోంచి పుట్టినదే.

**"మానవసేవే మాధవసేవ"** అన్నది మరొక సూక్తి.

మాధవుడంటే?

విద్యార్థి : దేవుడు.

మాస్టారు : మానవులకు చేసే సేవయే మాధవసేవ. సహాయం, పరోపకారం మాధవునికి చేసే సేవ వంటిదని దీని అర్థం. ఇతరులకు సేవచేసే మనిషిని చూస్తే దేవునికి సంతోషం కలుగుతుంది. దయతో కాపాడుతాడు. ఆశీర్వదించి అన్నీ ప్రసాదిస్తాడు.

విద్యార్థి : అవును మాస్టారు.

మాస్టారు : తర్వాత సూక్తి ఏమిటి?

విద్యార్థి : నిజం నిప్పులాంటిది.

మాస్టారు : నిజాన్ని దాచేస్తే దాగదనీ, దాచటానికి ప్రయత్నించేవారిని కాల్చేస్తుందని దీని అర్థం.

విద్యార్థి : అంటే నిజం మాట్లాడితే కాల్చేస్తుందా సార్?

మాస్టారు : అబద్దం ఆడేవారిని, అంటే నిజం చెప్పనివాళ్ళని మాత్రమే కాల్చేస్తుంది. మనందర్నీ కాదు.

విద్యార్థి : అంటే ఎప్పుడూ నిజం చెబితే ఏమీ కాదన్నమాట.

మాస్టారు : ఏ అపకారమూ జరగదు. అంతా మంచే జరుగుతుంది.

విద్యార్థి : మరే! ఈ గోపీ ఎప్పుడూ అబద్దాలే చెబుతాడు. వాణ్ణి నిజంగానే కాల్చేస్తుంది.

మాస్టారు : నిజం చెప్పే మనిషిని అందరూ నమ్ముతారు, గౌరవిస్తారు. సత్యహరిశ్చంద్రుని కథ విన్నారా?

విద్యార్థి : సినిమా కూడా చూశాం మాస్టారు. అందులో హరిశ్చంద్రుడు అబద్ధం చెప్పనే చెప్పడు, అన్నమాట తప్పడు.

గాంధీజీ కూడా అలాంటివాడే కదా మాస్టారు. ఎప్పుడూ సత్యం చెప్పాలనే కదా ఆయన కోరిక. 'చెడు అనరాదు, చెడు వినరాదు, చెడు చెయ్యరాదు' అన్నారు.

మాస్టారు : చూశారా మరి. అలా సత్యం చెప్పడంవల్ల, ఆయన చేసిన సత్యాగ్రహంవల్లనే బ్రిటిష్ సామ్రాజ్యం భారతదేశంలో అంతమైపోయింది. మనమిప్పుడు హాయిగా స్వతంత్రం అనుభవిస్తున్నాము.

విద్యార్థి : అంతే. బాపూజీ చెప్పిన నిజాలే తెల్లదొరలను కాల్చి వేసేశాయన్నమాట.

మాస్టారు : కరక్ట్. బాగా చెప్పావ్. నిజానికి అంత శక్తి ఉంది మరి. అందుకే నిజం నిప్పులాంటిది అన్నారు.

విద్యార్థి : సూక్తులంటే ఇవేనా మాస్టారు?

మాస్టారు : ఇలా ఒకటి రెండు మాటల్లోనేగాక, పద్యాల్లో సూక్తులు చెప్పిన మహాకవులున్నారు. పోతన, వేమనలాంటి తెలుగు కవుల పద్యాల్లో, సుమతీ శతకంవంటి శతకాల్లో ఎన్నో సూక్తులున్నాయి.

విద్యార్థి : నాకోపద్యం వచ్చు మాస్టారు. చెప్పమంటారా?

మాస్టారు : ఊఁ... చెప్పు.

విద్యార్థి : **చేతులారంగ శివుని పూజింపడేని**
**నోరునొవ్వంగ హరికీర్తి నుడువడేని**
**దయయు సత్యంబులోనుగా దలపడేని**
**కలుగ నేటికి తల్లుల కడుపుచేటు.**

మాస్టారు : భేష్! ఇది పోతన తన భాగవతంలో రాసిన పద్యం. దేవుని

పూజించాలని చెప్పడానికి రాసిన పద్యమే అయినా, మనిషిలో దయాగుణం, సత్యం ఉండి తీరాలని, అవి లేకపోతే ఆ మనిషి జన్మ వ్యర్థమని సూక్తి చెబుతున్నది ఈ పద్యం.

విద్యార్థి : నేను వేమన పద్యం చదువుతాను మాస్టారు...

**ఉప్పు కప్పురంబు నొక్కపోలికనుండు**
**చూడ చూడ రుచుల జాడవేరు**
**పురుషులందు పుణ్య పురుషులు వేరయా!**
**విశ్వదాభిరామ వినురవేమ!**

మాస్టారు : వేమన సూక్తులన్నీ పద్యాల్లోనే ఉన్నాయి. పైకి చూడటానికి కాళ్ళూ-చేతులూ, కన్నూ-ముక్కూ ఉన్న మనుషులందరూ ఒక్కలాగే కనిపిస్తున్నా ఈ అందరిలో పుణ్య పురుషులు వేరనీ, అలా మనుషులందరూ మంచి మార్గంలో నడిచి పుణ్యాత్ములుగా తయారుకావాలనీ సూక్తులు బోధిస్తున్న ఈ పద్యం.

విద్యార్థి : **అక్కరకురాని చుట్టము**
**మ్రొక్కిన వరమీయని వేల్పు మోహరమున దా**
**నెక్కిన బారని గుర్రము**
**గ్రక్కున విడువంగ వలయు గదరా సుమతీ!**

మాస్టారు : దీనిలో చెప్పినవన్నీ అక్కరకురాని అంశాలు. అందుకే వాటిని వదిలివేయమని ఈ సూక్తి చెబుతోంది. సుమతీ శతకం బాగుంది. ఇలాంటివే సూక్తులన్నీ మనుషులను మంచి మార్గంలో నడిపిస్తాయి. మనుషులకోసం, సమాజంకోసం, దేశంకోసం. మొత్తంగా చూస్తే మనందరికోసం అన్నమాట.

❖❖❖

# గాంధీజీ సూక్తులు

1. డబ్బు మాట్లాడుతుంది – సత్యం మౌనంగా ఉంటుంది.
2. తెలిసి తప్పుచేయకు – ఆ మూర్ఖత్వానికి మందులేదు.
3. ముందుకుపోవడానికి ప్రయత్నించాలి – కాని ఇతరులను తోసేసికాదు.
4. చర్చించడం – విజ్ఞానాన్ని పంచడం. వాదం – అజ్ఞానాన్ని పెంచడం.
5. మారణాయుధాల శక్తికన్న అహింసకు శక్తి మిన్న.
6. మాతృభాషను కించపరచకు – అది తల్లిని అవమానించినట్లే.
7. నీ అహం – నీ పతనానికి కారణం.
8. ప్రేమ, సహనం, దయ మానవత్వానికి చిహ్నాలు.
9. ఋషులు మాట్లాడరు – తెలివైనవారు మాట్లాడతారు. మూర్ఖులు వాదిస్తారు.
10. ఏకాగ్రత, సమగ్రత కలిస్తే జీవితం.
11. శ్రమించడం నీ ఆయుధం – విజయం నీ బానిస.
12. నీవల్ల ఎవరూ బాధపడకపోతే – విజయం నీదే.
13. కష్టించి ఆర్జించితేనే ఆనందం అనుభవించవచ్చు.
14. సత్యం, ప్రేమలతో ప్రపంచాన్నే జయించవచ్చు. పైగా నీ కోపాన్ని చల్లారుస్తాయి.
15. శతృవుమీద గెలవడంకన్నా శతృత్వాన్ని నిర్మూలించడం గొప్ప.

16. హింస ఆటవిక పద్ధతి – అహింస నవతా సిద్ధాంతం.
17. మన అదృష్టం మనచేతిలోనే ఉంది – మన నొసటన కాదు.
18. మంచి హృదయం, కరుణ ఉంటే సమాజాన్ని జయించవచ్చు.
19. కలకాలం నిలిచిపోయే పనిచేస్తే జీవితం పరమార్థం అవుతుంది.
20. గంటలు లెక్కపెడితే కాదు ఎంత పని జరిగిందో చూసుకో.
21. క్షమించడం నేర్చుకో – ప్రతీకారానికి చోటుండదు.
22. విజయుడు ఎప్పుడూ పారిపోడు – పారిపోయేవాడు విజయం పొందలేడు.
23. సత్యమే దైవం – సత్యమే శాశ్వతం.
24. పల్లెసీమలు బలహీనమైతే – దేశమే బలహీనమవుతుంది.
25. అలవాట్లను అదుపులో ఉంచు – లేకపోతే అవసరాలుగా మారతాయి.
26. ఎదుటివారినుండి పొందడమేకాదు ఇవ్వడం కూడా నేర్చుకో.
27. నువ్వు ఇతరులను గౌరవిస్తే – వారు నిన్ను గౌరవిస్తారు.
28. భగవంతునిపై, మనుష్యులపై విశ్వాసమే అహింసకు మూలాధారం.
29. ఏకాగ్రత ఉంటే జ్ఞానాన్ని సులువుగా సాధించవచ్చు.
30. శ్రద్ధవుంటే ఓటమి ఉండదు.
31. దేశంకోసం ప్రాణాలనర్పించేవాడే మనుష్యుడు.
32. శాంతంగా, ప్రశాంతంగా ఉండడం మంచి లక్షణం.
33. మన మతంలాగే అన్ని మతాల్నీ గౌరవించాలి.
34. మనం ఏ రూపంలో కోరితే ఆ రూపంలో దర్శనమిస్తాడు భగవంతుడు.

35. నమ్మకంతో పర్వతాన్నైనా కదల్చవచ్చు.
36. శ్రద్ధ మనకు శక్తినిచ్చే అఖండద్వీపం వంటిది.
37. సజ్జనుడే నీకు ఆదర్శం కావాలి – దుర్జనుడి నుంచి నీవు రక్షించుకో.
38. అహంకారం, మమకారం వీడితే పూర్తి శాంతి లభిస్తుంది.
39. వివేకంలేని మిత్రుడు – వివేకంగల శత్రువుకంటే ప్రమాదం.
40. ఓర్పు వహించడం కష్టం – కానీ దాని ఫలితం అనంతం.
41. ఓడిపోతే నిరాశపడకు అది విజయానికి పునాది.
42. విలువల్లో మార్పు తేవాలి – అదే శాంతియుత విప్లవం.
43. జీవితం అంటే భయపడితే, నీవు బ్రతికుండి చచ్చినవారితో సమానం.
44. స్త్రీకి శీలం – నిజమైన ఆభరణం.
45. మానవ ప్రయత్నం చేస్తే – దైవసహాయం తోడు ఉంటుంది.
46. అంటరానితనం చేతకానితనం – అహింస ధైర్యానికి గుర్తు.
47. సమాజం మనలను తయారుచేయదు – సమాజాన్ని మనం తయారుచేసుకోవాలి.
48. ధర్మం పాటించు – అది నిన్ను కాపాడుతుంది.
49. మౌనంగా ఉండడం మంచిది – వాగుడు ప్రమాదం తెస్తుంది.
50. ఉన్నదాన్ని వదలకు – లేనిదానికోసం ఆరాటపడకు రెంటికీ చెడతావు.
51. మేధస్సును విశ్వకళ్యాణంకోసం ఉపయోగించు – వినాశనానికి కాదు.
52. నీ గొప్పలు చెప్పుకోకు – నీవెన్నటికీ ఎదగలేవు.
53. పరులను నిందించకు – అది మనలనే నిందితుల్ని చేస్తుంది.

54. కష్టాలు బలహీనుణ్ణి పడగొడతాయి – బలవంతుణ్ణి అభివృద్ధి చేస్తాయి.

55. ఇతరులను క్షమించు – నిన్ను నీవు క్షమించుకోకు.

56. అధర్మంకన్నా ధర్మం, ఆయుధాలకన్నా ఆత్మశక్తి, రాక్షసత్వంకన్నా మానవత్వం గొప్ప.

57. ఇతరులు చేసే తప్పులను చూసి తెలివైనవాడు తనను తాను సరిదిద్దుకుంటాడు.

58. ఒక జ్ఞానితో మాట్లాడితే నెలరోజులు పుస్తకాలు చదవడంతో సమానం.

59. ఒక చుక్క విషం పాలను నాశనం చేసినట్లు, చిన్న అసత్యం మనిషిని నాశనం చేస్తుంది.

60. నాకు సహాయం చేసే వారెవ్వరూ లేరనుకోకు – భగవంతుడున్నాడు.

61. అవకాశం అరుదుగా వస్తుంది – దానిని జారవిడుచుకోకు.

62. సత్యం ఒక్కటైనా సార్ధకం – అసత్యాలెన్నైనా నిరర్ధకం.

63. అసత్యమాడకు – దాన్ని సమర్ధించకు రెండూ హింసలే.

64. సత్యం రహస్యం కాదు – దాన్ని రహస్యంగా ఉంచడం పాపం.

65. తన కోపమే తన శత్రువు – తన గర్వమే తన పతనానికి కారణం.

66. పెదవిదాటిన మాట – గడిచిన క్షణం తిరిగిరావు.

67. జీవితం నిజం కాదు – మరణం నిజమైనది. తప్పనిది.

68. చేతల మదుపు – మాటల పొదుపు అవసరం.

69. యువకులు నిద్రపోతే వారికి భవిష్యత్తు లేదు.

70. జూదం దురాశకు బిడ్డ–అన్యాయానికి సోదరుడు–అనర్ధాలకు తండ్రి.

71. లోపాలున్న వ్యక్తుల్ని అసహ్యించుకోవద్దు–లోపాలను అసహ్యించుకోండి.
72. సహనంవల్ల పొందిన ఫలితాలు – పండ్లకంటే తియ్యగా ఉంటాయి.
73. నోటితో చెప్పిన మాటకన్నా – మంచి ఆలోచనకు శక్తి ఎక్కువ.
74. జీవితం ముళ్ళబాట – గులాబీ పరుపు కాదు.
75. నీ స్నేహితుడైనా, బంధువైనా అతని తప్పులను దాచిపెట్టకు.
76. శత్రువులోని మంచిని తీసుకో – మిత్రుడిలోని చెడును పోగొట్టు.
77. ధర్మాలన్నింటిలోకి అహింసాధర్మం గొప్పది.
78. శత్రువుకి ప్రాణహాని కలిగినప్పుడు పోరాడి కాపాడినవాడే సత్యాగ్రహి.
79. ఆత్మస్తుతి, పరనింద – మనిషి పతనానికి కారణం.
80. గమ్యం చేరాలనుకుంటే – అలసట తెలియదు.
81. అహంభావం – చికిత్సలేని రోగం.
82. మహనీయుల్ని అనుసరించాలి గాని అనుకరించకూడదు.
83. దానంవల్ల శతఫలం – గుప్తదానంవల్ల సహస్రఫలం.
84. వంద కళల్లో ప్రవేశించడంకంటే – ఒక కళలో ప్రావీణ్యం సంపాదించడం మంచిది.
85. పితృదేవతలను విస్మరించినవాడే భ్రష్టుడు.
86. ఓర్పును మించిన కవచం–కోపానికన్నా శత్రువు, మిత్రునికన్నా ఔషధం లేదు.
87. గతాన్ని స్మరించు – వర్తమానంలో జీవించు – భవిష్యత్తు గురించి కలలు కను.

88. వినయమే మానవునికి భూషణం – అహంకారమే ధూషణం.

89. హుషారు అనేది అగ్నిహోత్రం – దానిని ఎప్పుడూ ఎగద్రోస్తూ ఉండాలి.

90. మంచివారికి కొంచెమైనా సహాయం చెయ్యి – ఉత్తమ ఫలితం ఉంటుంది.

91. కష్టాలను జయించడానికి నిస్పృహకంటే చిరునవ్వు చాలా బలమైనది.

92. కష్టాన్ని సంతోషంగా సహిస్తే అది నీ దరికి చేరదు.

93. ఎవ్వరూ ఎప్పుడూ తమ అభిప్రాయాలను ఇతరులపై రుద్దకూడదు.

94. కృషిలోనే సంతృప్తి ఉంటుంది – ఫలితంలో కాదు.

95. పోయిన గొర్రెకోసం న్యాయస్థానానికి పోతే, ఉన్న ఆవు కూడా పోతుంది.

96. పూర్తిగా వినకుండా ఖండించే వ్యక్తితో చర్చ వ్యర్థం.

97. ప్రార్థించే పెదవులకన్నా – సహాయం చేసే చేతులు మిన్న.

98. అంతా నా మేలుకే అనే భావన సుఖాన్నిస్తుంది.

99. రేపటికి వాయిదా వేయడం సోమరులు చేసే పని.

100. అడగకపోయినా మంచిమాట చెప్పవచ్చు–అడిగినా చెడుమాట చెప్పవద్దు.

❖❖❖

# గాంధీజీతో ముఖాముఖి - 1940

ఒకడు : అసలు డైరీ ఎందుకు రాయడం?

గాంధీజీ : తనను తాను సంస్కరించుకునేందుకు డైరీ ఎంతగానో ఉపయోగిస్తుంది కాబట్టి. అది ఒక అమూల్య సంపద. నేడు కాకపోయినా రేపైనా అది తప్పక ఉపయోగిస్తుంది.

ఒకడు : డైరీలో ఏమి వ్రాయాలి?

గాంధీజీ : దినచర్యలో సత్యం మాత్రమే రాస్తే అది బంగారంకంటే విలువైనది. ఈరోజు ఒక విషయంలో సహనం కోల్పోయాం. "ఈ రోజున ఫలానావారిని మోసగిచేం అని రాసుకుంటే చాలు" విమర్శ అనేది నీడలా దానివెంటనే అనుసరించి ఉంటుంది కాబట్టి.

ఒకడు : డైరీలో వ్రాయకూడనివి ఏమిటి?

గాంధీజీ : ఆత్మస్తుతి వ్రాయనవసరం లేదు. ఇతరుల తప్పులను మన దినచర్యలో పేర్కొనడం మంచిది కాదు.

ఒకడు : మనిషికి "ప్రార్థన" అవసరమా?

గాంధీజీ : నేటి వాతావరణంలో సంఘర్షణలకు ముఖ్యకారణం ఆధ్యాత్మిక చింతన లేకపోవడమే. ప్రార్థన ద్వారా శాసనాన్ని పాటించిన తర్వాత మనకు కావలసిన అవసరాలను పొందగల్గుతాము. జీవితంలో ప్రగతికి ప్రార్థన చాలా అవసరం. స్వార్థాలను త్యజించి, మనస్సాక్షిగా వినయంగా పరమాత్ముని ప్రార్థిస్తే మనకు తప్పక ప్రతిఫలం లభిస్తుంది. అందుకే ప్రార్థన అవసరం.

ఒకడు : కాంగ్రెస్‌యొక్క ముఖ్యోద్దేశము ఏమిటి?

గాంధీజీ : ధర్మసమ్మతమైన శాంతి పద్ధతులపై భారతీయులు సంపూర్ణ స్వాతంత్ర్యమును సాధించుటే.

ఒకడు : కాంగ్రెస్ ఆశయాలు ఏమిటి?

గాంధీజీ : అస్పృశ్యతా నిర్మూలనం, ఖద్దరు ధరించడం, అహింసా సత్యములు, హిందూ మహ్మదీయ సఖ్యత మొదలగువాటిపై స్వరాజ్య సౌధాన్ని నిర్మించడమే.

ఒకడు : భారతీయులకు మీరిచ్చే సలహా...

గాంధీజీ : దరిద్రంతో బాధపడుతున్న భారతీయులకు కూడు, గుడ్డ, నీడనిచ్చి రక్షించగల సాధనము రాట్నం. దీనినుద్ధరించుటే ప్రతి భారతీయుని విధి.

ఒకడు : భుక్తికీ ముక్తికీ సాధనం?

గాంధీజీ : రాట్నంపై వడికిన నూలుతో గ్రామములోని మగ్గములపై నేయబడిన బట్టలను దీక్షగా కట్టి, వ్యాపారం లేనివారికి వృత్తిని కల్పించుటే ప్రతి ఒక్కరి కనీస ధర్మం.

ఒకడు : కాంగ్రెస్ సంస్థలు కళంకానికి ఎందుకు గురి అవుతున్నాయి?

గాంధీజీ : ప్రజాసేవకులమని చెప్పి ప్రజలను మోసగించి, ప్రజా సొమ్ముతో దుబారా ఖర్చులు చేసి, తనవారిచే నిర్వహించబడే కాంగ్రెస్ సంస్థలు కూడా కళంకం అవుతున్నాయి.

ఒకడు : మంచి కార్యనిర్వాహకులు దొరకడం కష్టంగా వుంది ఎందుకు?

గాంధీజీ : సంస్థలో పదవుల కీచులాటలు ఉన్నంతకాలం ఉత్తములు, బుద్ధిమంతులు, సమర్థులు కార్యనిర్వాహకులుగా రారు.

ఒకడు : కాంగ్రెస్ పవిత్రతకు భంగం కలుగుతుందని మీరు భావిస్తున్నారా?

గాంధీజీ : కాంగ్రెస్ గోత్రికులు అంతఃకరణశుద్ధితో, అవినీతికి లోనుగాక, స్వార్థాన్ని విడిచి సత్యమును, అహింసను ఆదరించే ఉత్తములు, బుద్ధిమంతులు లేకపోతే పవిత్రతకు భంగం కలగదా?

ఒకడు : అసహాయోద్యమం ముఖ్యోద్దేశ్యం?

గాంధీజీ : రాజకీయాలతోపాటు సాంఘిక, నైతికాభివృద్ధికి కూడా కృషి చేయడమే దాని ముఖ్యోద్దేశ్యము.

ఒకడు : మనదేశంలో పేదరికానికీ, నిరుద్యోగ సమస్యలకు మూల కారణం ఏమిటి?

గాంధీజీ : మన అజ్ఞానం, నిర్లక్ష్యమే. మనం శ్రమను గౌరవించం. ఆపదలో ఉన్న వ్యక్తికి పరిష్కారం – శ్రమించడంలోనే ఉంది. ప్రతివ్యక్తి తన శ్రమతో జీవిస్తే మనదేశం ఒక స్వర్గంగా మారుతుంది. తమ తమ శ్రమను వినియోగించుకోదలచిన ప్రతివ్యక్తికి తప్పకుండా పని దొరుకుతుంది.

ఒకడు : సమాజంలో ద్వేషాన్ని తొలగించే విధానం ఏమిటి?

గాంధీజీ : ఎందరో ఎదలో హింసను దాచుకుని పెదాల ద్వారా అహింసను బోధిస్తున్నారు. అందుకే అసహ్యత, ప్రతీకార భావం ఉభయత్రా ప్రబలుతోంది. హింసనవలంభించి స్వాతంత్ర్య సాధనకు కృషి

చేస్తారు. అది తప్పు. అహింసనే ఆయుధంగా వాడాలి.

ఒకడు : వాణిజ్యం నీతిలేనిదంటారు. అంది ఎంతవరకు నిజం?

గాంధీజీ : న్యాయబద్ధంగా వ్యాపారం చేయడం కష్టమే. కానీ అసాధ్యం మాత్రం కాదు. వ్యాపారం ఎంత న్యాయబద్ధంగా ఉంటే అంత విజయవంతమవుతుంది. సూది రంధ్రములోంచి ఒక ఒంటె పోగలదేమోగాని, పరమాత్ముని రాజ్యంలోకి ఒక ధనికుడు పోలేడు. న్యాయబద్ధతయే సర్వోత్తమ విధానం.

ఒకడు : స్వతంత్రం అంటే ఏమిటి?

గాంధీజీ : స్వతంత్రం అంటే రామరాజ్యం. అవనిలో ఈశ్వరుని రాజ్యం. రాజకీయ, ఆర్థిక, నైతిక స్వాతంత్ర్యాలు మూడు. ఆర్థిక స్వాతంత్ర్యం అంటే అత్యంత సామాన్యుని కూడా అత్యంత ఘనుడైనవాడితో సమానంగా భావించాలి.

రాజకీయ స్వాతంత్ర్యం అంటే పరాయి ప్రభుత్వాల ప్రభావాన్ని అన్ని రంగాలనుండి తొలగించాలి. నైతిక స్వాతంత్ర్యం అంటే ఆయుధరక్షణ దళాలనుండి విముక్తి.

ఒకడు : సత్యాగ్రహంమీద మీ అభిప్రాయం?

గాంధీజీ : సత్యాగ్రహం ఆత్మబలంగల వారి సొత్తు. అది పిరికివాళ్ళకు, సందేహాలుగల వారికీ సాధ్యం కాదు. సత్యాగ్రహం మనకు జీవన్మరణాల కళను నేర్పుతుంది.

ఒకడు : నాకు తెలియక అడుగుతాను. సత్యాగ్రహం అంటే ఆత్మహత్య కాదా?

గాంధీజీ : ఎన్నటికీ కాదు.

మానవునికి జనన మరణాలు అనివార్యం. మరణం ఏదోరీతిగా తప్పకుండా వస్తుంది. పిడుగు పడినందుకో, ఏక్సిడెంట్‌లో, గుండె ఆగిపోవడమో, ఊపిరితిత్తులు, కాలేయం పనిచేయనందుకో మరణం వస్తుంది. కాని సత్యాగ్రహి కోరేది అటువంటి చావుకాదు. కర్తవ్య నిర్వహణలో మృత్యువును నవ్వుతూ స్వీకరించడమే.

ఒకడు : శతృవును ప్రేమించమంటారు. అదెలా సాధ్యం?

గాంధీజీ : నీ శత్రువును బాధించకపోవడం, అతన్ని చంపకపోవడం చాలదు. నీ శత్రువును ఇంకెవ్వరైనా చంపుతున్నప్పుడు నాకెందుకని ఊరుకోకుండా నీ ప్రాణాలకు తెగించైనా పోరాడి నీవు అతన్ని రక్షించాలి.

ఒకడు : సత్యాగ్రహానికి మూలం ఎవరు?

గాంధీజీ : ప్రార్థన. పాశవికశక్తుల క్రూరత్వం నుండి కాపాడబడడానికి సత్యాగ్రహి భగవంతునిపై ఆధారపడతాడు. ఆత్మ దర్శనానికి ప్రయత్నించడమే మానవులకు, పశువులకు గల తేడా.

ఒకడు : అహింస – అణుబాంబు గురించి చెప్పండి.

గాంధీజీ : అణుశక్తిని అమెరికాదేశపు వైజ్ఞానికులు, సేనా నాయకులు వినాశ కార్యాలకు ఉపయోగిస్తున్నారు. కాని వైజ్ఞానికులు మానవతా ప్రయోజనాలకు ఉపయోగించగలరు. హింసను ప్రతిహింస ఏ మాదిరిగా నిర్మూలించలేదో, అదేమాదిరిగా అణుబాంబు కారణంగా సంభవించిన శోకాన్ని మరింత శక్తివంతమైన బాంబుల ద్వారా పోగొట్టలేం.

కేవలం అహింస ద్వారానే సమాజం హింస నుండి బయట పడుతుంది.

ఒకడు : ఈ సత్యాల్ని మానవులు నమ్మటంలేదు. దీనికి ఏమిటి మార్గం?

గాంధీజీ : నమ్మనివారు ఉన్నంతకాలం వారు నమ్మేవరకూ ఈ సత్యాల్ని మాటిమాటికి వారికి చెబుతూ, గుర్తుచేస్తూ ఉండడమే దానికి మార్గం. ఈ విషయమే మాక్స్ ముల్లర్ ఎప్పుడో చెప్పాడు.

ఒకడు : సమాజంలో పాతుకుపోయిన పాపాలు ఏమిటని మీరు భావిస్తున్నారు?

గాంధీజీ : 1. నియమ నిష్టలు లేని రాజకీయాలు, 2. మానవతలేని శాస్త్ర విజ్ఞానం, 3. అంతఃకరణలేని ఆనందం, 4. త్యాగము లేని పూజ, 5. నీతిలేని వాణిజ్యం, 6. పనిలేని సంపద, 7. శీలములేని విద్య.

ఒకడు : మీరు చేపట్టిన నిర్మాణ కార్యక్రమాలను వివరించండి.


గాంధీజీ : 1. మత సమైక్యత, 2. మద్యపాన నిషేధం, 3. ఆరోగ్యశిక్షణ, 4. ప్రాంతీయ భాషా వ్యాప్తి, 5. జాతీయ భాషా వ్యాప్తి, 6. నవీన విద్య, 7. మహిళాసేవ, 8. వయోజన విద్య, 9. గ్రామ పారిశుద్ధ్యం, 10. ఖద్దరు ఉత్పత్తి, 11. గ్రామ పరిశ్రమాభివృద్ధి, 12. గిరిజనసేవ, 13. కర్షక ఉద్యమం, 14. కుష్ఠువ్యాధి నివారణ, 15. విద్యార్థి ఉద్యమం, 16. ఆర్థిక సమానత్వం, 17. కార్మిక చైతన్యం.

ఒకడు : జీవితంలోని కొన్ని ముఖ్యఘట్టాలను చెప్పండి

గాంధీజీ : న్యాయశాస్త్రం అభ్యాసానికి ఇంగ్లండ్ వెళ్ళి బారిష్టరై వచ్చాను.

సరోజిని నాయుడు, తిలక్, గోఖలేవంటి వారితో పరిచయం, భగవద్గీత పఠనంవల్ల జీవితంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. నల్లచట్టానికి వ్యతిరేకంగా సత్యాగ్రహం, సబర్మతి ఆశ్రమ స్థాపన, సైమన్ కమీషన్, దండియాత్ర, సత్యాగ్రహాలు, జైలుశిక్ష అనుభవించడం, క్రిప్స్ రాయబారం, భగత్‌సింగ్‌కి ఉరిశిక్ష, రౌండ్ టేబుల్ సమావేశాలు మొదలగునవి ఎన్నో.

❖❖❖



# స్వర్గంలో - మన జాతి రత్నాలు

ఆనాటి మన నాయకులే మన జాతి రత్నాలు. గాంధీ, నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, పొట్టి శ్రీరాములు మొ॥వారు.

పైలోకంలో నెహ్రూ విచారంగా కూర్చుని ఉంటారు. గాంధీగారు ప్రవేశించి...

గాంధీ : స్వర్గంలోకూడా ఏమిటి నువ్వు అలా విచారంగా ఉన్నావు?

నెహ్రూ : విచారంకాక మనకి మిగిలిందేమిటి గురూ! మీరు మాత్రం ఆనందంగా ఉన్నారా చెప్పండి. ఆనాడు మనం స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలుకెళ్ళాం.

శాస్త్రిగారు ప్రవేశిస్తూ....

శాస్త్రి : మీరేకదా పంచవర్ష ప్రణాళికలు, కమ్యూనిటీ ప్రాజెక్టులు ప్రవేశపెట్టింది.

నెహ్రూ : అందుకేనేమో మనకీ కష్టాలు.

గాంధీ : కష్టాలలో కూడా ఆనందం వెతుక్కోవడం మనకి అలవాటే కదా! బ్రిటిష్‌వాళ్ళతో పోరాడి మనం కలసికట్టుగా స్వాతంత్ర్యాన్ని సంపాదించాం. ప్రజలకు ఆనందాన్ని పంచి పెట్టాం.

శ్రీరాములు : ఆనాటి కష్టాలు శారీరకమైనవి. ఈనాటి పరిస్థితులు చూస్తూ వుంటే మనకు మానసిక క్షోభ కలుగుతోంది.

గాంధీ : నిరాడంబరమైన జీవశైలితో భావితరాలకు ఆదర్శంగా నిలచిన

మీ త్యాగనిరతి ఆంధ్రులు మరువలేదు. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మిమ్మల్ని గుర్తుంచుకొని, మీరు పుట్టిన జిల్లాకు పొట్టి శ్రీరాములు జిల్లాగా పేరు మార్చాలని పట్టుదలతో పోరాడి చివరకు సాధించారు. విన్నారు కదా మీరు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ. ఇచ్చింది.

శ్రీరాములు : ప్రభుత్వం నన్ను మరచిపోలేదు.

నెహ్రూ : నన్నూ మరచిపోలేదు. నా జన్మదినం నవంబర్ 14న బాలల జన్మదినంగా పండుగలా జరిపిస్తున్నారు. కాని ప్రజల సంగతేమిటి?

గాంధీ : ప్రజలే ప్రభుత్వం కదా! మరి మీ సందేహం ఏమిటి?

శ్రీరాములు : గురూజీ! మనం ఆశించిన ప్రజా ప్రభుత్వం ఇదేనా? ప్రజల్లో చైతన్యంకోసం మనం పాటుపడ్డాం. కాని వారిలో చైతన్యం ఇంకా కలిగినట్లు లేదు.

గాంధీ : అహింసాయుత ప్రజాపోరాటం, క్విట్ ఇండియా ఉద్యమం యొక్క స్ఫూర్తి పోయి హింసాకాండగా మారాయి ఈనాటి ఉద్యమాలు. మారణహోమాలు, హత్యలు, ఆత్మహత్యలు, మానభంగాలు, లంచగొండితనం మితిమీరి పోయాయి.

గాంధీ : మనం అనుకున్నవి సాధించిపెట్టాం. ఆ ప్రయోజనాల్ని వారు పొందలేకపోతున్నారనే బాధగా ఉంది.

రాములు : అవును. పొందలేరు.

నెహ్రూ : ఆంధ్ర రాష్ట్రంలో మీరు మొదటిసారిగా మద్యపాన నిషేధాన్ని

ప్రవేశపెట్టారా! ఇప్పుడు అందరూ మద్యంలో మునిగి తేలుతున్నారు. పైగా మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వానికి పైసలు రాలవట.

రాములు : సత్యం, అహింసా మార్గాలు రాచబాటలని నూరిపోశాం జనాలకి. ఆ రాచబాట విడిచి అడ్డదార్లలో పోయి కాళ్ళకు ముళ్ళు గుచ్చుకుంటున్నాయంటే మనమేమి చేయగలం.

గాంధీ : వాళ్ళను అదుపుచేసి, మంచిమార్గంలో పెట్టే బాధ్యతగల నాయకులు లేరా?

రాములు : నాయకుల్ని నమ్ముకుంటే నట్టేట ముంచుతారని అనుభవజ్ఞు లంటారు. నాయకులే వినాయకులై పోతున్నారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం అధికమయ్యాయి.

నెహ్రూ : ఆనాడు మన నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొని, సైమన్ కమీషన్‌కు వ్యతిరేక పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారు.

శాస్త్రి : బాబూ రాజేంద్రప్రసాద్‌గారి నాయకత్వంలోనే ఉప్పు సత్యాగ్రహం జరిగింది. భారత చరిత్రలో ఆయనది మరువలేని పాత్ర కదా!

గాంధీ : అహింసా, సత్యమార్గాలతోనే కదా మనం గ్రామ రాజ్యాన్ని, రామరాజ్యాన్ని పొందగలిగాం.

రాములు : అందుకే మెచ్చి, మన విగ్రహాలను అన్నిచోట్ల పెట్టి, అప్పుడప్పుడు దండలు వేస్తున్నారు. చప్పట్లు కొడుతున్నారు.

నెహ్రూ : మన విగ్రహాలని పెట్టి, మనపేర్లని వాడలకు, వీధులకు పెట్టడం

అవి మనకు సంతోషాలనివ్వవు. మన ఆశయాలను పాటించితేనే మనకు తృప్తి. వాళ్ళకి ఉపయోగం అని తెలుసుకోలేక పోతున్నారు.

రాములు : బులుసు సాంబమూర్తిలా, కొండా వెంకటప్పయ్యలా, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్‌లా పాటుపడేవాళ్ళు కరువయ్యారు. నాయకులందరూ స్వప్రయోజనాలకోసం సతమతమై పోతున్నారు. ఆర్జితసేవలేగాని ప్రజాసేవ లేదు.

శాస్త్రి : గాంధీజీలాగా స్వప్రయోజనాలు వదలుకొని ప్రజాక్షేమం కోరిన వాళ్ళు టార్చిపెట్టి వెతికినా లేరే. భారతదేశానికి సోషలిజం ఒక్కటే మార్గం అని చెప్పే నెహ్రూలు పుట్టలేదే.

గాంధీ : సాతంత్ర్యం వచ్చిన తర్వాత నా ధ్యేయం గోరక్షణ, గోవధ నిషేధం అనేది. నేను లేనని ఆ బాధ్యతను ఎవరైనా స్వీకరించారా? ఆచరణ ఏది? అలాగే అన్నీ నీళ్ళుకారి పోతున్నాయి.

శ్రీరాములు : **'జై జవాన్ జై కిసాన్'** దేశాభివృద్ధికి రైతు, దేశ సంరక్షణకి సైనికుడు అవసరమని అన్నారు లాల్‌బహదూర్ శాస్త్రి. ఆయన రైల్వే మంత్రిగా ఉన్నప్పుడు ఒక రైలు ప్రమాదం జరిగి కొందరు చనిపోతే బాధ్యత వహించి ఆయన ఆ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈనాడు వాళ్ళ కాలం చెల్లి, ప్రమాదంలో ఎవరైనా చనిపోతే నేనెందుకు రాజీనామా చెయ్యాలి. పదవిపోతే నేనేం కావాలి అంటున్నారు.

గాంధీ : రాజ్యాంగ బాధ్యతలను శిరసావహించే శాస్త్రిగార్ని, నెహ్రూ తర్వాత ప్రధానమంత్రిగా ఎన్నుకున్నారు.

ఆదీ ఆయన గొప్పతనం. అంతేకాదు పెళ్ళికి వరకట్నంగా రాట్నం, నూలు మాత్రమే తీసుకున్న మహత్తర వ్యక్తి.

ఈనాడు ఉద్యోగం చేసి లక్షలు సంపాదించే అమ్మాయిని ఇచ్చినా, కట్నాలుగా లక్షలు చాలడం లేదు.

నెహ్రూ : నేటి యువత ఆయన్ని చూసి నేర్చుకోవాలి. గురువు మంచి శిష్యుడికోసం – శిష్యుడు మంచి గురువుకోసం ఎప్పుడూ పాటుపడేవారు.

రాములు : చీకటి తిడితేపోదు–దీపం వెలిగిస్తే పోతుందని తెల్సుకోవాలి.

గాంధీ : మనం స్వదేశీ ఉద్యమం – విదేశీ వస్తు బహిష్కరణ చేస్తే, ఈనాడు విదేశీ వస్తువులను కొని ఆనందిస్తున్నారు. చీల్చి పాలించమనే బ్రిటిష్ విధానాన్ని మనవాళ్ళు పాటిస్తున్నారు.

శాస్త్రి : **'పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం**

**ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే'** అన్నాడు శ్రీ కృష్ణుడు. మళ్ళీ మనం మరోజన్మ ఎత్తితేగాని భారతదేశానికి పూర్వ వైభవం రాదు. ప్రజలు కూడా చైతన్యవంతులు కారు.

రాములు : వాళ్ళు చైతన్యవంతులు అవుతారో లేక మనల్నే మార్చేస్తారో! అని కొందరి అభిప్రాయం. నాకూ అనుమానంగానే ఉంది.

గాంధీ : ఆనాడు 'హరిజనోద్ధరణ' ఉద్యమం, హరిజనుల దేవాలయ ప్రవేశం కోసం ఎంత పాటుపడ్డావ్? అలాంటిది ఇప్పుడు ఇలా కూలబడిపోతే ఎలా రాములూ!

రాములు : కూలబడలేదు. మళ్ళీ ముందడుగు వేసేముందు ఒక చిన్న

విరామం అంతే. మనం నడవడం మొదలుపెడితే ఆగడం లేదు. ఇక లక్ష్యాన్ని చేరాలంటే పట్టుదల కావాలి. అప్పుడే ప్రజలంతా మనవెనుక నడవాలి. నడవక తప్పదు. సరోజినీ నాయుడుగారు ఆనాడు హిందూముస్లింల సమైక్యత కోసం పోరాడి వీరవనితగా పేరొందింది.

గాంధీ : అవును నువ్వన్నది నిజం. స్త్రీ జనోద్ధరణకోసం వీరవనితలు ముందుకువస్తే, ప్రజల్లో చైతన్యం కలుగుతుంది. దేశప్రగతిని సాధించాలంటే బాల బాలికలు కూడా పూనుకోవాలి. నేటి బాలలే రేపటి పౌరులని వారిని ప్రోత్సహిస్తే వారి స్ఫూర్తితో ఎంతైనా సాధించగలం. వారికి స్ఫూర్తినివ్వడానికైనా మనం మళ్ళీ పుట్టాలి.

స్వర్గం ఉందా అని అడిగితే స్వర్గం ఉందో లేదో గాని, భూలోకంలో నరకం మాత్రం ఉందని అంటారు. సుఖాలనుభవించే మనకీ స్వర్గం వద్దు. ప్రజాక్షేమంకోసం పాటుపడడానికి మళ్ళీ మేం భూలోకానికి పోతాం. ఆ నరకాన్ని స్వర్గం చేస్తాం.

అని అందరూ ప్రమాణం చేస్తారు. చేతులు కలుపుతారు.

❖❖❖

# ఆంధ్రప్రదేశ్ అవతరణ

విద్యార్థి : మన భారతదేశం గురించి వివరంగా విశేషాలు చెప్పండి మాస్టారూ!

గురువు : ధర్మభూమి, కర్మభూమి, వేదశాస్త్రాలకు పుట్టినిల్లు. సాధుజనులకు, వీరవనితలకు, ధీరచరితులను కన్నతల్లి. యాగయోగాలకు, సర్వకళలకు పట్టుగొమ్మ. భోగభాగ్యాలకు కల్పవల్లి.

విద్యార్థి : వింటూంటే ఒళ్ళు పులకరిస్తుంది. అలాగే మన తెలుగుదేశం గురించి చెప్పండి మాస్టారూ!

గురువు : మన తెలుగుదేశం భరతమాతకు తలమానికం. పుణ్య చరితులు, త్యాగనిరతులు, సత్యాగ్రహయోధులకు నిలయం. విద్యావేత్తలు, దేశభక్తులు, దేశోద్ధారకులు, అన్నపూర్ణలకు పుట్టినిల్లు.

నవంబర్ ఒకటవ తేదీ ప్రాముఖ్యత గురించి చెప్పగలవా?

విద్యార్థి : ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అందుకేగా విందులూ, వినోదాలూ, వేడుకలు ఉత్సవాలు జరుపుకుంటాం. అది ఏ సంవత్సరం మాస్టారూ?

గురువు : 1956 ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగింది.

విద్యార్థి : అంటే అంతకుముందు తెలుగుదేశం కాదా మనది?

గురువు : అంతకుముందు తెలుగుదేశం లేదని కాదు. త్రిలింగదేశాల మధ్యనున్న ప్రదేశాన్ని త్రిలింగదేశం అంటే తెలుగుదేశంగా ప్రాచీనకాలం నుంచి పిలిచేవారు. అయితే భారతదేశం బ్రిటిష్

పరిపాలనలోకి వెళ్ళాక, ముక్కలు చెక్కలై కొన్ని ప్రాంతాలు, పరిసర రాష్ట్రాలలో చేర్చబడ్డాయి. అప్పుడే మనం బళ్ళారి జిల్లా పోగొట్టుకున్నాం. తిరిగి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆంధ్రభాషా ప్రయుక్త రాష్ట్రంగా 1956 నవంబర్ 1న ఏర్పడింది.

విద్యార్థి : ఇంగ్లీష్‌వారి పాలనలో మనదేశం ఎలా ఉంది? అసలు వారు మనదేశాన్ని ఎలా చేజిక్కించుకున్నారు?

గురువు : చెప్తా వినండి. (తెరమీద గాంధీజీ, పొట్టి శ్రీరాములు అందరూ కనిపిస్తారు).

ప్రతి కారుమబ్బుకి కాంతివలయం ఉన్నట్లుగానే, వారి పరిపాలనవల్ల మనకూ కొన్ని ఉపకారాలు జరిగాయి. ముద్రణాలయాలు, రవాణా సౌకర్యాలు, పత్రికలు నెలకొల్పబడ్డాయి. ఇంగ్లీష్ భాషాధ్యయనం వల్ల ప్రపంచలో సాహిత్య అవగాహన కలిగింది, వైజ్ఞానిక విజ్ఞానం పెంపొందింది. ప్రపంచ మేధావుల భావజాల ప్రభావంతో నాటి మన విద్యావేత్తలతో జాతీయ భావం పెంపొందింది. స్వతంత్రాభిలాష పొడచూపింది. దేశవాసుల్లో ఐకమత్యం చేకూరింది.

విద్యార్థి : బాగా చెప్పారు.

గురువు : ఆంధ్ర వీరులకు, ఆంధ్ర మహిళలకూ మనం జోహార్లు చెప్పాలి. మన ఆంధ్రోద్యమం కూడా జాతీయోద్యమంతో సమాంతరంగా సాగింది.

(జాతీయోద్యమం, ఆంధ్రోద్యమం తెరపై చూపాలి.)

విద్యార్థి : ఎలా?... ఎలా?...

గురువు : అప్పుడే మన తెలుగువారికీ ప్రత్యేక రాష్ట్రం వచ్చిందన్నమాట.

విద్యార్థి : అలాగా?

గురువు : నువ్వన్నంత సులువుగా రాలేదు.

విద్యార్థి : అంత కష్టపడ్డారా మనవాళ్ళు.

గురువు : ఆ... మన తెలుగునాడుకి 1911 నాటికే ప్రత్యేక రాష్ట్ర విభజనకు విత్తు నాటబడింది.

(శ్రీరాములు, ప్రకాశం పంతులు, బులుసు సాంబమూర్తి, నెహ్రూ తెరపై కనిపిస్తారు.)

విద్యార్థి : ఆహా! అంతటి త్యాగమూర్తులా పొట్టి శ్రీరాములుగారు.

గురువు : వట్టి త్యాగమేనా? కార్యశూరుడు, సంఘసేవా పరాయణుడు, ఆశయసిద్ధికోసం 58 రోజులు నిరాహారదీక్షలో గడిపి డిసెంబర్ 16న పరమపదించారు.

విద్యార్థి : అయ్యో! చనిపోయారా!

గురువు : వారికి మరణం లేదు. మనతోనే ఉన్నారు. ఒక మహత్తర కార్యంకోసం ప్రాణత్యాగంచేసినవాళ్ళు ఎప్పటికీ చిరంజీవులే.

విద్యార్థి : అవును. ఆమాట నిజమే మాస్టారు.

గురువు : తెలుగువారి సత్తా చూపాడు శ్రీరాములు. ఆయన మరణంతో తెలుగునాట ఒక ఉప్పెనగా ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. హింసాకాండ చెలరేగింది. ఆంధ్రులు రుద్రులే అయ్యారు. కేంద్ర ప్రభుత్వాన్ని గడగడ లాడించారు.

విద్యార్థి : వారికి మన తడాఖా తెలిసిందన్నమాట.

గురువు : ఇక ఉపేక్షిస్తే లాభం లేదనుకున్నారు దేశ నేతలు. నెహ్రూజీ రేడియో ప్రకటనద్వారా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు.

విద్యార్థి : శభాష్!

గురువు : 1953 అక్టోబర్ 1వ తేదీన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారు ముఖ్యమంత్రిగా, కర్నూలు రాజధానిగా గుంటూరులో హైకోర్టు పెట్టి, చందూలాల్ మాధవలాల్ గవర్నర్‌గా ఆంధ్రరాష్ట్ర అవతరణ మహోత్సవం జరిగింది.

విద్యార్థి : మరణించి సాధించారు. పొట్టి శ్రీరాములుగారు మహా గట్టివాడే.

గురువు : నిజాం పరిపాలననుండి విమోచనం పొంది, తెలంగాణా కూడ కలిసిపోయి 1956 నవంబర్ 1వ తేదీన హైదరాబాద్ నగరం రాజధానిగ ఆంధ్రప్రదేశ్ అవతరించింది.

విద్యార్థి : హేట్సాఫ్!

గురువు : నాటినుండి నేటివరకు తెలుగు దేశాభ్యుదయానికి, శాంతి భద్రతలకు మన నాయకులు పాటుపడుతూనే ఉన్నారు. తెలుగుకీర్తిని చాటుతూ ఉన్నారు. తెలుగు ప్రజానీకంలో నూతనోత్తేజాన్నీ, ఉత్సాహాన్నీ కలిగిస్తున్నారు. తెలుగుజాతికి జాతీయఖ్యాతిని చేకూరుస్తున్నారు. పొట్టి శ్రీరాములు పేరిట తెలుగు విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పారు. ఆయన పుట్టిన నెల్లూరు జిల్లాకి పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లాగా పేరు పెట్టి, ఆయన మీదున్న అభిమానాన్ని చాటింది ఆంధ్ర ప్రభుత్వం.

# కామధేనువు

క్లాసుగది. టీచర్ పాఠం చెబుతూ ఉంటారు. పిల్లలు కూర్చుని ఉంటారు.

టీచర్ : ఆవుని కామధేనువు అంటారు. పిల్లలూ! ఆవు గురించి కాంపోజిషన్ రాయమంటే ఏం రాస్తారు? చెప్పండి.

రాము : ఆవు సాధు జంతువు.

కృష్ణ : ఆవు పచ్చగడ్డి తినును.

రోజా : ఆవు నీళ్ళుత్రాగి, మనకు పాలు ఇచ్చును.

వెంకట్ : ఆవుపాలు మనం త్రాగుతాము.

టీచర్ : ఇంకా.....

జగన్ : పాలతో పెరుగు, వెన్న, నెయ్యి తయారుచేస్తారు.

రాధ : పాలకోవా, జున్ను తయారుచేస్తారు.

ప్రీతమ్ : ఆవు పేడతో మనం పిడకలు చేస్తాము.

గీత : ఆవుకు పూజ చేస్తాము.

టీచర్ : ఇంకా.....

(పిల్లలు మాట్లాడలేదు).

ఆవు పాలిచ్చే పశువు మాత్రమే కాదు. ఈశ్వరుడు లోకానికి ప్రసాదించిన వరం గోవు. గోవు ప్రపంచానికే తల్లి. అందుకే గోమాత అన్నారు. తల్లిచేసిన మేలు ఇతరులెవ్వరూ చేయలేరుగదా! గోవును గురించి మీరింకా ఎన్నో విషయాలు తెలుసుకోవాలి.

భారతీయ వేదగ్రంథాలు మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ, అతిథిదేవోభవ అని శాసిస్తాయి. భారతదేశంలో కామధేనువు, కల్పవృక్షం పవిత్రమైనవి. అందుకే గోమాతను, ప్రకృతిమాతను పూజిస్తారు. భారతీయ జీవనసరళిలో మాతృదేవత తర్వాత విశేషమైన స్థానాన్ని వహించింది గోవు. గోవు ప్రపంచమునకు మాత.

గోవుయొక్క కంఠం, సత్తకం, మధ్య 'గంగ' కలదు. గోవుయొక్క సమస్త అంగములయందు సమస్త దేవతలు, తీర్థములు కలవు. అందుచేత గోదర్శనం, గోస్పర్శ మంగళకరం.

గోక్షీరము, నెయ్యి దేవతలకు ప్రియమైనవి. యజ్ఞయాగాది క్రతువులను, పితృ కర్మలను ఆవునేతితో చేయవలెనని శృతి బోధిస్తోంది.

శరీరము కొరకు వాయుదేవుడు, చక్షువుకొరకు ఆదిత్యుడు హోమం చేశారు. పంచగవ్యములు లేనిదే యజ్ఞయాగాదులు లేవు. ఆవునేతితో యజ్ఞం చేస్తే, అగ్నిహోత్రం ద్వారా వాతావరణ కాలుష్యం నివారణ అవుతుంది.

గీత : **'గంగి గోవుపాలు గరిటెడైన చాలు'** అని పద్యం వుంది సార్!

టీచర్ : అవును

ఆవుపాలు, పెరుగు, నెయ్యి అత్యంత జీవనీయ తత్త్వం గలవి. బలము, తేజము, ఓజస్సు, వీర్యమును, జ్ఞాపకశక్తిని వృద్ధిచేస్తాయి.

ఆవు, వృషభం వ్యవసాయానికి ప్రాణ సమానమైనవి. గోమయము, గోమూత్రము భూమిని సారవంతం చేయడమేకాక, కీటక సంహారిణిగా ఉపయోగపడి పండిన పంటలను రోగరహితమైనవిగా చేస్తాయి.

గోవు సంచార చికిత్సా కేంద్రం. రోగనివారక, నిరోధక శక్తి గలది. గోమూత్రం, గోపంచకం అన్ని రసాయనిక గుణములు, మన శరీరములోని

విష పదార్థములను తొలగించు శక్తి కలవి.

గోమయము నుంచి మిథేన్ గ్యాస్‌ని తయారుచేస్తారు. దానితో వాహనములు నడిపి ఎల్.పి.జి., కిరోసిన్, పెట్రోల్ లేని లోటు తీర్చవచ్చు. విద్యుత్ సౌకర్యం కూడా లభిస్తుంది. గోమయం, మూత్రంలపై రష్యన్ శాస్త్రజ్ఞులు పరిశోధనలు సల్పి వీటిలో రేడియోధార్మిక శక్తి నెదుర్కొనే శక్తి కలదు.

మన శరీరము పృధ్వీ, జలము, వాయువు, అగ్ని, ఆకాశము ఐదు తత్త్వములతో ఏర్పడుచున్నది. ఈ ఐదు తత్త్వములు పంచగవ్యములుగా లభించును. పంచగవ్యములలోని పంచతత్త్వములు దివ్యౌషధములు. మలబద్ధకం మొదలు కాన్సర్ వరకు అన్ని రోగములను నివారిస్తాయి.

రాము : అయితే దీనిని సంజీవని అనవచ్చా సార్!

టీచర్ : శెభాష్...

**'గోవు ఐశ్వర్యమునకు ఇల్లు'** అని వేదంలో చెప్పబడింది. అందుకే ప్రతి ఇంటిలోనూ గోవును పెంచితే పాడిపంటలతో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, ఆరోగ్యలక్ష్మిని పొందవచ్చు. అప్పుడే రాష్ట్రం కళకళలాడుతుంది. సుభిక్షంగా ఉంటుంది.

రాధ : సంక్రాంతి పండుగనాడు గంగిరెద్దును ఇంటింటికీ తిప్పి విన్యాసాలు చేయిస్తారు సార్!

టీచర్ : అవును

ఆనందోత్సాహాలతో దానిని తిలకించి బహుమతులిస్తారు. కనుమ పండుగనాడు ఆవుపాలతో పొంగలి వండి పశువులశాలల్లో నైవేద్యం పెట్టి పంటపొలాల సరిహద్దుల్లో చల్లుతారు. దీనినే 'పోలివేయుట' అంటారు.

హిందూ సంస్కారాలన్నింటిలోనూ గోవుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడింది. అన్ని దానాలకంటే గోదానం శ్రేష్ఠమైనదని, అత్యంత పుణ్యకర్మగా వేదంలో చెప్పబడింది. గోదానం వల్ల పితృదేవతలు వైతరణీ నదిని దాటి స్వర్గానికి వెళ్తారు. గోదానం హిందువులకు పాస్‌పోర్టు వంటిది.

రాజు : అందుకేనేమో సార్! మొన్న మా నాన్నగారు గోదానం చేశారు.

“నన్ను కేవలం పాలిచ్చే పశువుగా మాత్రమే పరిగణించకండి. నేను ప్రసన్నమైనయెడల మీ కోర్కెలన్నింటినీ తీరుస్తాను’ అంటుంది గోవు. అందుకే నూతనగృహంలో గోవును ప్రవేశపెట్టి యజమాని గృహప్రవేశం చేస్తాడు. గోధూళిచేత నవగ్రహదోషాలు తొలగిపోయి శుభం జరుగుతుంది. ఇది మన సంప్రదాయం.

వృషభం నందీశ్వరునిగా దేవతలందరిచేత పూజింపబడుతుంది. అందుకే వృషభం హిందువులకు ఆరాధ్య దైవం.

గోసేవ చేస్తే రజస్తమో గుణాలు నశించి సాత్వికులవుతారు. గోశాలను శుభ్రపరచి, కళ్ళాపిజల్లి గోశాలలో జపం చేసుకుంటే అధికఫలం లభిస్తుంది.

ఆవుకి నవధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు తినిపిస్తే నవగ్రహదోషాలు తొలగిపోయి ఋణగ్రస్త బాధలనుండి బయటపడతారు.

ఆవు పృష్టానికి నమస్కరిస్తే శ్రేయోదాయకమని శ్రీ సూక్తంలో చెప్పబడింది.

ఒక ఆంబోతుకి, ఆవుకి పెళ్ళి జరిపితే, పెళ్ళి చేసినవారికీ చూసినవారికీ ఎంతో పుణ్యం ఉంటుందని హిందువుల నమ్మకం.

పగటి కడపటి భాగం, పశ్చిమ దిక్కులో సూర్యబింబం మూడవ వంతు

కనబడుచుండగా తదుపరి 48 నిమిషాల ప్రొద్దును గోధూళికా లగ్నం అని ఆ సమయం అందరికీ అన్నింటికీ శుభ ముహూర్తమని చెప్పబడింది.

గోవు సంపదకు, బ్రాహ్మణుడు జ్ఞానానికి సంకేతం అని పరమాత్మను ప్రార్థిస్తాం. గోసంతతిని మనం రక్షించాలి. దాని సంతానాభివృద్ధికి ఎంతో అవసరం. అవి మనల్ని కాపాడుతాయి. మన పాపాల్ని ప్రక్షాళన చేస్తాయి. ప్రతి ఇంటిలోనూ గోవులను పెంచండి.

రాధ : మేం అపార్ట్‌మెంట్స్‌లో వుంటున్నాము. ఎలాగ సార్?

టీచర్ : ఇంట్లో గోరక్షణకు వసతి లేకపోతే, గోశాలలకు యధాశక్తిగా విరాళాలిచ్చి గోరక్షణకై పాటు పడండి. అది ఒక దానం. ధర్మం కాదు. దేవాలయాల, గోశాలల రక్షణ హిందువుల బాధ్యత. విధి, కర్తవ్యం. ప్రతి గ్రామంలోనూ గోశాలలను నిర్మించాలి.

తల్లివంటి గోవును హత్యచేసి నరరూప రాక్షసుల్లా దానిని భుజించాలని అనుకోవడం కిరాతకం.

రాజు : ఛీ... ఛీ...

ఇహంలోనూ, పరంలోనూ మనకు ఉపయోగపడే గోమాతను, ముసలిదై మనకు పాలివ్వడంలేదని చంపి పాపం కట్టుకోకండి. గోహత్యా పాతకానికి ప్రాయశ్చిత్తం లేదు.

మనం దేవతగా భావించి ఆరాధించే గోవు మన ఆర్థిక వ్యవస్థకు, ఆరోగ్యానికి అవసరం. భారత రాజ్యాంగంలో (1977 సవరణ చట్టం) గోవధను

నిషేధిస్తూ చట్టం వచ్చినా, దానిని అమలు చేసేవారు లేరు. 'గోవధను నిషేధించండి'. 'గోవధశాలలను మూసివెయ్యాలి' అని పామరులకు బోధించండి. గోసంతతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంతో ఆదాయాన్ని ఇస్తుంది. అందుకే దాని సంరక్షణ తమ కర్తవ్యంగా భావించి గోసేవను గురించి అందరూ బహుళవ్యాప్తంగా ప్రచారం చెయ్యాలి.

❖❖❖



# అహింసా పరమోధర్మః - నాటిక

గోవుకు పూజ జరుగుతుంది. ఆవు, దూడ అలంకరింప బడుతుంటాయి. రెండుప్రక్కలా అమ్మాయిలు పాటకు నృత్యం చేస్తూ ఉంటారు.

**పాట**

పల్లవి : గోమాతా! - మా కులమాతా!
అమ్మలకన్న అమ్మవు నువ్వే - కాపాడవమ్మా మమ్మ!

చరణం : సకల సంపదలనిచ్చు కామధేనువు నీవే
సకలరోగ నివారిణి - పంచగవ్యాలు
అన్ని ధర్మములకు - పంచామృతాలు
ఈశ్వరుడు ప్రసాదించిన వరము నీవే. ॥గోమాత॥

చరణం : దేవతలకు ప్రీతి - నువ్విచ్చు పాలు
యజ్ఞయాగాలు లేవు - నీవు లేకుంటే
ఇహపరసుఖముల నొసగెడి గోదానం
ఇంతకుమించిన దానం లేదు ఇలలో ॥గోమాత॥

❖❖❖

పచ్చిక బయళ్ళు, నీటిప్రవాహంగల సుందర ప్రదేశంలో నందిని అనే గోవు అటూ ఇటూ సంచరిస్తోంది. పెద్ద అడవి. చెట్లు, పొదలు, తీగలు కలిగిన అరణ్యంలో పెద్దనోరు, వాడిగోళ్ళు కలిగి భయంకరంగా అరుస్తూ తిరుగుతోంది పెద్దపులి. దారితప్పిన నందిని గోవు అడవిలో ప్రవేశించి పెద్దపులి ఎదుటబడింది. అప్పుడు ఆకలితోవున్న పులి ఇలా అంటుంది (వేషధారణలో

ఆశలను విడిచి ఆలసింపకను

సిద్ధముగానుండు శిరము వంచుకొని
ఎంత ఏడ్చినగాని ఏమి లాభంబు
కన్నీరు కార్చగా కారణంబేమి?
చెప్పదలచినది చెప్పుము నాకు
విసిగించకుండా వెంటనే చెప్పుము.

అప్పుడా ఆవు ఇలా అంటుంది.

గోవు (గీతం): ప్రాణంబు విడువగా భయమెందుకయ్య
పుట్టిన ప్రతిజీవి గిట్టుట నిజము
నా బిడ్డనొకసారి నా ముద్దుతీర
స్పృశియించి, పాలిచ్చి, స్నేహితులందరి
రక్షణ కల్పించి రయమునవత్తు
విశ్వసింపుము నాదు విజ్ఞప్తి నేడు
సత్యంబు తప్పిన సద్గతి లేదు
బ్రహ్మ హత్య ప్రాప్తి కలుగదె
తల్లిదండ్రులవధ తత్ఫలంబందు
అవకాశవాదిని అనుకోకు నీవు

పులి : చావుకోరల్లో చిక్కినవారిని బిడ్డలు, తపస్సు, దానము, తల్లి, తండ్రి, మిత్రులు ఎవ్వరూ రక్షించలేరు. అందుచేత కొడుకు కోసం నీఏడ్పు వ్యర్థం. నీకు గోకులానికి వెళ్ళి తిరిగి వస్తానంటున్నావు. గోవా! గోపీజన సమూహముతో నిండి, లేగదూడలతో శోభాయమానమై, దేవతలచేత పూజింప బడుతూ, నరలోకానికే అలంకారప్రాయమై, స్వర్గసమానమై,

మంగళకరమైన సర్వతీర్థములతో ప్రసిద్ధమైన భూలోక స్వర్గంలాంటి గోకులం విడిచి రాగలవా? నీ బిడ్డ ఆర్తనాదం వింటూ చావడానికి నీవు వస్తావా? రావు. నా పంచ భూతాత్మక శరీరం నీ రక్తం త్రాగాలని తహతహలాడుతోంది.

అంటూ ముందుకు రాబోయే పులితో నందిని ఇలా అంటుంది.

గోవు : నాకు పసిబిడ్డ ఒక్కడే. నా బిడ్డను, స్నేహితులను, గోపాలురను చూసి వస్తాను. తిరిగి రాకపోతే బ్రహ్మ హత్యాదోషం, మాతాపితృ వధలవలన కలిగే పాపానికి గురవుతాను. అంతేకాదు, వేటగాళ్ళకి, విషం పెట్టిన వారికి, గోహత్యా దారునికి, రోగగ్రస్త, వృషభాలను కాడికి కట్టిన వారికి, ఇంటికి వచ్చిన అతిథిని నిరాశపర్చిన వారికి వచ్చే పాపం నాకూ వస్తుంది.

పులి : గోవా! నీ ప్రతిజ్ఞలు నాకు విశ్వాసం కలిగిస్తున్నాయి. నిన్ను వెళ్ళనిస్తాను. అయితే మందబుద్ధిగల పులిని మోసగించా ననుకోకు. గుర్తుంచుకో. వివాహ విషయంలో, గోవులను విడిపించే సందర్భంలో, ప్రాణాపాయ సమయంలోనూ మాట తప్పవచ్చంటారు. అయితే నీకిది సందర్భము కాదు సుమా! మూర్ఖులు శాస్త్రాలను తమకు అనుకూలంగా తిప్పు తుంటారు. పాలుత్రాగిన తర్వాత దూడ, తల్లికి దూరంగా పోతుంది. ఋషి, దేవాసుర, నరులు తమ ఇష్టకామ్యార్థ సిద్ధికొరకు, మనస్సుకి నచ్చిన ప్రతిజ్ఞ చేస్తారు. అవి నిలుపుకోలేక యమునిబారిన పడుతుంటారు. నీవు ప్రతిజ్ఞను నిలుపుకోలేకపోతే తీరని పాపానికి గురవుతావు. ఆపై నిర్ణయం నీకే వదిలేస్తున్నాను.

గోవు : పులి రాజా! సత్యం చెప్పావు. నిన్ను వంచించి బ్రతకడం

సాధ్యమా! అదీగాక ఇతరులను మోసగిస్తున్నామనుకునేవారు తమను తామే మోసగించుకుంటారు.

పులి : గోవా! వెళ్ళు. పుత్రవాత్సల్య పూరితవు నువ్వు వెళ్ళి నీ బిడ్డను చూచుకొని స్తన్యము కుడిపి, తృప్తిగా నీ బిడ్డను ముద్దాడు. నీ తల్లిని, తోబుట్టువులను చూసుకో. మిత్రులతోటి, బంధువులతోటి మాట్లాడు. త్వరగా రావాలి సుమా! నీ ప్రతిజ్ఞ సత్యం కావాలి అని మాత్రం మరచిపోకు. వెళ్ళిరా!

అని గోవును సాగనంపుతుంది.

❖❖❖

గోవు ఇంద్ర నదీతీరాన సమీపిస్తుంది. దూడను చూచి విచారంతో నాకుతూ మాట్లాడలేక పోయింది. తల్లి బాధతోవుందనే సంగతి గ్రహించిన దూడ...

దూడ : అమ్మా! ఏమిటలా విచారంగా ఉన్నావు?

గురువు : అమ్మా! మనిద్దరి కలయికకు ఇదే చివరిరోజు. నీకు పాలిచ్చే అదృష్టానికి ఇదే చివరి అవకాశం. ఆకలితోనున్న పెద్దపులికి మాట ఇచ్చి వస్తున్నాను. నేను తిరిగి వెళ్ళి ఆ పులికి నన్నే ఆహారంగా సమర్పించుకోవాలి.

దూడ (గీతం): అమ్మా! నీవు లేకపోతే నేను అనాథగా బ్రతకలేను. నాకు దిక్కెవరు? పాలు త్రాగించేదెవరు? పాలిచ్చే తల్లికిమించిన బంధువులెవరూ లేరు.

మార్గదర్శి ఇలను మాత గాకెవరు?
మాతృదేవోభవ మహిత సూత్రంబు

సర్వచర్యలలో సాహసోపేత
సర్వ బాధ్యతలందు సహనంబు జూపు
తల్లియే పోషించు తల్లియే రక్ష
మాతలేక శిశువు మనలేదు భువిని
చెట్టుకు విత్తుయే జీవనాధారి
చివురులే పూవులకు చిద్విలాసంబు
పూవు యే కాయకు పుట్టుకనిచ్చు
తల్లియే బిడ్డకు ధర్మాలు నేర్పు
నిన్ను విడువలేను నెమ్మితో జనని
నిన్ను మరువలేను  నిరతంబుమాత
నా మనవి విని నన్ను విడువకు
తోడుగా నన్ను నీవు తోడ్కొని పొమ్ము

గోవు : పసిబిడ్డలు ప్రాణత్యాగం చేయకూడదు నాయనా! తల్లి మాటలు వినడం పిల్లల కర్తవ్యం. అడవి, నది, చెరువు నీటి మధ్యన తిరిగేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండు. తుంటరి గొడ్లతో తిరుగకు. నలుగురిలోనూ పోట్లగిత్త వనిపించుకోకు. నీమేతకోసం పంటపొలాలను నాశనం చేయవద్దు. మందకు మధ్యలో ఉండు. తప్పుచేస్తే పతనం ఖాయం. మానవులు చేసే తప్పుడు పనులు అతిలోభం, అతి ప్రమోదం, అతి విశ్వాసం. ఈ మూడింటితోనే ఈ జగత్తు నాశనం అవుతుంది. క్రూరులకు దూరంగా ఉండి ఆత్మరక్షణకు ప్రయత్నించుకోవాలి. నమ్మకూడని వారిని నమ్మకూడదు. సరికదా! నమ్మదగినవారిని

కూడా అతిగా నమ్మకూడదు. నమ్మడంవల్ల పుట్టిన భయం, పుట్టి ముంచుతుందమ్మా! చివరికి మనలను మనమే నమ్ముకోలేని స్థితికి వచ్చాము. బాలుని, భయస్తుని విశ్వసించకూడదు. రాజులు చారుల కళ్ళతో లోకాన్ని చూస్తారు. అలాగే గోవులు వాసన చూసిన పరిసరాల్ని బాగా తెలుసుకోవాలి. బాటసారి నీడనాశ్రయించి ముందుకు సాగుతాడు. అలాగే నీవు ప్రాణులనాశ్రయించి నడవడం నేర్చుకో.

అని చెప్పి దూడను ముద్దుపెట్టుకుని నిట్టూర్పు విడిచి ప్రయాణానికి సిద్ధమయింది. తన బిడ్డను మిత్రులకు అప్పగిస్తూ...

గోవు : తల్లులారా! నా తప్పులను మన్నించండి. నాబిడ్డ ఇకపై మీ బిడ్డ. మిమ్మల్ని చూడాలని వచ్చాను. నా బిడ్డకు కడుపారా పాలిచ్చి ముద్దాడాను. తెలిసో తెలియకో మీకు అప్రియం చేసివుంటే, నన్ను విశాల హృదయంతో క్షమించండి. మీరంతా నా బిడ్డను ఆదరించండి. అనాథ, దీనుడు, మాతృ శోకాగ్ని సంతప్తుడు అయిన నా బిడ్డను కాపాడండి. మీరే వానికి మాతృమూర్తులు. నాకు సోదర సోదరీమణులైన మీరు నాబిడ్డ విషయంలో శ్రద్ధ చూపండి. నేను వెళ్ళి సత్యపాలనకోసం పులికి ఆహారమవుతాను.

నందినితో, స్నేహితులిలా అంటారు (ఆవులమందలో ఒక ఆవు)

స్నేహితుడు : నందినీ! సత్యపాలనకోసం భయంకరమైన కష్టం తెచ్చి పెట్టుకున్నావు. సత్యంతోనే వంచించి క్రూర మృగాలనుండి ఆత్మరక్షణ చేసుకోవాలి. ప్రాణాపాయ సమయంలో ప్రమాణ వచనం మీరవచ్చు. దానికి సత్యపాతకముండదని ఋషి వాక్యం.

ప్రాణరక్షణకోసం అసత్యమాడినా దోషం లేదంటారు.

గోవు : మీమాట అసత్యంకాదు. కాని ఆ ఋషి వాక్యాన్ని స్వార్థానికి ఉపయోగించుకోకూడదు. తన ప్రాణరక్షణకోసమని ఎవ్వరూ అసత్యం ఆడకూడదు. గర్భవాసంలో ఉన్నప్పుడు జీవుడు ఏకాకి. మరణకాలంలోనూ ఏకాకి. దుఃఖాలను అనుభవించేటప్పుడు కూడా ఏకాకే. లోకం సత్యంపైనే నిలబడుతుంది. సాగరం కూడా సత్యధర్మంకోసమే హద్దులు మీరడంలేదు.

(గీతం) సత్యమే ఆధారం సర్వజగతికి
సత్యమే ధర్మాన్ని నిత్యంబు నిలుపు
సత్య ధర్మాలతో సంద్రపుపోక
హద్దు మీరదు అవనిపైబడదు
ధరణినంత హరికి దానమొసంగి
బలి చక్రవర్తి కపటమునెరిగిన
సహనంబుతోనుండె సత్యంబు కొరకే
వింధ్య (పర్వతము) సత్యము మీద విమలమైయుండె
కుంభసంభవు మాటకొఱకు నిలబడి
శిరమువంచి యటులె ధరణిపైనుండె
సత్యవర్తనమేను సంశ్రేయ మొసగు

అంతేకాకుండా సత్యము విడిచినచో సర్వనాశనమవుతారు. సత్యమనే తీర్థంలో స్నానంచేస్తే జన్మవిముక్తులై పరమగతిని పొందుతారు. వేయి అశ్వమేధ యాగములకన్నా ఒక్క సత్యవాక్యం మేలన్నారు.

అది విన్న స్నేహితులు ఇలా అంటారు.

గోవు–స్నేహితుడు :

నందినీ! సత్యంకోసం ప్రాణత్యాగం చేస్తున్న నీవు సురాసురులకు నమస్కారయోగ్యురాలవు. నీ సత్య ధర్మాచరణం అనితర సాధ్యం. సత్యనిష్టతో ముల్లోకాలలో ఏ వస్తువునైనా పొందవచ్చు. నీ సత్యవ్రతదీక్ష నిన్ను, నీబిడ్డను వేరుచేయదని నా విశ్వాసం. వెళ్ళిరా నందినీ!

❖❖❖

నందిని పులి దగ్గరికి వెళ్ళి ఎదురుగా నిలిచింది.

అదేసమయంలో దూడ వేగంగా పరుగెత్తుకువచ్చి వారిమధ్య నిలబడింది.

గోవు : సత్యశీలినైన నేను నామాట ప్రకారం వచ్చేశాను పులిరాజా! నా మాంసం తిని తృప్తిపడు. నీ దేహంలోని పంచభూతాలు నా రక్తంతో తృప్తి పడనియ్యి. ఆ తర్వాత నాబిడ్డను కూడా తిని తృప్తి పడు.

పులి : సాధుగోవా! నందినీ! నీకు స్వాగతం. సత్యశీలురకు అమంగళ మెన్నటికీ కలుగదు. నువ్వు తిరిగి వస్తానని మాట ఇచ్చావు గాని, నాకు నమ్మకం కలుగలేదు. సత్యపరీక్ష కోసమే నిన్ను నేను వెళ్ళమన్నాను. నువ్వు తిరిగి వచ్చేశావు. నా సత్యాన్వేషణ ముగిసింది. ఇది నాకు చాలా నచ్చింది. ఇప్పుడు నేను నిన్ను విడిచిపెడుతున్నాను. ఇకనుండి నీవూ నా సహోదరివి. నీబిడ్డ నా సహోదరి బిడ్డ. సత్యమే బ్రహ్మము. ధర్మానికి ఆధారం కూడా సత్యమే. సత్యంవల్లనే గోవుల క్షీరధారలు యజ్ఞంలో హవిస్సుకి యోగ్యమౌ తున్నాయి.

ఆహా! నీ మాటలు వింటూంటే, నా కళ్ళెదుటే దేవతలే సత్య దర్పణముంచినట్టుంది. సత్యమార్గదర్శనంతో నా జీవితమే నాకు జుగుప్సాకరంగా వుంది. నా క్రూరత్వంతో నేను వేలాది ప్రాణులను చంపుకుతిన్నాను. నావంటి పాపి, నికృష్టుడు, జీవఘాతకుడు ఆయిన నాకు ఏ కర్మ అనుభవించాలని వుందో... నందినీ! నాకు తరణోపాయం చెప్పు.

గోవు : కృతయుగంలో తపస్సు, త్రేతాయుగంలో జ్ఞానకర్మ, ద్వాపర యుగంలో యజ్ఞము శ్రేష్ఠమన్నారు. దానములన్నింటిలో అభయదానం శ్రేష్ఠం. అహింసకు సమానమైన దానం కానీ, తపస్సుగానీ లేవు. ఏనుగు అడుగులో ఎవరి అడుగునైనా ఇమిడిపోయేటట్లు అహింసలో సర్వము అణిగియుంటుంది. పులిరాజా! నీవు మోక్షం పొందడం ద్వారా దుఃఖాన్ని దూరం చేసుకో. అదే నీకు శ్రేయస్కరం.

పులి ఆలోచనలో పడుతుంది. జరిగినకథ గుర్తుకొస్తుంది.

(ఫ్లాష్ బ్యాక్)

❖❖❖

వేటకొరకు వెళ్ళిన ప్రభంజనుడనే రాజు అరణ్యంలో తనబిడ్డకు పాలిస్తున్న ఒక ఆడలేడిని చూసి దానిపై బాణం వేస్తాడు. నిరపరాధియై, వేటు పడిన ఆ లేడి రాజును ఈ విధంగా శపిస్తుంది.

(గీతం) చేటునితరులకు చేయని నన్ను
బాణంబుతో కొట్ట పాడియా నీకు

భూపతులకెప్పుడు పుణ్యకార్యాలు
నిర్వహించుటయే గర్వకారణము
భోరుహాలు సతము పుడమి జీవులకు
మేలునే చేకూర్చు శ్రీలనొసంగి
సూర్యచంద్రులు శుభకాంతి నొసగు
వాహినీ వర్షాలు పాడిపంటలనిచ్చు
సర్వభూతంబులు సౌఖ్యమొందింప
పరులను బాధింపగా భావ్యమా నీకు
పాప ఫలితముగా ప్రాప్తించుగాక

రాజు : అజ్ఞానంతో బాణప్రయోగం చేసిన నేను పశ్చాత్తాపంతో బాధపడుతున్నాను. నాకు శాపవిమోచనానికి తరుణోపాయం చెప్పండి.

అని వేడుకుంటాడు.

లేడి : వంద సంవత్సరాలు గడిచిన తర్వాత నీకెదురయిన 'నందిని' అనే గోవుతో జరిగిన సంభాషణ ఫలితంగా నీకు శాప విమోచనం అవుతుంది.

ఫ్లాష్ బ్యాక్ పూర్తవుతుంది.

❖❖❖

పెద్దపులి : (ఆనంద బాష్పాలు) గోమాతా! నీ దర్శనంవల్ల నాకు పూర్వజన్మ స్మృతి కలిగింది. సద్గతి పొందడానికి చక్కని అవకాశం కలిగింది..

గోవు (గీతం): నరులకు నేనెంత సేవ చేస్తున్నానో తెలుసుగా.
ఎండుగడ్డి వేసినా కమ్మని పాలిస్తే
దూడలను కాదని త్యాగం చేస్తే
నాబిడ్డలు దుక్కి దున్నిపెడితే
ఎరువులతో పంటలు పండించుకుని
మా చర్మంతో పాదరక్షలు పొంది
మా శరీరమే ఢంకా నాదాలు కాగా
పాలివ్వకపోతే మమ్ము తెగనమ్మి
సొమ్ము చేసుకుంటారు జనులు.

నరులకు సేవలుచేసి, వారికి ఆహారమయ్యేకంటే, ఆకలితో ఉన్న నీకు మనస్ఫూర్తిగా ఆహారం కావడం నాకెంతో సంతోషం.

పులి : నువ్వు నాకు మేలు చేశావు. నీ ఋణం తీర్చుకోలేను. మళ్ళీ నిన్ను చంపి, నరకకూపంలోకి పోలేను.
అహింసను మించిన ధర్మం అవనిలేదు
అహింసయే ఉత్కృష్టం అనితర సాధ్యం

"సత్యంవద ధర్మంచర
అహింసా పరమోధర్మః
మాతృదేవోభవ పితృదేవోభవ
అన్న వేదసూక్తులే పరమ పావనం
అన్ని కాలాలకు అన్ని మతాలకు
సత్య నిరతియే సర్వార్థ సాధకం
అహింసావ్రతం అపవర్గదాయకం

పులి మోక్షం పొందుతుంది. (తెరపై నీడలో చూపాలి.)

ముగ్గురు ఉగ్రవాదులు తుపాకులతో స్టేజ్ మీదకు వస్తారు. వారికి కనువిప్పు కలిగి తుపాకులను క్రిందపడవేసి...

**అహింసా పరమోధర్మః**

**అహింసా పరమోధర్మః**

**శాంతిః శ్శాంతిః శ్శాంతిః**

అంటూ ముగ్గురూ చేతులు కలుపుతారు.

❖❖❖

పిల్లలూ! చూశారా క్రూరమృగమైన పులి కూడా హింస మానుకుంటాననీ, మాంసం తిననీ, శాకాహారమే తింటానని ప్రతిజ్ఞ చేసింది. సింహం, పులి మనుషుల్ని చంపుకు తింటాయని వాటిని తిట్టేవాళ్ళం. కాని మనం ఏమి చేస్తున్నాం. మన ఇంట్లో పెరిగే, మనం ప్రేమించే జంతువులు అంటే కుందేలు, కోళ్ళని, మేకల్ని చివరికి ఆవుల్ని చంపి తినడానికి వెనుకాడకుండా వాటిని చంపి మాంసం తిని మనం వాటిని హింసించి సంబరపడుతున్నాం. అవి మనల్ని రాక్షసులమని అనుకోవా? ఆలోచించండి.

ఎదురుగా మనతో ఆడుతూ పాడుతూ వుండే జంతువులను, పక్షులను చంపి మన కడుపు నింపుకోవడం మంచిదా? చచ్చినవాటిని మనం కడుపులో పెట్టుకోవడం అంటే, మన పొట్టని స్మశానం చేసి వాటిని పూడ్చుతున్నామా? బాగా ఆలోచించండి. అబద్ధమాడడం, హింస మంచివి కాదని ఆవుద్వారా తెలుసుకున్న పులిని ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. ఆ కథ విని మనం మారిపోవాలి. పులివంటిదే మారిపోగా లేనిది మనం మారలేమా!

పెద్దవాళ్ళు మనకు మాంసం వండిపెడితే మనం తినకూడదు. టిఫిన్ బాక్స్‌లో పెట్టి ఇస్తే దానిని పారేసి, హింస పనికిరాదని మనం పెద్దలకు పాఠం చెప్పాలి. పూర్తిగా మాంసాహారి అయిన పులివంటి క్రూరమృగం కూడా, ఇదివరలో తెలియక చేసిన పాపానికి ప్రాయశ్చిత్తంగా హింస మాని, మాంసం తిననని ప్రతిజ్ఞ చేసింది. మనం మనసుండి, శాకాహారులమై అంతటితో తృప్తిపడక జంతువులను, పక్షులను హింసించి చంపుకు తినడం మంచిదా? ఆలోచించండి. ఈ కథవిని మనం పాఠం నేర్చుకోవాలి. నేడే మాంసాహారం మానేసి శాకాహారమే తింటామని ప్రతిజ్ఞ చేయండి.

**“ప్రకృతి, పర్యావరణలను (అడవులు, నదులు, చెరువులు, వన్యమృగ రక్షణ) అభివృద్ధి చేయడం, రక్షించడం ప్రతి పౌరుని ప్రాథమిక విధి, కర్తవ్యం. ప్రాణులను ప్రేమించడం, ప్రజల ఆస్తులను కాపాడడం కూడా మన బాధ్యతే'' (ఆర్టికల్ 51-ఎ భారత రాజ్యాంగ నియమావళి).**

❖❖❖

మూడు ప్రపంచ రికార్డులను పొంది విజయం
సాధించిన భారత్ భాషా భూషణ్ ఎన్. గోపాలకృష్ణ

కృషితో నాస్తి దుర్భిక్షం

# రచయిత పరిచయం



| | | |
|---|---|---|
| పేరు | : | నిట్టల గోపాలకృష్ణ |
| విద్యార్హతలు | : | బి.యస్.సి. |
| వృత్తి | : | సినిమా నిర్మాత, దర్శకులు, రచయిత |
| భార్య | : | ఉషా సుందరి |
| సంతానం | : | ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి |

## నిర్మించిన, దర్శకత్వం వహించిన చిత్రాలు:

లక్ష్మణరేఖ, మరోసీత కథ, చిన్నారి చిట్టిబాబు, భలేకాపురం, పార్వతి మళ్లీ పుట్టింది, రాజస్థాన్ రౌడీలు, ఫిలింస్టార్, భలే అమ్మాయిలు, స్వర్గానికి నిచ్చెనలు, ఎ.పి. ఫిలిం డెవలప్‌మెంటు కార్పోరేషన్ వారికి దర్శకత్వం వహించినవి పది డాక్యుమెంటరీ చిత్రాలు. ఆరు నంది అవార్డులు పొందిన డాక్యుమెంటరీ చిత్రాలు: (సినిమా, టి.వి) కామధేనువు, ఫ్రీడమ్ పార్క్, కాలుష్య నివారణ-మన బాధ్యత, అవయవదానం. భారత కీర్తి మూర్తులు.

## నిర్వహించిన పదవులు:

| | |
|---|---|
| తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ | - మాజీ సెక్రెటరీ |
| ఎ.పి. ఫిలిం ఛాంబర్ జర్నల్ | - ఎడిటర్ |
| టివి ప్రొడ్యూసర్ కౌన్సిల్ | - వైస్ ప్రెసిడెంట్ |
| పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ | - గెస్ట్ ఫ్యాకల్టీ |
| అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ (ఆంధ్రప్రదేశ్ ఛాప్టర్) | - అధ్యక్షులు |
| సౌత్ ఇండియన్ ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ | - ఫౌండర్ |
| గ్లోబల్ ఫిలిం ఫ్రెటర్నిటి - ప్రపంచ సినిమా జెండా - రూపకర్త | - తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, 2011 |
| అవయవదానం (డాక్యుమెంటరీ నిర్మాత, దర్శకులు) | - ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, 2012 |
| భారత్ భాషా భూషణ్ | - డాక్టరేట్ 2013 |

## జూరీ మెంబర్:

| | |
|---|---|
| అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవం | - 2013 |
| ఏపి ఫిలిం నంది అవార్డ్స్ కమిటి | - 2014 |
| ఎస్.ఐ. సి.ఎ. అవార్డ్స్ జూరీ మెంబర్ | - 2001, 2002, 2003 |